

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 184, పేజీలు : 10+4 వెల : 6.50


పింగళి పేరిట పోస్టల్ స్టాంపు విడుదల 2లో

షూటింగ్‌లు బంద్ వివాదాస్పదం 3లో

## ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్‌కు రాజగోపాల్ గుడ్‌బై



### పార్టీలో ఇమడలేకపోతున్నా..

సోనియాను తిట్టిన వాళ్లకింద పనిచేయలేను..

మోడీ, అమిత్‌షాతోనే టిఆర్‌ఎస్ అరాచక పాలన అంతం: మీడియాతో రాజగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తన రాజీనామాతోపైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ≫6

బిజెపి విసిరిన ఎంగిలి మెతుకులకు ఆశపడ్డారు: రేవంత్ 3లో

# ఇంటింటిపై జాతీయ జెండా



8న ఘనంగా వజ్రోత్సవాలు ఆరంభం

21న అసెంబ్లీ, అదే రోజు స్థానిక సంస్థల సమావేశం

1.20 కోట్ల ఇళ్లకు పతాకాల పంపిణీ

22న ఎల్‌బి స్టేడియంలో వజ్రోత్సవాల ముగింపు వేడుకలు

సమీక్షలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు2:** స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను అడుగడుగునా దేశభక్తి భావన,స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి ప్రజలందరిలో మేల్కొలిపే విధంగా సమున్నత స్థాయిలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు,యువతీ యువకులు,యావత్ తెలంగాణ సమాజం ఈ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాలుపంచుకోవాలని సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని మొత్తం 1 కోటీ 20లక్షల గృహాలకు జాతీయ జెండాలను ఉచితంగా పంపిణీ చేయాలని సిఎం కెసిఆర్ ఆదేశించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఆగస్టు 8 నుంచి 22 వరకు జరిగే కార్యక్రమాలు వాటి అమలు తీరుపై ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన కె.కేశవరావు నేతృత్వంలోని కమిటీ సభ్యులు ఇతర ముఖ్యులతో మంగళవారంనాడు ప్రగతి భవన్‌లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విస ప్తాహం'లో భాగంగా ఆగస్టు 8 నుంచి 22 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రోజు వారీ కార్యక్రమాలను సమీక్షించారు. ఆగస్టు 15న ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ప్రతి ఇంటిపై జాతీయ జెండా కార్యక్రమం విజయవంతమయ్యే విధంగా తీసుకోవాల్సిన చర్యలను సిఎం కెసిఆర్ సూచించారు. ఇందుకు సంబంధించి 9వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ పతాకాల పంపిణీ చేపట్టాలని సిఎం కెసిఆర్ అధికారులను ఆదేశించారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపాలిటీలు గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో జరగాలన్నారు. ఈ నెల 8న వజ్రోత్సవవేడుకల ప్రారంభోత్సవ సమారోహాన్ని హైదరాబాద్ హెచ్ఐసిసిలో ఘనంగా నిర్వహించాలని సిఎ కెసిఆర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆర్మీ,పోలీస్ బ్యాండ్‌తో రాష్ట్రీయ సెల్యూట్, జాతీయ గీతాలాపన,స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించే ≫2

## 8 మంకీపాక్స్ కేసులు

### పార్లమెంటులో మంత్రి మన్సుక్ మాండవీయ

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** భారత్‌లో మంకీపాక్స్ కేసులు ఎనిమిదికి పెరిగాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ గణాంకాలను పార్లమెంటులో ప్రకటించారు. మంకీపాక్స్ కట్టడికోసం జాతీయ స్థాయిలో ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసామని, వ్యాక్సిన్లు, చికిత్సకు సంబంధించి ఈ టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షిస్తుందని మాండవీయ తెలిపారు. రాజ్యసభలో ప్రశ్నోత్తరాలసమయంలో మంత్రి మాట్లాడుతూ ఈ వైరస్ కట్టడికి మరింతగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టెస్టింగ్ కిట్లు, వ్యాక్సిన్ల అభివృద్ధికి భారీ స్థాయిలో కృషిచేస్తున్నట్లు తెలిపారు,. ఇప్పటివరకూ దేశంలో ఎనిమిదికేసులు వెలుగులోకి వచ్చాయని, వీటిలో ఐదు కేసుల్లో విదేశీ ప్రయాణాలుచేసినవి కూడా ఉన్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. భారతీయ వైద్యపరిశోధనమా మండలి ఇటీవలే మంకీపాక్స్ వైరస్‌ను నిర్వీర్యం చేయవచ్చని ప్రకటించిందని, పరిశోధనా సంస్థలనుంచి ఆసక్తినికోరుతూ నోటిఫికేషన్ కూడా జారీ చేసినటున లమంత్రి వివరించారు. వ్యాక్సిన్,చికిత్స కిట్లతయారీ ఉత్పత్తిదారులనుంచి కూడా బిడ్లు ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలో మంకీపాక్స్‌కు వ్యాక్సిన్‌ను కూడా తయారీ చేస్తున్నట్లు వివరించారు.





మంగళవారం యాదగిరిగుట్టలో జరిగిన మూడో విడత ప్రజాసంగ్రామయాత్ర ప్రారంభసభలో కేంద్ర మంత్రి షెకావత్, బండి సంజయ్, ఈటల, అరుణ తదితరులు

సభకు హాజరైన అశేష ప్రజానీకం

# కమీషన్ల కోసమే కాళేశ్వరం

కెసిఆర్ ప్రభుత్వంలో అన్ని స్థాయిల్లో అవినీతి పెరిగిపోయిందన్న కేంద్రమంత్రి షెకావత్

బండి సంజయ్ మూడో విడత ప్రజాసంగ్రామ యాత్ర ప్రారంభ సభలో పాల్గొన్న షెకావత్

**యాదగిరిగుట్ట, ఆగస్టు 2 ప్రభాతవార్త:** తెలంగాణాలో ప్రతి స్థాయిలో అవినీతి జరుగుతోందని కేంద్ర జలశక్తి వనరులశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ధ్వజమెత్తారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన నిజమైన వారికి నివాళి ఇవ్వాలంటే కెసిఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాల్సిందేనని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. యాదగిరిగుట్ట నుండి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన మూడో విడత ప్రజాసంగ్రామయాత్ర ప్రారంభసభలో కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొదటగా తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన షెకావత్.. ఎంతో పవిత్ర స్థలమైన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ్మాస్వామి వారిని దర్శించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని తన జీవితంలోమరచిపోలేని ఘటనగా పేర్కొన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని బండి సంజయ్ ఆధ్వర్యంలో తెలంగాణాలో బిజెపి ప్రభుత్వం వస్తుందన్నారు. అణగారిన కులాలంటే కెసిఆర్‌కు గిట్టదన్నారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని, ఆప్రాజెక్టు కెసిఆర్‌కు డబ్బు సంపాదించే మిషన్ అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి పరులను జైల్లో వేసేందుకు బిజెపికి అధికారం ఇవ్వాలన్నారు. తెలంగాణ అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొడతామని షెకావత్ స్పష్టం చేశారు. నల్లగొండలో బిజెపి ఎక్కడుంది అనేవాళ్ళకు తామేంటో ≫2

## ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై హత్యాయత్నం

### నిందితుడు సర్పంచ్ భర్తగా గుర్తింపు



**హైదరాబాద్, ఆగస్టు 2,ప్రభాతవార్త:** ఆర్మూర్ టిఆర్‌ఎస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓవ్యక్తిని బంజారాహిల్స్ పోలీసులు అధుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 12 లోని వేంరెడ్డి ఎన్‌క్లేవ్‌లో జీవన్‌రెడ్డి నివాసం వద్ద ప్రసాద్‌గౌడ్ అనేవ్యక్తి కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతో వెంటనే ఎమ్మెల్యే సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న బంజారాహిల్స్ పోలీసులు ప్రసాద్‌గౌడ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడిని అన్నికోణాల్లో విచారిస్తున్నారు. నిందితుడు ప్రసాద్‌గౌడ్ నుంచి కత్తి, రెండు ఎయిర్ గన్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ≫2

## ఉపాధి హామీపై సర్క్యులర్ వెనక్కి తీసుకోండి



### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు2:** దేశంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా సర్క్యులర్ జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం వైఖరిపై ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసే ఉపాధిని దెబ్బతీసిన కేంద్రం... జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా సర్క్యులర్ జారీ చేసి పేదల నోట్లో మట్టికొట్టడమేనని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధికి పూర్తి వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న బిజెపి నాయకత్వం... దేశంలో కూలీలతో పాటు తెలంగాణలో ఉన్న 57.46 లక్షల జాబ్ కార్డులు కలిగిన 1,21,33,000 మంది ఉపాధి హామీ కూలీల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. ఈ మేరకు మంత్రి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డికి మంగళవారంనాడు బహిరంగ లేఖ రాశారు. దేశంలోని నిరుపేదలకు ఆదాయం, ఆహార భద్రత కల్పిస్తున్న ఉపాధి హామీ పథకం రద్దు చేసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందంటూ ఆ లేఖలో ఆరోపించారు. ఇంతకు ముందెన్నడూ లేని రీతిలో తనిఖీలు ప్రారంభించిందని,కుక్కను చంపడానికి పిచ్చికుక్క అని ముద్ర వేసినట్లు... పేదల పాలిట కల్పతరువైన ఉపాధి హామీ పథకం అవినీతి ముద్ర వేసి రద్దు చేసే కుట్ర సాగుతున్నట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. కూలీలు చేసిన పనికి వేతనం చెల్లించకపోవడం దేనికి సంకేతం... దేశ వ్యాప్తంగా దాదాపు 10వేల కోట్ల రూపాయలు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని స్వయంగా కేంద్ర మంత్రి ఇటీవల రాజ్యసభలో చెప్పడం నిజం కాదా... అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లోనే 4,700 కోట్ల రూపాయలు, తెలంగాణకు సంబంధించి 83 కోట్ల రూపాయలు చెల్లించలేదని అంగీకరించడం వాస్తవం కాదా? 2022-23 కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి కేవలం రూ. 73వేల కోట్ల నిధులనుకేటాయించడం ఏంటీ? ఇందులో18,380కోట్ల రూపాయలు గత ఏడాది చెల్లించాల్సిన బకాయి వేతనాలకే సరిపోతాయి. ఇక మిగిలిన నిధులు ఈ పథకం అమలుకు ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. 2017-18లో జరిగిన ఎకనమిక్ సర్వేలో యూనివర్సిల్ బేసిక్ ఇన్‌కమ్‌ను(యుబిఐ)ను ప్రతిపాదించింది మీ ప్రభుత్వమే కదా. ఆ సర్వే ప్రకారం దేశంలో 30శాతం కుటుంబాలకు సంవత్సరానికి 72వేల రూపాయల ఆదాయం కల్పించేలా కేంద్రం చర్యలు చేపట్టాల్సి ఉందని తేలిందని పేర్కొన్నారు.

# అల్‌జవహరి హతం

అల్‌కాయిదా చీఫ్‌ను 6 నెలలు మాటువేసి మట్టుబెట్టిన అమెరికా

ఇంటి బాల్కనీలో నిలబడిన జవహరిపై డ్రోన్‌లతో దాడి

క్షిపణి ప్రయోగంలో హతమార్చినట్లు ప్రకటించిన బైడెన్

లాడెన్ తర్వాత ఆల్ కాయిదాకు నాయకత్వం వహించిన జవహరి



**కాబూల్,ఆగస్టు 2:** అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా చీఫ్ ఆయ్‌మన్ అల్‌జవహరిని అమెరికా సిఐఎ మాటువేసి మట్టుబెట్టింది. శనివారం రాత్రి 9.48 గంటలప్రాంతంలో అల్‌జవహరి కాబూల్‌లోని షేర్పూర్‌ప్రాంతంలో ఉన్న తన ఇంటి బాల్కనీలో నిలుచని ఉన్న సమయంలోనే సిఐఎ దళాలు డ్రోన్లసాయంతో ఆతడినిమట్టుపెట్టాయి. ఆల్‌జవహరి మినహా మరెవ్వరికీ ఎలాంటిప్రాణహాని లేకుండా సిఐఎ జాగ్రత్తలుతీసుకుంది. ఆరునెలలపాటు జవహరి రాకపోకలు, ఆనుపాన్లపై నిఘా ఉంచిన సిఐఎ చివరకు కాబూల్‌లోని షేర్పూర్‌ప్రాంతంలో ఉంటున్నట్లు గుర్తించి అమెరికాకు నివేదికలు ఇచ్చింది. 9/11 దాడుల వ్యూహకర్తలుగా శనివారం రాత్రి అమెరికా కాలమానం ప్రకారం 9.48 గంటలకు అల్‌ఖైదా జవహరిపై రెండు క్షిపణులతో దాడిచేసి హతమార్చినట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అధికారికంగాప్రకటించారు. ఉన్న ఉగ్రనేతలను కట్టుదిట్టమైన ప్రణాళికలతో మట్టుబడెతున్న సిఐఎ తాజాగా అల్‌జవహరిని మట్టుబెట్టింది. అత్యంత భారీరక్షణ వలయంలోఉన్నప్పటికీ ఒంటరిగా ఇంట్లోనే సిఐఎకు చిక్కన జవహిరిని మాటువేసి హతమార్చిందనే చెప్పాలి. బాల్కనీలోకి వచ్చి నిలబడి చూస్తున్నసమయంలో రహస్య ఆయుధంతో దాడిచేసింది. ఏంజరిగిందో కూడా తాలిబన్లు తెలుసుకునే సమయానికే అక్కడినుంచి డ్రోన్లు అదృశ్యం అయ్యాయి. ఈక్షణంకోసమే అమెరికా సుమారు 20 ఏళ్లనుంచి ఎదురుచూస్తోంది. బిన్‌లాడెన్‌ను మట్టుబెట్టిన 11 ఏళ్లకు జవహరినీ అంతమొందించింది. లాడెన్‌తర్వాత అల్‌ఖైదా పగ్గాలను జవహరీ స్వీకరించాడు. తర్వాత కొన్ని నెలలకు ఆతడి కుటుంబం మధ్యప్రాచ్యంలోని ఒక ≫7

## మాల్దీవులకు మరింత చేయూత 2లో


ఆరు ఒప్పందాలపై సంతకాలు



## ఎర్రబెల్లి సోదరుడు బిజెపిలోకి!



**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:** గ్రేటర్ వరంగల్ జిల్లాలో టీఆర్‌ఎస్ పార్టీకి భారీ షాక్ తగలనుంది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోదరుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు బిజేపీలో చేరుతున్నారని సంకేతాలు గత కొన్ని నెలలుగా జిల్లాలో రాజకీయ వర్గాలలో చర్చగా మారాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో బిజేపీ అగ్రనాయకులతో సంప్రదింపులు జరిపి వారి దగ్గర నుండి స్పష్టమైన హామీ తీసుకున్న అనంతరం ఎర్రబెల్లి ప్రదీప్‌రావు బిజేపీలో దాదాపుగా చేరడం ఖాయమైందని విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు ఆయన తుది నిర్ణయం బుధవారం బిజేపీలో చేరికపై ఆయన అనుచరులు, ముఖ్య నాయకులతో వరంగల్ తూర్పులోని ఆయన నివాసంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అలాగే ఈనెల7న ప్రదీప్‌రావు టీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి అనంతరం ఢిల్లీలో కేంద్ర హోంశాఖా మంత్రి ≫2



## కరోనా సమాచారం

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 58.33 కోట్లు |
| మరణాలు-64.22 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 13,734 |
| మరణాలు - 34 |
| రాష్ట్రంలో కొత్తగా 1054 కేసులు |
| మృతులు జీరో |

2లో

# రాష్ట్రంలో తాజా కేసులు 1054

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు 2:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 1054 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,21,671పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన24 గంటలో కరోనాతో మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 44,202మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,65,87,821మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,11,568మంది కోలుకోగా (98.77శాతం)మంగళవారం 795మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 5992కు చేరింది.మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 396 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# బిజెపిలోకి

>> అమిత్‌షా సమక్షంలో కమలం కండువా కప్పుకోనున్నట్లు సమాచారం. వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే టిక్కెట్ అవకాశం కోసం ఆశించి 2 పర్యాయాలు బంగపాటు జరగటంతో పాటు మూడోసారి కూడా అవకాశం దక్కదనే ఆలోచనతో ప్రదీప్‌రావు టీఆర్ఎస్ పార్టీ వీడేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. 2009 ఎన్నికల్లో వరంగల్ తూర్పు నుంచి సినీ నటుడు చిరంజీవి స్థాపించిన పార్టీ అయిన పీఆర్పీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయన అతి తక్కువ ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య చేతిలో ఓటమి పాలయ్యారు.ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాలతో టీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రదీప్‌రావు 2014లో ఆ పార్టీ నుంచి టిక్కెట్ ఆశించినప్పటికీ అప్పటికే ఆ టిక్కెట్టు కొండా సురేఖకు దక్కడంతో నామినేషన్ వేసిన ఆయన కేసీఆర్ సూచనతో విత్‌డ్రా చేసుకున్నారు. 2018 ఎన్నికల్లో కూడా నామినేషన్ వేసి అధిష్టానం సూచనలతో మళ్లీ నామినేషన్ వేసిన ఆయన కేసీఆర్ సూచనతో విత్‌డ్రాచేసుకున్నారు.అంతేకాకుండా తనకు కాకుండా తూర్పు టిక్కెట్ ఎమ్మెల్యేనరేంద్రకు, ఎమ్మెల్సీ సారయ్య, ప్రస్తుత ఎంపీ అయిన వద్దిరాజు రవిచంద్రకు గానీ టిక్కెట్టు ఇచ్చే అవకాశం లేక పోలేదని ఆయన బిజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం

>> చూపిస్తామని, ఖమ్మంలో కూడా నిరూపిస్తామని బండి సంజయ్ అన్నారు. గోల్కొండపై కాషాయజండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శనం చేసుకున్నాకే ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని స్పష్టంచేశారు. ప్రతి బిజెపి కార్యకర్త ఉగ్రనారసింహ అవతారమెత్తి కెసిఆర్ సర్కారును పారద్రోలాలని పిలుపునిచ్చారు. రజాకార్లను తరిమికొట్టిన గడ్డ నల్లగొండ, నల్లగొండ గడ్డకు శక్తి ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆయన కుటుంబం గజ గజ వణికి పోతందన్నారు. గుక్కెడు బువ్వకోసం త్రిపుల్ ఐటి, గురుకుల పాఠశాలల విద్యార్థులు ఇబ్బంది పడుతన్నారన్నారు. కెసిఆర్ కుటుంబానికి నిజాయితీ ఉంటే త్రిపుల్ఐటి, గురుకుల పాఠశాలలోని భోజనం చేయాలన్నారు. తెలంగాణలో ఏమీచేయని కెసిఆర్ ఢిల్లీ రాజకీయ సమీకరణాలు మారుస్తానంటున్నారన్నారు. రైతుల రుణమాఫీ చేయకుండా నట్టేట ముంచారన్నారు. దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు ఎంతమందికి వచ్చిందన్నారు. ఉచితంగా యూరియా ఇస్తామని కెసిఆర్ చెప్పారని గుర్తుచేశారు. ఏఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. వాసాలమర్రికి వంద హామీలు ఇచ్చారు ఏహామీ నెరవేర్చలేదన్నారు. చేనేత బీమా ఇస్తామని ఏడాది క్రితం చెప్పారని ఎంతమందికి చేనేత బీమా ఇచ్చారో స్పష్టం చేయాలన్నారు. చేనేత బీమా ఇచ్చేవరకూ బిజెపి ఊరుకోదన్నారు. క్యాసినో వెనుక టిఆర్ఎస్ నాయకుల హస్తం ఉందని, నయీం డైరీ స్వాధీనం చేసుకున్న వేలకోట్లు రూపాయలు ఎక్కడికిపోయాయో సిఎం కెసిఆర్ చెప్పాలన్నారు. తప్పకుండా కెసిఆర్ దోచిన సొమ్మును రికవరీచేస్తామని తెలంగాణ కోసం ఉవ్వెత్తున ఉద్యమించిన యువత బిజెపి కోసం పనిచేయాలని కోరారు. అన్ని సర్వేలు బిజెపికి అనుకూలంగా ఉన్నాయని బండి సంజయ్ అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ హత్యలు, అత్యాచారాలకు ప్రతిరూపం టిఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. యాదగిరిగుట్టలో బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ మూడోవిడత ప్రజాసంగ్రామయాత్ర ప్రారంభ సభలో పాల్గొని మాట్లాడిన కిషన్‌రెడ్డి ప్రజల ఇబ్బందులను గాలికొదలిన కెసిఆర్ ఢిల్లీ పీఠం ఎక్కుతానంటున్నాడని మండిపడ్డారు. తెలంగాణ ద్రోహులకు కెసిఆర్ మంత్రి పదవులు కట్టబెట్టాడన్నారు. తెలంగాణ కోసం పోరాడిన వారు ఎక్కడికి పోయారిన ప్రశ్నించారు. రీజనల్ రింగ్‌రోడ్డుకోసం కేంద్ర ప్రభుత్వం 20వేలకోట్ల రూపాయలు ఖర్చుచెడుతుందని కిషన్‌రెడ్డి చెప్పారు. యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ విస్తరిస్తామని చెప్పామని అయినా ఎంఎంటిఎస్ రెండోఫేజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా డబ్బులివ్వడంలేదని తెలిపారు. నెలలో ఇరవైరోజులు ఫాంహౌజ్‌లోనే ఉంటున్న కెసిఆర్ మిగిలిన పదిరోజుల్లో ఐదారురోజులు కేంద్రంను తిడుతూనే ఉంటారని కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. మజ్లిస్‌కు భయపడి తెలంగాణ విమోచనదినం సైతం చేయడంలేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌మాట్లాడుతూ కుమారున్ని సిఎం చేయడమే కెసిఆర్ ఏకైక లక్ష్యంగా పెట్టుకున్నాడన్నారు. బిజెపిపై పూర్తిగా అబద్ధం ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వరదలు వచ్చినా కెసిఆర్ పట్టించుకోవడంలేదన్నారు ఢిల్లీలో చక్రం తిప్పడం కాదు ఉన్న ఉద్యోగం కూడా ఊడుతోందని టిఆర్ఎస్ మంత్రుల్లో సగం మంది తెలంగాణ వద్దన్నవాళ్లేనన్నారు. కెసిఆర్ పాలనలో సామాజిక న్యాయం లేదన్నారు. ఈఎనమిదేండ్ల పాలనలో ప్రధాని మోదీ ఒక్కరోజు కూడా సెలవుతీసుకోలేదని కాగా ఎనమిదేండ్ల పాలనలో ముఖ్యమంత్రి కెసిఆర్ సచివాలయానికి రాలేదని ప్రజలను కెసిఆర్ కలువలేదన్నారు. టిఆర్ఎస్ నేతలు దళితుల అసైన్డు భూమి గుంజుకుంటున్నారన్నారు. ఫారెస్టు భూముల పేరుతో గిరిజనుల భూములు లాక్కుంటున్నారన్నారు. కెసిఆర్‌కు బుద్ధిచెప్పే అవకాశంనల్లగొండకు రాబోతుందని కెసిఆర్ పాలనను అంతమొందించడమే బిజెపి లక్ష్యమన్నారు. కాంగ్రెస్‌పార్టీ నేతలు అధికారంలోకి వస్తామని మిడిసిపడుతున్నారన్నారు. కాంగ్రెస్‌కు మూల్యమైన యుపిలోనే రెండుసీట్లు దక్కాయని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అంతరించి పోయిందన్నారు. కొంతమంది టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బిజెపిలో చేరేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ఈసందర్భంగా పలువురు బిజెపిలో చేరగా వారికి కండువాకప్పి ఆహ్వానించారు మంత్రి షెకావత్ జండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. అంతకుముందు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# 5న హైకోర్టుకు సెలవు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు2:** వరలక్ష్మీవ్రతం సందర్భంగా ఈనెల5న హైకోర్టుకు సెలవు ఇచ్చారు. ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ నోటిఫికేషన్‌ను మంగళవారం జారీ చేశారు. అలాగే ఈనెల 12 సెలవు దినాన్ని రద్దు చేస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు హైకోర్టుతో పాటు తెలంగాణ స్టేట్ జ్యుడీషియల్ అకాడమీ, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ, హైదరాబాద్ మెడిటేషన్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్‌లకు వర్తిస్తాయని రిజిస్ట్రార్ జనరల్ తెలిపారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:02/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 352426
2nd Prize Rs.7000/- 30247
3rd Prize Rs.3500/-
06555 12471 20792 26411 72111
76378 78147 80311 84041 98883
4th Prize Rs.200/-
2919 4354 5395 5751 6209 6269 6854
7396 8901 9483
5th Prize Rs.100/-
0067 1869 3655 4367 4884 5991 6921
7897 8082 9496
6th Prize Rs.50/-
0106 1606 2736 4355 5828 7017 8315
0153 1610 2981 4361 5871 7127 8586
0160 1637 3017 4409 5909 7155 8960
0352 1684 3047 4478 5953 7234 8994
0454 1741 3114 4569 5983 7247 9081
0466 1776 3121 4677 6094 7259 9203
0515 1913 3177 4919 6135 7354 9270
0773 2015 3219 4974 6200 7487 9375
1006 2323 3227 5051 6294 7575 9524
1076 2337 3273 5223 6754 7693 9904
1116 2436 3391 5353 6830 7935
1143 2479 3423 5383 6849 7965
1211 2486 3788 5385 6851 8139
1292 2591 4145 5558 6909 8145
1493 2669 4245 5743 6977 8240

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 967982
2nd Prize Rs.7000/- 71246
3rd Prize Rs.3500/-
01173 07444 10942 25397 39063
47139 49296 65783 80464 91421
4th Prize Rs.200/-
2806 3087 3316 4224 4296 5508 5750
6751 7142 8944
5th Prize Rs.100/-
0743 1683 2212 2441 2475 6837 6890
7656 8286 8903
6th Prize Rs.50/-
0045 2142 3876 5359 6409 7786 9471
0078 2611 4032 5401 6441 7993 9497
0177 2679 4070 5519 6505 8338 9515
0240 2702 4097 5521 6508 8410 9536
0485 2765 4178 5524 6595 8704 9600
0634 2839 4244 5656 6929 8750 9608
0643 2979 4387 5770 6930 8879 9623
0853 3036 4519 5780 7061 8910 9646
0904 3133 4646 5964 7108 8981 9854
0985 3190 4755 6046 7242 9004 9865
1170 3210 4942 6085 7277 9005
1239 3236 5047 6214 7362 9017
1250 3433 5189 6236 7413 9081
1798 3449 5228 6373 7458 9171
2045 3614 5294 6399 7543 9318

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:02/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 162439
2nd Prize Rs.7000/- 58403
3rd Prize Rs.3500/-
14725 27773 35257 52598 54343
54804 57264 63340 64429 93271
4th Prize Rs.200/-
1103 1249 2809 3951 4669 6192 6423
7851 8813 9460
5th Prize Rs.100/-
1002 1234 1380 2136 2468 3895 4809
6260 8098 9161
6th Prize Rs.50/-
0005 1796 2992 4097 6018 7263 8605
0328 1851 3106 4495 6141 7437 8716
0532 1857 3199 4591 6302 7447 8868
0533 1957 3260 4642 6421 7552 8965
0556 2193 3274 4746 6435 7568 9089
0592 2445 3297 4796 6441 7583 9372
0621 2503 3308 5114 6449 7789 9374
0759 2563 3396 5130 6583 7890 9531
0919 2599 3417 5358 6629 7891 9598
1175 2635 3476 5709 6732 7972 9817
1226 2680 3563 5717 6757 7994
1486 2717 3640 5835 7026 8004
1540 2845 3647 5840 7076 8097
1591 2866 3931 5846 7124 8128
1679 2947 4053 5919 7194 8370

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 878753
2nd Prize Rs.7000/- 26875
3rd Prize Rs.3500/-
00077 08863 15624 22935 26802
27769 32764 79948 82858 96208
4th Prize Rs.200/-
0305 0426 1424 2012 4481 5200 5443
5687 8523 9284
5th Prize Rs.100/-
1287 3228 3368 3703 4194 4975 5414
5712 8588 8736
6th Prize Rs.50/-
0017 1331 3016 4376 6343 7707 9232
0168 1573 3068 4453 6377 7775 9256
0213 1605 3088 4659 6416 8009 9374
0333 1625 3139 4863 6485 8016 9450
0342 1629 3143 4986 6598 8068 9497
0600 1669 3167 5193 6717 8259 9744
0664 2039 3439 5244 6806 8277 9751
0781 2463 3547 5531 6904 8304 9808
0835 2605 3559 5592 7239 8378 9941
0937 2632 3646 5705 7246 8724 9983
0973 2665 3801 5731 7287 8859
1007 2689 3880 5976 7361 8916
1104 2696 4021 6007 7410 8973
1122 2913 4147 6245 7540 9060
1224 2920 4218 6248 7697 9177

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:02/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 525471
2nd Prize Rs.7000/- 62837
3rd Prize Rs.3500/-
08251 08942 11887 18830 19160
55835 68822 69813 85506 98542
4th Prize Rs.200/-
1215 1763 5254 5577 5906 6661 7758
7926 8528 8650
5th Prize Rs.100/-
0573 1158 2010 2058 3818 5277 6470
7315 8623 9713
6th Prize Rs.50/-
0073 1484 2522 3924 5788 7829 9327
0105 1676 2704 4022 5822 7902 9483
0125 1757 2791 4128 5885 7962 9500
0190 1773 2805 4322 5958 8073 9529
0248 1801 2817 4579 6131 8167 9625
0250 1975 2923 4663 6237 8182 9770
0391 2030 2935 4675 6271 8675 9856
0453 2068 2944 4854 6363 8714 9928
0715 2080 3077 4940 6558 8746 9929
0959 2113 3237 4960 6706 8790 9933
0965 2240 3280 5253 6760 8842
1123 2260 3314 5320 6786 8869
1316 2345 3335 5564 7335 9096
1327 2354 3694 5683 7612 9141
1358 2501 3834 5759 7685 9158

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 759285
2nd Prize Rs.7000/- 03895
3rd Prize Rs.3500/-
12193 17955 46064 47225 52612
69420 75076 75284 82337 91795
4th Prize Rs.200/-
1023 1931 2448 3744 4558 5250 8532
8755 9196 9671
5th Prize Rs.100/-
0383 1784 2218 2418 3261 4872 4904
5890 5955 7261
6th Prize Rs.50/-
0044 1325 2971 4411 6238 7682 9243
0084 1392 3410 4422 6251 7729 9297
0091 1501 3534 4730 6268 7950 9353
0214 1718 3629 4789 6342 7968 9423
0289 1761 3660 4800 6525 8296 9580
0370 1791 3667 5430 6538 8529 9609
0570 1849 3714 5478 6863 8718 9622
0650 1885 3993 5515 6999 8727 9638
0661 2018 4060 5542 7063 8734 9733
0843 2190 4119 5569 7332 8821 9828
0967 2220 4207 5704 7399 8952
1089 2487 4279 5842 7481 8981
1198 2591 4335 6131 7503 9037
1235 2672 4377 6179 7588 9069
1247 2910 4384 6200 7601 9126

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:02/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 485137
2nd Prize Rs.7000/- 71178
3rd Prize Rs.3500/-
01437 02341 23076 41368 48065
50852 50973 78762 79996 95222
4th Prize Rs.200/-
0462 0805 1908 2933 3577 3785 3982
6223 7600 8219
5th Prize Rs.100/-
0863 2542 2687 2993 5612 6619 7173
8498 8862 9913
6th Prize Rs.50/-
0135 1329 2822 4943 6057 7482 8934
0141 1351 2959 5155 6157 7505 9238
0155 1536 3051 5323 6214 7587 9290
0191 1606 3149 5327 6274 7660 9348
0207 1646 3236 5406 6344 7669 9528
0244 1666 3386 5435 6481 7940 9538
0379 1812 3730 5491 6605 8069 9577
0389 1846 3833 5495 6631 8073 9587
0589 1965 4155 5568 6636 8201 9624
0593 2102 4656 5618 6974 8296 9696
0607 2301 4664 5657 7120 8425
0830 2426 4714 5695 7215 8601
1064 2539 4749 5809 7222 8764
1126 2588 4865 5815 7269 8840
1286 2731 4897 5978 7328 8876

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 568396
2nd Prize Rs.7000/- 14614
3rd Prize Rs.3500/-
17416 19459 19824 30360 44492
48776 76840 77510 87282 96670
4th Prize Rs.200/-
2371 2788 3702 4172 4282 4785 5130
6121 8233 9240
5th Prize Rs.100/-
1603 4298 4810 5321 5759 6063 6305
7027 8117 9244
6th Prize Rs.50/-
0089 1267 3033 4967 6227 7495 9215
0174 1384 3049 4973 6326 7658 9300
0372 1457 3179 5029 6340 7695 9400
0660 1913 3253 5064 6434 7704 9485
0663 1946 3254 5256 6624 7786 9505
0675 2117 3580 5270 6664 7855 9527
0689 2136 3844 5402 6781 7920 9657
0752 2228 3902 5574 6908 8028 9795
0894 2397 4089 5665 7074 8449 9807
0949 2451 4170 5866 7101 8501 9833
0976 2528 4227 5892 7139 8732
0998 2533 4288 5899 7146 8939
1099 2565 4684 5904 7160 9051
1159 2695 4832 5906 7439 9166
1202 2841 4932 6025 7462 9205

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:02/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 546178
2nd Prize Rs.7000/- 32219
3rd Prize Rs.3500/-
05547 08848 12138 17665 29747
59786 74120 79198 79893 93948
4th Prize Rs.200/-
0317 1072 1383 1771 2296 4074 4098
6620 8514 9756
5th Prize Rs.100/-
1522 2702 3094 3314 4226 4490 5338
6138 6899 7415
6th Prize Rs.50/-
0010 0991 2974 5190 6093 7232 8879
0282 1048 3104 5222 6175 7275 9050
0285 1167 3249 5279 6207 7390 9174
0293 1312 3336 5426 6267 7603 9193
0303 1458 3417 5432 6311 7736 9214
0469 1577 3455 5512 6312 7846 9305
0518 1681 4034 5629 6331 8085 9652
0573 1682 4188 5644 6407 8304 9710
0574 1735 4329 5675 6649 8363 9835
0580 1821 4480 5754 6688 8373 9909
0625 2024 4528 5842 6707 8565
0653 2150 4666 5853 6973 8650
0676 2322 4716 5864 7133 8711
0763 2462 4804 6048 7167 8780
0890 2700 5056 6073 7207 8867

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 758284
2nd Prize Rs.7000/- 52389
3rd Prize Rs.3500/-
04138 11297 12790 33721 38081
45369 70095 71348 79730 88056
4th Prize Rs.200/-
0091 0285 0393 2156 2914 4818 5051
7263 8290 9697
5th Prize Rs.100/-
0143 1219 1913 3475 3853 4475 6196
6689 7513 8264
6th Prize Rs.50/-
0114 1346 2923 4358 6003 7101 9061
0123 1440 2988 4610 6061 7111 9084
0133 1509 3016 4661 6215 7426 9152
0160 1763 3246 4819 6241 7500 9199
0284 1807 3580 4858 6383 7631 9587
0445 1888 3581 4929 6539 7643 9715
0522 1931 3663 4953 6561 7674 9840
0640 1980 3680 5091 6581 7678 9875
0658 2015 3745 5217 6597 8211 9880
0947 2138 3792 5485 6613 8225 9984
1051 2239 3997 5601 6630 8360
1157 2412 4048 5644 6812 8477
1170 2494 4230 5647 6920 8626
1268 2810 4303 5688 6967 8659
1338 2838 4319 5719 7023 8920

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:02/08/22

SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 153876
2nd Prize Rs.7000/- 75903
3rd Prize Rs.3500/-
18482 29447 31611 42349 42940
53534 64419 75341 86934 97725
4th Prize Rs.200/-
0248 0301 0375 0378 1530 2341 3477
4954 5172 5926
5th Prize Rs.100/-
1101 1640 2593 4464 5879 7475 7722
8879 8941 9398
6th Prize Rs.50/-
0061 1799 2976 4003 5018 7207 9148
0169 1889 3022 4018 5023 7215 9230
0285 2042 3118 4129 5859 7338 9306
0442 2055 3149 4164 5898 7416 9332
0444 2136 3367 4171 6154 7610 9334
0456 2247 3387 4567 6218 7858 9491
0460 2304 3570 4690 6429 7861 9654
0735 2421 3605 4763 6563 7877 9766
0813 2560 3667 4775 6625 8075 9828
0863 2687 3676 4826 6639 8195 9996
1013 2691 3710 4889 6719 8288
1068 2725 3759 4902 6792 8414
1493 2771 3806 4945 6868 8596
1656 2856 3825 4977 6966 8627
1702 2858 3854 5016 7087 8806

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 241706
2nd Prize Rs.7000/- 63963
3rd Prize Rs.3500/-
17533 28607 39877 41516 52276
63452 74731 85120 85967 96460
4th Prize Rs.200/-
0982 1976 2887 3126 3444 4100 5805
7005 7483 9759
5th Prize Rs.100/-
0158 0264 1070 1830 2715 3326 4129
4348 6636 9545
6th Prize Rs.50/-
0122 1270 2885 4049 5635 7232 8683
0195 1506 2933 4097 5815 7426 8712
0216 1645 2934 4269 6049 7579 8766
0258 1693 3168 4287 6071 7793 8815
0639 1744 3242 4323 6136 7825 8987
0666 2085 3250 4600 6141 7986 9213
0682 2090 3395 4736 6458 8011 9485
0697 2278 3479 4841 6557 8018 9631
0768 2516 3558 4865 6607 8070 9682
0784 2535 3747 4889 6762 8175 9767
0868 2553 3822 4969 6836 8366
0967 2689 3928 5070 6983 8386
1137 2702 4016 5195 7012 8488
1202 2753 4022 5238 7024 8645
1262 2807 4035 5335 7115 8660



మాల్దీవుల అధ్యక్షుడు సోలిమ్ మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ దృశ్యం

# మాల్దీవులకు మరింత చేయూత

## ఆరు ఒప్పందాలపై సంతకాలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** భారత్‌లో మాల్దీవులు సైబర్ సెక్యూరిటీకి సంబంధించి పరస్పర సహకారం అందించుకునేందుకు ఒప్పందంచేసుకుంది. అంతేకాకుండా భారత్ నౌకాదళంనుంచి ఒక నౌకను కూడా మాల్దీవులు డిఫెన్స్ ఫోర్స్‌కు బహుమతిగా ఇచ్చింది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో సరిహద్దునేరాలు, ఉగ్రవాదం వంటివాటికి తావులేకుండా ఈ సైబర్ రక్షణ ఒప్పందం దోహదంచేస్తుందని మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీమ్ ఇబు సోలిమ్ వెల్లడించారు. మొత్తం భారత్‌తో ఆరు ఒప్పందాలు చేసుకుంది. ఇబ్రహీం సోలి మాట్లాడుతూ కొవిడ్ మహమ్మారి కట్టడికి మాల్దీవులకు అందించిన సహకారంపై సోలి కృతజ్ఞతలు తెలిపారు. దేశీయ చట్టాలకు అనుగునంగా రెండుదేశాలు సైబర్‌సెక్యూరిటీపై పరస్పరం కలిసి పనిచేయనున్నట్లు వెల్లడిఃచారు. రెండువైపులా అధికారులు ఒప్పందాలను మార్చుకున్నారు. మహిళలు, శిశు అభివృద్ధి, ఉపద్రవ నివారణ యాజామన్యం, మౌలికవనరుల వృద్ధికి సంబంధించి ఈ ఒప్పందాలు జరిగాయి. అంతకుముందు ప్రధానిమోడీ, మాల్దీవుల అధ్యక్షుడు సోలిలు గ్రేటర్ మాలే కనెక్టివిటీ ప్రాజెక్టు రిమోట్‌గా ప్రనారంభించారు. మాలేను పరిసరాల్లోని దీవులను కలిపే విధంగా 500 మిలియన్ డాలర్లతోకూడిన ప్రాజెక్టుకావడం అందులోను 6.74 కిలోమీటర్ల వంతెన, కాజ్‌వే కూడా ఈ ప్రాజెక్టులో నిర్మించారు. మాల్దీవులకు భారత్ మొట్టమొదటి ప్రాధాన్యతకలిగిన దేశం అని దౌత్యబంధానికి మించి రెండుదేశాల అనుబంధం కొనసాగుతుందని ఇబ్రహీం సోలీహ్ అన్నారు. శతాబ్దాలతరబడి రెండుదేశాలమధ్య వాణిజ్య, ఆర్థిక,దౌత్యపరమైన బంధం కొనసాగుతున్నదని ఆయన గుర్తుచేసారు.భారత్‌లో నాలుగురోజుల పర్యటనకుగాను సోలి భారత్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. ఢిల్లీ, ముంబయి ప్రాంతాల్లో ఆయన నాలుగురోజులపర్యటన కొనసాగిస్తారు. హిందూమహాసముద్ర ప్రాంతంలో మాదకద్రవ్యాల రవాణా, విదేశీ సరిహద్దు నేరాలు, ఉగ్రవాదం ఎక్కువగా వ్యాప్తిచెందుతున్నాయని వాటిని అరికట్టేందుకు రెండుదేశాలు సమిష్టికృషిచేస్తాయని అన్నారు. మాల్దీవుల జలవనరుల సామర్థ్యం మరింతగాపెంచేందుకుగాను మాల్దీవుల జాతీయ రక్షణ ఫోర్స్‌కు ఒక యుద్ధనౌకను బహుమతిగా ఇస్తున్నట్లు మోడీ ప్రకటించారు. ఇందుకు మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం సోలి తమ దేశం తరపున భారత్‌కు ధన్యవాదాలుతెలిపారు.

# ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై హత్యాయత్నం

>> ఎయిర్‌గన్స్‌లో బుల్లెట్స్ లేకుండా ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు. నిందితుడు ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం కిల్లెడ గ్రామ సర్పంచ్ భర్తగా గుర్తించారు. తనభార్యను సర్పంచ్ పదవి నుంచి సస్పెండ్ చేసినందువల్లే ప్రసాద్‌గౌడ్ ..ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై కక్ష పెంచుకున్నాడని అనుమానిస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు అదుపులో ఉన్న ప్రసాద్‌గౌడ్‌ను అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. మరోవైపు గతంలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి, కిల్లెడ గ్రామ సర్పంచ్ భర్త ప్రసాద్‌గౌడ్‌కి మధ్య గొడవలు జరిగినట్లు తెలుస్తుంది.

**అన్నికోణాల్లో దర్యాప్తు..**

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఇంటికి చేరుకున్న బంజారాహిల్స్ ఏసిపి సుదర్శన్ అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు. జీవన్‌రెడ్డి నుంచి కూడా మరికొంత సమాచారం సేకరించారు. ఎమ్మెల్యే ఇంటివద్ద ఉన్న సిసికెమెరాల్లో రికార్డు అయిన దృశ్యాలు అధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు. భారీ బందోబస్తు ..ఎప్పుడూ ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలతో హడావిడి ఉండే ఎమ్మెల్యే ఇంటి వద్దకు ప్రసాద్‌గౌడ్ ఒక్కడే వచ్చాడా? లేక తనతోపాటు ఇంకా ఎవరైనా వచ్చారా?అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. గన్స్ కొనుగోలు విషయంలో ప్రసాద్‌గౌడ్ తన ఫోన్‌లో జరిపిన చాటింగ్‌ను పోలీసులు గుర్తించారు.

**ఇంటికి పిలిపించుకుని కేసులో ఇరికించారు : ప్రసాద్‌గౌడ్‌భార్య లావణ్య**

తనభర్త ప్రసాద్‌గౌడ్‌ను కావాలనే హత్యకేసులో ఇరికించారని మక్లూర్ మండలంలోని కల్లెడ గ్రామ సర్పంచ్ లావణ్య ఆరోపించారు. రెండేళ్లుగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తమను వేధిస్తున్నాడని ఆమె తెలిపారు. తన భర్తను ఇంటికి రమ్మని పిలిపించుకుని కేసులో ఇరికించారని తెలిపారు. రూ.20లక్షలు అప్పు తెచ్చి గ్రామ అభివృద్ధికి ఖర్చు చేశానని, ఆడబ్బులకు నెలకి రూ.50వేలు ఇంట్రెస్ట్ కడుతున్నట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు రాకపోవడంతో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని కలిశామన్న ఆమె ..ఎమ్మెల్యే సూచనతో కలెక్టర్, డిపివోను కలిసి తమ సమస్యను వివరించినట్లు వెల్లడించారు. అయితే ఎవరికి చెప్పినా తమబిల్లులు మాత్రం రాలేదని, ఇదే విషయంపై ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి పలుమార్లు కంప్లైంట్ చేశామన్నారు. సమస్యను తీర్చాల్సిన ఎమ్మెల్యే తమపై కక్ష్యపెంచుకుని ఈక్రమంలోనే తనను సస్పెండ్ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో తమకు వ్యతిరేక వర్గాన్ని ఏర్పాటు చేశారని తాజాగా ఇంటికి రమ్మని పిలిచి తనభర్తపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని హత్య చేయాల్సిన అవసరం తమకేముంటుందని ఆమె ప్రశ్నించారు. రెండునెలల దాకా తనభర్త జైలు నుంచి రాడని చెబుతున్నారని ,డాడీ ఎప్పుడొస్తారపి పిల్లలు అడుగుతున్నారని కన్నీటిపర్యతమయ్యారు. టైంకి టాబ్లెట్స్ ఇవ్వకపోతే తనభర్త ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పిన లావణ్య ..తనభర్తపై పెట్టిన అక్రమ కేసు వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని కోరారు.

## వారం - వర్జ్యం

3-8-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె ఆశ్లేష
షష్ఠి రా.1-42; హస్త మ.3-52
వర్జ్యం రా.11-49 ల 1-24
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ వార్తలు వింటారు. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** అన్ని రంగాల్లోని వారికి బాగుంటుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పెట్టుబడులు లాభిస్తాయి.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. నూతన వాహన యోగం.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. స్వగృహ ఆలోచనలు ఫలించే సూచన.

**కన్య:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకు రుణాలు మంజూరు.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృశ్చికం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**ధనుస్సు:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. చర్చలు వాయిదా.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**కుంభం:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. వృధా ఖర్చులుంటాయి.

**మీనం:** మొండి బకాయిలు వసూలు. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# పింగళి పేరిట పోస్టల్ స్టాంపు విడుదల

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** జాతీయ జెండా రూపకర్త, తెలుగుతేజం పింగళి వెంకయ్య జయంతి ఉత్సవాల సందర్భంగా ఢిల్లీలో ఘనంగా ఘర్‌ఘర్‌తిరంగా ఉత్సవ్ వేడుకలుజ.రిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యకు ఈ కార్యక్రమంలో కేంద్రం నివాళి అర్పించింది.
ఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మంగళవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో పింగళిపేరుతో పోస్టల్‌స్టాంపును విడుదల చేసారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యం లో ఈ స్టాంపును విడుదలచేయడంతోపాటు హార్‌ఘర్ తిరంగా పాటను కూడా ఈసందర్భంగా ఇదే వేదికపై విడుదలచేసారు.



మంగళవారం ప్రగతిభవన్‌లో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులుహరీష్, ఎర్రబెల్లి, సిఎస్ తదితరులు

# జాతీయ జెండా

>> సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన నిర్వహించాలన్నారు. అనంతరం స్వాగతోపన్యాసంతో పాటు, అధ్యక్షులవారి తొలిపలుకులు,సిఎం కెసిఆర్ వజ్రోత్సవ వేడుకల ప్రత్యేక సందేశం ప్రసంగం,వందన సమర్పణ ఉంటుంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనువారు, మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,జెడ్పీ చైర్మన్లు, మేయర్లు, డిసిసిబి, డిసిఎంఎస్ అధ్యక్షులు, అన్ని జిల్లాల రైతుబంధు సమితి అధ్యక్షులు,జెడ్పీటిసి సభ్యులు,ఎంపీపీలు ,వివిధ కార్పొరేషన్ల మేయర్లు,మున్సిపల్ చైర్మన్లు, అన్ని శాఖల హెచ్ఓడీలు, జిల్లా కేంద్రాల్లో ఉండే అందరు ఐఏఎస్,ఏపిఎస్,ఐఎఫ్ఎస్ అధికారులు,ఆర్మీ ఎయిర్ ఫోర్స్ తదితర రక్షణ రంగానికి చెందిన కమాండర్స్,వివిధ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ముఖ్యాధికారులను,తదితర రెండు వేల మంది ఆహతుల సమక్షంలోప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. సమీక్షా సమావేశంలో సిఎం కెసిఆర్ మరిన్నినిర్ణయాలు తీసుకున్నారు. బస్‌స్టాండ్లు,రైల్వేస్టేషన్లు,ఎయిర్‌పోర్టులు,స్టార్ హోటళ్లు,దవాఖానాల్లో షాపింగ్ మాల్స్‌లలో ప్రత్యేకాలంకరణలను చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భవనాలు ఇతర ప్రతిష్ఠాత్మక భవనాలను ముఖ్యమైన పబ్లిక్ ప్లేసుల్లో ఈ 15 రోజుల పాటు విద్యుత్ దీపాలు, ప్రత్యేకాలంకరణలను ఏర్పాటు చేయాలి. జాతీయ జెండా ఎగరవేయాలి. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల,ఇంటర్,డిగ్రీ విద్యార్థులకు, వకృత్వ పోటీ, వ్యాసరచన పోటీ,చిత్రలేఖనం,దేశభక్తి గీతాల పోటీలు, ఉపాధ్యాయులు,లెక్చరర్లకు దేశభక్తిపై కవితా రచన పోటీలు నిర్వహించాలి. ప్రతిరోజూ ప్రార్థన సమయంలో అన్ని రకాల విద్యాసంస్థల్లో ఎంపిక చేసిన దేశభక్తి గీతాలను మైకుల ద్వారా వినిపించాలి. రిచర్డ్ అటెన్‌బరో నిర్మించి దర్శకత్వం వహించిన గాంధీ సినిమాను రాష్ట్రంలోని అన్ని థియేటర్లలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిరోజూ ప్రదర్శించాలి. గ్రామం,మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో 18వ తేదీన ఫ్రీడం కప్ పేరుతో ఆటల పోటీలు నిర్వహించాలి. విజేతలకు బహుమతులు ప్రధానం చేయాలి. వజ్రోత్సవాల సందర్భంగా విద్యార్థులు, ఉద్యోగులు,ఇతర వర్గాల వారిని కలుపుకొని ప్రత్యేక ర్యాలీలు నిర్వహించాలి. ఈ 15 రోజుల వేడుకల్లో ఒక రోజున(16వ తేదీన) రాష్ట్రమంతటా ఏక కాలంలో ఎక్కడివాళ్లక్కడ,తెలంగాణ రాష్ట్ర సామూహిక జాతీయ గీతాలాపన జరిపించాలి. ఇందుకు పోలీస్ బాధ్యత వహించాలని డిజిపి మహేందర్‌రెడ్డికి సిఎం కెసిఆర్ సూచించారు.
స్వాతంత్ర్య సమరం ఇతివృత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా కవి సమ్మేళనాలను,ముషాయిరాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖ అధికారులకు సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేశారు. వన మహోత్సవం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలి. ఫ్రీడం పార్కులను ఏర్పాటు చేయాలి. యువతీ యువకులు క్రీడాకారులు ఇతర వర్గాల భాగస్వామ్యంతో ఫ్రీడం 2కె రన్ నిర్వహించాలి. స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించే విధంగా బెలూన్ల ప్రదర్శన జరగాలి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో రక్తదాన శిబిరాలను నిర్వహించాలి. దవాఖానాల్లో,అనాథ శరణాలయాల్లో,జైళ్లల్లో, వృద్ధాశ్రమాలలో పండ్లు స్వీట్లు పంచాలి. 20న దేశభక్తిని జాతీయ స్ఫూర్తిని ప్రకటించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు. వజ్రోత్సవాల సందర్భంగా ఈనెల 21న ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించాలి,దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీలు, మండల పరిషత్,జిల్లా పరిషత్,మున్సిపల్ సహా ప్రజల చేత ఎన్నిక కాబడిన అన్ని రకాల లోకల్ బాడీలు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సిఎం కెసిఆర్ ఆదేశించారు. ఈ వజ్రోత్సవ సమావేశాల్లో స్వాతంత్ర్య పోరాట వీరులకు ఘన నివాళులు అర్పించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా 15 ఆగస్టుకు ముందురోజు,14న తాలుకా, జిల్లా కేంద్రాల్లో,హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా బాణసంచా కార్యక్రమాలను నిర్వహించాలి. జిల్లా స్థాయిలో ఇన్‌చార్జీ మంత్రి అధ్యక్షులుగా కలెక్టరు, కన్వీనర్‌గా వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,సభ్యులుగా ప్రత్యేక నిర్వహణ కమిటీలు వేయాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారు. దేశ స్థాయిలో ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ గాయకులు,సంగీత విద్వాంసులతో ప్రత్యేక సంగీత విభావరిని నిర్వహించాలి. జిల్లాకొక ఉత్తమ గ్రామ పంచాయితీని, మున్సిపాలిటీని,పాఠశాల,ఉత్తమ రైతు,డాక్టర్, ఇంజనీర్,పోలీస్ అధికారి,తదితర ఉద్యోగులు,కళాకారుడు,గాయకుడు,కవిని గుర్తించి సత్కరించాలని సిఎం కెసిఆర్ నిర్ణయిచారు. రవీంద్రభారతిలో 15 రోజుల పాటు స్వాతంత్ర్య సమర స్ఫూర్తి ఉట్టిపడే విధంగా ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సిఎం కెసిఆర్ ఆదేశించారు. 22న ఎల్‌బి స్టేడియంలో వజ్రోత్సవ ముగింపు వేడుకలు జరుగుతాయి.

# నిరంతర నిఘాతో కమాండ్ కంట్రోల్

- రూ. 600 కోట్ల వ్యయంతో నిర్మాణం
- నాలుగు టవర్లు.. లక్ష సిసి కెమెరాల్లోని దృశ్యాలు ఏకకాలంలో వీక్షణం
- కొత్త టెక్నాలజీతో పోలీసు విభాగం ముందంజ
- రేపు ప్రారంభించనున్న సిఎం కెసిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పోలీసు కమాండ్ కంట్రోల్ గురువారం నాడు ప్రారంభం కానుంది. సు మారు 600 కోట్ల రూపాయల వ్యయంతో ఆరేళ్లపాటు నిర్మాణం సాగిన ఈ అధునాతన భవ నాన్ని సిఎం కెసిఆర్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. కమాండ్ కంట్రోల్ అందు బాటులోకి రానుండడంతో రాష్ట్ర పోలీసు విభాగం అధునాతన టెక్నాజీని ద్వారా పోలీసింగ్ నిర్వహించనుంది. పోలీసు శాఖలో ఈ తరహా వ్యవస్థ ఏర్పాటవడం దేశంలో ఇదే తొలిసారిగా చెప్పాలి. లక్ష సిసి కెమెరాలలోని దృశ్యాలను ఏకకాలంలో టివి స్క్రీన్‌లపై వీక్షించే సదుపాయం ఈ కమాండ్ కంట్రోల్‌లో ఉండడం మరో ప్రత్యేకత. సిఎం, చీఫ్ సెక్రటరీ, డిజిపి, సిటీ కొత్వాల్ సహా పోలీసేతర విభాగాలకు చెందిన ఉన్నతాధికారులకు ఇందులో ప్రత్యేకించి ఛాంబర్లు వున్నాయి. ఇదే సమయంలో కమాండ్ కంట్రోల్ పై భాగంలో హెలిప్యాడ్ కూడా నిర్మించారు. ఈ నేపథ్యంలో పోలీసు కమాండ్ కంట్రోల్‌కు సంబంధించిన విశేషాలు.

తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనటువంటి మకుటాయమన ప్రాజెక్టులలో పోలీసు కమాండ్ కంట్రోల్ కూడా చేరింది. ఇప్పటి వరకు తెలంగాణ అంటే చా ర్మినార్, గోల్కొండ, వరంగల్ కాకతీయుల కోటతో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఐటి రంగంతో పాటు పలు రంగాలలో పలు ప్రాజెక్టులు పురుడు పోసుకో వడం తెలిసిందే. ఇప్పుడు వీటికి భిన్నంగా నిర్మించబడిన పోలీసు కమాండ్ కంట్రోల్ దేశంలోనే అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో రూపొందడం గమనార్హం. బంజా రాహిల్స్ లోని రోడ్ నంబర్ 12లో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం సమీపంలో 2016లో దీనికి సిఎం కెసిఆర్ శంకుస్థాపన చేయగా గురువారం తిరిగి సిఎం స్వయంగా ప్రారంభించనుండడం విశేషం. అమెరికా, బ్రిటన్, సింగపూర్ సహా పలు యూరప్ దేశాలలో వున్నట్లుగా అధునాతన పోలీసు వ్యవస్థ ఇకముందు రాష్ట్రంలో అందుబా టులోకి రానుంది. ఇప్పటికే అనేక అంశాలలో తెలంగాణ పోలీసు విభాగం దేశంలో ముందంజలో వుండగా కమాండ్ కంట్రోల్ అందుబాటులోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లోనే తెలుసుకునే అవకాశం వుంటుంది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఇప్పటికే తొమ్మిది లక్షల వరకు సిసి కెమెరాలు వుండగా వీటిద్వారా ఆయా ప్రాంతాలలో జరిగే నేరాలు, ఘోరాలు, ఇతర ఘటనలను కమాండ్ కంట్రోల్ నుంచి వీక్షించే వీలుంటుంది. రాబోయే రోజుల్లో పది లక్షలకు పైగా సి సి కెమెరాలు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయనుండగా వీటిని పర్యవేక్షించే సామర్థ్యం కూడా కమాండ్ కంట్రోల్‌లోని కమ్యూనికేషన్ వ్యవస్థకు వుండేలా తీర్చిదిద్దడం గమ నార్హం. పోలీసు కమాండ్ కంట్రోల్ అంటే కేవలం పోలీసు శాఖకు సంబంధించిన పనుల నిర్వహణ వరకే అని చాలా మంది అపోహపడుతున్నారు. అయితే ఈ కేంద్రం శాంతి భద్రతల నిర్వహణ, నేరాల నివారణ, ట్రాఫిక్ వ్యవస్థను చక్కదిద్దడంతో పాటు వరదలు సహా ఇతర అన్నిరకాల ప్రకృతి విపత్తుల సమయంలో ఆయా ప్రాంతాల పోలీసులను అప్రమత్తం చేసి బాధితులకు చేయూతనిస్తుందని చెప్పాలి.

**కమాండ్ కంట్రోల్‌లో నాలుగు టవర్లు..**

**వేటికవే ప్రత్యేకతలతో రూపొందినవి**

పోలీసు కమాండ్ కంట్రోల్‌లో మొత్త నాలుగు టవర్లు ఉండగా అన్నింటిలో ప్రత్యేకతలు వున్నాయి. ఇందులో మొదటిది 20 అంతస్తులో వుండగా మిగతావి 16 అంతస్తులుగా వున్నాయి. టవర్ ఎగా చెప్పుకునే మొదటి టవర్ అన్నింటికన్నా ఎత్తయినది. 20 అంతస్తుల ఎత్తులో లక్షా 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో దీనిని రూపొం దించారు. ఈ టవర్‌లోని నాలుగో అంతస్తులో డిజిపి ఛాంబర్, ఏడవ ఛాంబర్‌లో ప్రముఖుల కోసం ప్రత్యేకంగా మరో ఛాంబర్, 18వ ఛాంబర్‌లో సిటీ కొత్వాల్ ఛాంబర్ వున్నాయి. ఈ టవర్‌లోనే 550 వర్క్ స్టేషన్ల సిటీ పోలీసు విభాగం ఉప విభాగాలు న్నాయి. ఈ టవర్‌పై భాగంలో 15 సీట్ల సామర్థ్యం కలిగిన అగస్టా వెస్ట్ ల్యాండ్ ఏడబ్ల్యు 139 హెలికాప్టర్ దిగేందుకు వీలుగా హెలిప్యాడ్‌ను నిర్మించారు. ఇక టవర్-బిగా పిలిచే రెండో టవర్‌లో మొత్తం 14 అంతస్తులు వుండగా ఇందులో 580 వర్క్ స్టేషన్లు వున్నాయి. రాష్ట్ర పోలీసు శాఖకు సంబంధించిన అన్ని కీలక విభాగాలు ఇక్కడే కొలువు తీరనున్నాయి. పోలీసేతర విభాగాలకు సంబంధించిన ఉన్నతాధికారుల కార్యాలయాలు ఇక్కడ ఏర్పాటు కానున్నాయి. వార్‌రూం కూడా ఇదే టవర్‌లో వుంది. అత్యవసర పరిస్థితుల్లో అన్ని విభాగాలతో కలిసి సమీక్షించేందుకు వార్‌రూంను ఏర్పాటు చేశారు. ఇక టవర్-సిగా పిలిచే మూడో టవర్‌లో 500 మంది వరకు కూర్చుని సమావేశం నిర్వహించే అధునాతన ఆడిటోరియంను నిర్మించారు. టవర్-డిగా పిలిచే నాలుగో టవర్‌లో మీడియా సమావేశాల కోసం 125 మంది వరకు కూర్చునేందుకు వీలుగా చిన్నపాటి హాల్‌ను నిర్మించారు. ఈ హాల్ అధునాతన సాంకేతిక హంగులతో నిర్మిం చారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు చెందిన బ్రాడ్‌కాస్టింగ్ కార్యక్రమాల లైవ్ స్ట్రీమింగ్ సదుపాయం ఇక్కడ వుంది. ఇక ఎ బి టవర్లను కలుపుతూ 14వ అంతస్తులో దేశంలోనే అత్యంత బరువైన స్కైవాక్ వంతెనను ఏర్పాటు చేశారు. ఈ వంతెన బరువు సుమారు 400 మెట్రిక్ టన్నులు కావడం గమనార్హం. భూమి నుంచి 60 మీటర్ల ఎత్తులో వున్న ఈ వంతెన పైభాగంలో సోలార్ పైకప్పు ఏర్పాటు చేశారు. దీనివల్ల 6.55 మెగవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.



ఇక కమాండ్ కంట్రోల్ మొత్తం ఆరు లక్షల 42 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వుంది. బేస్‌మెంట్ ఏరియా రెండు లక్షల 16 వేలు, సూపర్ స్ట్రక్చర్ ఏరియా నాలుగు లక్షల 26 వేలు. ఇందులో మొత్తం పది లిఫ్టులు అందరు ఉపయోగించేందుకు వీలుగా వుండగా మరో రెండు లిఫ్టులు సర్వీసుల కోసం వున్నాయి. ఇక కమాండ్ కంట్రోల్‌లో నిత్యం 180 కిలోలీటర్ల మురుగునీటిని శుద్ధిచేసే ఎస్టీపీని నిర్మించారు. ఈ నీటిని మొక్కలకు, ల్యాండ్ స్కేప్ కోసం వాడుతారు. మొత్తం ప్రాజెక్టులో 35 శాతం పచ్చదనం కోసం వినియోగించారు. ఇక కమాండ్ కంట్రోల్‌లో ఏక కాలంలో 299 కార్లను పార్కింగ్ చేసేందుకు వీలుంది. ఇదే సమయంలో 316 ద్విచక్ర వాహనాలు ఆపే వీలుంది. దీంతో పాటు బేస్‌మెంట్‌లో మరో 300 వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ఈ కమాండ్ కంట్రోల్‌లో పది లక్షల సిసి కెమెరాలలోని దృశ్యాలను నిక్షిప్తం చేసేందుకు భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకోసం జర్మనీ, బెల్జియం దేశాల నుంచి భారీసర్వర్లను తెప్పిస్తున్నారు. వీటన్నింటికన్నా ప్రత్యేకమైనది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఏర్పాటు. రాష్ట్రంలో అనుమానిత నేరగాడు వస్తే సదరు నేరగాడిని పట్టుకు నేందుకు ఈ విభాగం సహాయపడుతుంది. ఇందుకోసం ఫేస్ రికగ్నేషన్, వెహికల్ రికగ్నేషన్ వ్యవస్థలను కమాండ్ కంట్రోల్‌లోని అధునాతన వ్యవస్థలకు అనుసంధానం చేశారు. దీంతోపాటు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారి భరతం పట్టేందుకు కూడా ఇక్కడ కొత్త ఏర్పాట్లు చేశారు. ఇక కమాండ్ కంట్రోల్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పోలీసు, పౌరవిభాగాల అధికారులతో ఇక్కడి నుంచి నేరుగా విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏక కాలంలో మాట్లాడే అవకాశం వుంది. ఈ కమాండ్ కంట్రోల్‌ను దేశవ్యాప్తంగా ఇప్పటికే అనేక రాష్ట్రాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు సందర్శించి దీని నిర్మాణాన్ని కొనియాడడం గమనార్హం.



## కమాండ్ కంట్రోల్‌ను సందర్శించిన మంత్రుల బృందం

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** నగరంలోని బంజారాహిల్స్ లో నిర్మించిన పోలీసు కమాండ్ కంట్రోల్‌ను హోంమంత్రి మహమూద్ అలీ, పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు సందర్శిం చారు. గురువారం కమాండ్ కంట్రోల్‌ను సిఎం కెసిఆర్ ప్రారంభించ నుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్‌లో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస యాదవ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లను డిజిపి మహేందర్ రెడ్డి, సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్‌లు మంత్రులకు వివరించారు. అనంతరం శ్రీనివాస యాదవ్ మీడియాతో మాట్లాడు తూ కమాండ్ కంట్రోల్ దేశంలోనే అత్యుత్తమైన వ్యవస్థగా అభివర్ణించారు. సిఎం కెసిఆర్ ఎంతో ముందు చూపుతో దీనిని నిర్మించారని, ఎక్కడా రాజీ పడకుండా భారీగా నిధులు కేటాయించారని, ఇక్కడ పనులు కూడా అద్భుతంగా జరిగాయని ఆయన కొనియాడారు. కమాండ్ కంట్రోల్ వల్ల రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం చేకూరనుందని, ఇది దేశానికే తలమానికంగా నిలుస్తుందని ఆయన అన్నారు. మంత్రుల వెంట పోలీసు హౌసింగ్ బోర్డు ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయ కోర్సుల ప్రవేశాలకు గడువు పెంపు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 2, ప్రభాతవార్త:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యా లయం 2022-23 విద్యాసంవత్సరానికి రెగ్యులర్ కోర్సులైన పిజి, యు.జి, పిజి డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులలో విద్యార్థుల ప్రవేశానికి సంబంధించిన దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీని పొడిగిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ తెలిపారు. అన్నిరకాల కోర్సులకు తేదీ 22-08-2022లో దరఖాస్తును స్వీకరించడం జరుగు తుందని, పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైటో డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు. తెలుగుయూనివర్సిటీ.ఎసి.ఇన్ లేదా పిఎస్‌టియు సెట్.ఓఆర్‌జి'ల నుండి పొందవచ్చునని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.



మంత్రి షెకావత్, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఇతర నేతలకు వేద ఆశీర్వచనం చేస్తున్న అర్చకస్వాములు

## ప్రోటోకాల్ పాటించని యాదాద్రి ఆలయ అధికారులు

### కేంద్ర మంత్రులు, రాష్ట్ర అధ్యక్షుడి దర్శన సమయంలోనూ డుమ్మా

**యాదగిరిగుట్ట, ఆగస్టు 2, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ్మాస్వామి వారిని కేంద్రమంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌లు మంగళవారం దర్శించుకునేందుకు రాగా యాదాద్రి ఆలయ అధికారులు ప్రోటోకాల్ పాటించలేదు. ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహ్మాచార్యులు పూర్ణకుంభంతోస్వాగతం పలుకగా దర్శనం అనంతరం వేద ఆశీర్వచం చేశారు. కాగా ఈసయంలో ఆలయ ఈఓ, అధికారులెవరూ ఆవైపు కూడా రాలేదు. ఈవిషయంపై స్థానిక బిజెపి నాయకులు రాఘవుల నరేందర్, రచ్చ శ్రీనివాస్, లెంకపల్లి శ్రీనివాసులు, సత్యం, బెలిదెఅశోక్, నాగరాజు, శ్యాం, ఇతర బిజెపి వారు విమర్శించారు. ప్రోటోకాల్ పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బిజెపి విసిరిన ఎంగిలి మెతుకులకు ఆశ పడ్డారు

- అమిత్‌షా వద్ద కాంట్రాక్టులపై మాట్లాడారు
- రాజగోపాల్ రాజీనామాపై రేవంత్
- ఇడి అనేది ఎలక్షన్ డిపార్ట్‌మెంట్‌గా మారింది
- కాంగ్రెస్ నేతలను బెదరించేందుకు ఇడిని ప్రయోగిస్తున్నారు
- 5న మునుగోడులో విస్తృత సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పార్టీకి నష్టం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసిన సందర్భంగా న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సంద ర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీని ఈడి కేసులో వేధిస్తుంటే అమిత్ షా వద్ద వెళ్లి కాంట్రాక్టులపై మాట్లాడారన్నారు. బిజెపి విసిరిన ఎంగిలి ఆశపడ్డారన్నారు. ఆర్థిక లావాదేవీల కోసం కన్నతల్లిలాంటి సోనియాగాంధీని, పార్టీని మోసం చేస్తున్నారన్నారు. ఈడి అనేది ఎలక్షన్ డిపార్ట్‌మెంట్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ నేతలను బెదిరించేందుకు ఈడిని ప్రయోగిస్తు న్నార న్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ రాజ గోపాల్‌రెడ్డికి ఎన్నో అవకాశాలు ఇచ్చింద న్నారు. ఒకవేళ ఆయనకు కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోతే బ్రాండి షాపులో పనిచేయడానికి కూడా పనికిరారు అన్నారు. సోనియాగాంధీని ఈడిని అవమాన పరుస్తున్న సమయంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సరైంది కాదన్నారు. ఆర్థిక లావాదేవీల కోసం కన్నతల్లిలాంటి సోనియాగాంధీని వదిలేసి వెళ్తున్నారన్నారు. ఆయనకు మాకు బంధం తెగిపోయిందన్నారు. ఇలాంటి వారిని తెలంగాణ జాతి క్షమిందన్నారు. వ్యాపారాలు చేసుకునే వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ ఎంపిగా గెలిపించుకుందని, ఒకసారి ఓడిపోతే ఎమ్మెల్సీ, ఆ తరువాత ఎమ్మెల్యేను చేసిందన్నారు. కాంగ్రెస్ వల్లే ఆ నేతకు బ్రాండ్ వచ్చిందన్నారు. తెలంగాణ ఏర్పాటును మోడి అవహేళన చేశారని, పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడిన తెలంగాణాను తప్పు పట్టారని, తెలంగాణాను అవమానపరిచిన వారిని ఎవరైనా పొగుడుతారా? అని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికకు పార్టీ సన్నద్ధమవు తుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికలకు తాము తెరలేపామన్నారు. అందులో భాగంగానే మునుగోడు ఎమ్మెల్యే స్థానాన్ని పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందన్నారు. ఈనెల 5వ తేది మునుగోడులో విస్తృత స్థాయిలో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి ఎంపిలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు సీనియర్ నేతలు జానారెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కలతో పాటు పలువురు నేతలు ఈ సమావేశంలో పాల్గొం టామ న్నారు. ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటా మన్నారు. ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటారన్నారు. తన నియో మకంలో కూడా రాజగోపాల్‌రెడ్డి పాత్ర ఉంది. వ్యక్తిగతంగా ఎలాంటి ద్వేషం లేదన్నారు. తనకు టిపిసిసి అధ్యక్షుడిగా నియామకం అయిన తరువాత మూడు గంటల పాటు చర్చించు కున్నామన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఏవిధంగా ముందుకు వెళ్లాలో చర్చించా మన్నారు.

**మునుగోడు కమిటీ నియామకం**

మునుగోడు అసెంబ్లీ నియామకానికి సంబం ధించి కమిటీని ఏఐసిసి ఆదేశాల మేరకు నియమిస్తూ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ ఉత్తర్వులు జారీ చేశారు. కన్వీనర్‌గా మధుయాష్కిగౌడ్, సభ్యులుగా రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, బెలయ్యనాయక్, సీతక్క, అంజన్‌కుమార్‌యాదవ్, ఎస్.ఎ.సంపత్‌కుమార్, అనిల్‌కుమార్‌లను నియమించారు.

## మల్లారెడ్డి హత్యతో ఉలిక్కిపడిన ములుగు

### హత్య చేసింది సుఫారీ గ్యాంగా ?

### ఫ్యాక్షన్ హత్యను తలపించిన వైనం

### కోర్టు విధులకు హాజరుకాని న్యాయవాదులు

**ములుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ములుగు జిల్లా పందికుంట సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన న్యాయవాది హత్యతో ములుగు జిల్లా ఉలిక్కిపడింది. గతంలో ఎన్నడు లేని రీతిలో ఓ న్యాయ వాదిని హత్య చేయడాన్ని ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. మల్లారెడ్డి హత్యకు పాల్పడింది సుఫారీ గ్యాంగా లేక స్థానికంగా దుండగుల అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ హత్యను చూస్తే రాయలసీమ ఫ్యాక్షన్ రాజకీయ హత్యను తలపిస్తుందని పలువురు పేర్కొం టున్నారు. న్యాయవాద వృత్తితో పాటు మల్లంపల్లి లో మైనింగ్ నడిపించే ఆయనను భూ కబ్జా బాధితులు హత్య చేశారా లేక ఎవరన్నా గిట్టని వారు హత్య చేశారా అనేది చర్చనీయాంశంగా మారింది. ములుగు లో పని ముగించుకొని హన్మకొండ వెళ్తున్న క్రమంలో ఆయన ఇనో వా వాహనాన్ని దుండగులు ఫాలో అవుతూ పందికుంట సమీపంలో ఎవరు లేని చోట బ్రిజ్జ వాహనంలో వచ్చి మల్లారెడ్డి వాహనాన్ని ఢీకొట్టి అతనితో వాదనలకు దిగి కత్తులతో వేటాడి చంపడం చూస్తే ఆయనంటే గిట్టని వారు ఎవరన్నా ప్రొఫెషనల్ కిల్లర్స్ ద్వారా హత్య చేయించి ఉంటారా అనే అనుమానం వస్తుంది. మల్లంపల్లి గ్రామంలో మైనింగ్ తో పాటు పెట్రోల్ బంక్ ఉన్న న్యాయవాది మల్లారెడ్డికి ఈ ప్రాంతంలోని పలువురితో వివాదాలు ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో మైనింగ్ భూముల విషయంలో పోలీసు స్టేషన్లకు, కోర్టులకు పోయిన సందర్భాలు సైతం ఉన్నాయి. పందికుంట గ్రామ సమీపంలో హత్యకు గురైన న్యాయవాది మల్లారెడ్డిని హత్య చేసేందుకు ప్రత్యర్థులు పకా ్క ప్రణాళికను రూపొందించుకున్నట్లు తెలుస్తుంది. ములుగు జిల్లా కలెక్టరేట్ వచ్చిన ఆయనను ప్రత్యర్థులు పరిశీలించుకుంటూ ఆయన కదలికలపై నిఘాతో ఉన్నట్లు సమాచారం. జిల్లా కేంద్రంలో పనులు ముగించుకొని హన్మకొండ వెళ్తున్న క్రమంలో పథకం ప్రకారం కత్తులతో పొడిచి చంపడం దారుణం.న్యాయవాది మల్లారెడ్డి హత్య జరుగగా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన తీరును పరిశీలించారు. న్యాయవాది డ్రైవర్‌ను హత్య ఎలా జరిగందని కొ ంత సమాచారం తెలుసుకొని అదే రోజు ప్రాథమిక విచారణ ప్రారంభించారు. ఎస్పీ సంగ్రాం సింగ్ జీ పాటిల్, ములుగు ఏఎస్పీ సుధీర్ ఆర్ కెకాన్ సంఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. ములుగు సి.ఐ జి. శ్రీధర్, ఎస్సై ఓంకార్ యాదవ్ లు కేసు విచారణ వేగవంతం చేస్తున్నారు. నిందితుల కోసం 4 పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపడుతున్నారు.

# చేనేత, ఖాదీవస్త్ర ఉత్పత్తులపై జిఎస్‌టి విధించిన తొలి ప్రధాని

### ఇదేనా మీ ఆత్మనిర్భర్ భారత్?: మోడీకి మంత్రి కెటిఆర్ ప్రశ్న

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 2:** ప్రధాని నరేంద్రమోడీపై మరోసారి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ,పరిశ్రమలు,మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శలు,వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నాడు మహాత్మాగాంధీజీ స్వదేశీ స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించడానికి 'ఆత్మనిర్భర్' చిహ్నంగా 'చరఖా' ఉపయోగిస్తే... ఇప్పుడు చేనేత,ఖాదీ వస్త్ర ఉత్పత్తులపై జిఎస్‌టీ విధించిన మొదటి ప్రధాన మంత్రిగా మోడీ గుర్తింపు సాధించారని ఆక్షేపించారు. ఈమేరకు కెటిఆర్ ట్విట్టర్ వేదికగా మంత్రిగా ఘాటుగా స్పందించారు. ఇదేనా మీ ఆత్మనిర్భర్ భారత్? అంటూ సూటీ ప్రశ్నించారు. ఇదేనా కేంద్ర ప్రభుత్వం జాతికి తెలియచెప్పే స్వదేశీ నినాదం? అంటూ ఎద్దేవా చేశారు ఆత్మనిర్భర్ భారత్‌కు అంటూ స్వదేశీ వస్తువులపైనే ఆయన ట్యాక్స్‌లు వేయటంపై మండిపడ్డారు. ఆత్మనిర్భర్ భారత్‌కు సూచికగా మహాత్మాగాంధీ స్వదేశీ స్ఫూర్తిని పెంపొందించడానికి చరాఖాను ఉపయోగించారని గుర్తు చేశారు. కానీ ప్రధాని మోడీనేమో భారత్‌కు ఎంతో ప్రత్యేకమైన ఖాదీ, హ్యాండ్లూమ్ ఉత్పత్తులపై జిఎస్‌టీ విధించారన్నారు. ఖాదీ,చేనేత వస్త్ర ఉత్పత్తులపై జిఎస్‌టి విధించిన మొదటి ప్రధానిగా గుర్తింపు సాధించారని ఎద్దేవా చేశారు. ఈ నెల 7న జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ కానుకగా ప్రకటించిన రైతుబంధు బీమా తరహాలో చేనేత బీమా పథకంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,ఎంపీ బండి సంజయ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలను కెటిఆర్ తిప్పికొట్టారు. గత 8 ఏళ్లలో తెలంగాణలో చేనేత కార్మికుల కోసం కేంద్రం ఏం చేసిందో మాకెందుకు చెప్పరు? అని సూటిగా ప్రశ్నించారు. అలాగే, కరీంనగర్ ఎంపీగా సంజయ్ కుమార్ జిల్లా అభివృద్ధి కోసం ఏం చేశారని నిలదీశారు. కనీసం తన సొంత పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని సిరిసిల్ల పట్టణంలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ కూడా మంజూరు చేయించలేని ఓ నిస్సహాయ ఎంపీ అంటూ ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## 623 ప్రైవేటు జూనియర్ కాలేజీలకే గుర్తింపు

### గుర్తింపు లేకున్నా అడ్మిషన్లు తీసుకుంటున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రైవేటు జూనియర్ కాలేజీలకు గుర్తింపు లేకున్నా ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకుంటున్నాయి. కొన్ని కాలేజీలు అయితే ఏకంగా రెసిడెన్షియల్ విధానంలో ఇప్పటికే క్లాసులను కూడా ప్రారంభించాయి. గుర్తింపు రాకున్నప్పటికీ అడ్మిషన్లు తీసుకుంటున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలపై ఇంటర్ బోర్డు అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కాలేజీలు ప్రతి ఏడాది కూడా ఇంటర్ బోర్డు గుర్తింపును తీసుకోవల్సి ఉంటుంది. అందులో భాగంగా ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో ఇంటర్ బోర్డు గుర్తింపు కోసం 1575 కాలేజీలు దరఖాస్తు చేసుకున్నాయి.

వాటిలో కేవలం మంగళవారం సాయంత్రం వరకు 623 కాలేజీలకు మాత్రమే ఇంటర్ బోర్డు గుర్తింపును ఇచ్చింది. మరో 952 కాలేజీలకు ఇంటర్ బోర్డు ఇప్పటి వరకు గుర్తింపును ఇవ్వలేదు. వీటిలో సుమారు 432 కాలేజీలు మిక్స్‌డ్ అక్యూపెన్సీలో కొనసాగుతున్నాయి. వాటికి ఇంటర్ బోర్డు గుర్తింపు ఇవ్వలేదు.

150 ప్రైవేటు జూనియర్ కాలేజీలకు వివిధ కారణాలతో ఇంటర్ బోర్డు, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారులు(డీఐఈవో) గుర్తింపును పెండింగ్‌లో పెట్టారు. రాష్ట్రంలో 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు గుర్తింపుకు దరఖాస్తు చేసుకోగా 405 కాలేజీలకు ఇంటర్ బోర్డు గుర్తింపును ఇచ్చింది. గవర్న మెంట్ సెక్టార్‌లో 1042 కాలేజీలు గుర్తింపు కోసం దరఖాస్తు చేసు కోగా.. వాటిలో 959 కాలేజీలకు ఇంటర్ బోర్డు గుర్తింపును ఇచ్చింది.

రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకున్నప్పటికీ ఆయా కాలేజీలకు గుర్తింపు లేకపోవడంతో వాటిల్లో చేరిన విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అయితే రాష్ట్రంలో గుర్తింపు కోసం ఇంటర్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కాలేజీలకు చివరి నిమిషంలో గుర్తింపును ఇస్తున్న వైనం గత 4, 5 సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా అలాగే అవకాశం ఇస్తారనే ఉద్దేశంతో కాలేజీల యాజమాన్యాలు ఉన్నట్టు తెలుస్తోంది.

# అక్రమ రవాణా చేస్తున్న 350 కిలోల గంజాయి పట్టివేత



గంజాయి ప్యాకెట్లను చూపిస్తున్న డిసిపి సందీప్

### ఆరుగురు నిందితుల అరెస్టు.. రెండు కార్లు స్వాదీనం

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), ఆగస్టు 2, ప్రభాతవార్త:** గంజాయిని సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర దొంగలముఠాను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ పోలీసు డిప్యూటీ కమిషనర్ సందీప్ ఏర్పాటుచేసిన విలేకరుల సమాదేశ:లో ఆయన వివరాలను వెల్లడించారు.జల్సాలకు అలవాటుపడిన ఆరుగురు యువకులు మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాలనుండి ఔటర్ రింగ్‌రోడ్డునుండి నగరానికి గంజాయిని చేరవేస్తు క్రయ, వి క్రయాలను సాగిస్తున్నారన్న సమాచారంలో స్పెషల్ ఆపరేషన్‌టీమ్(ఎస్ఓటి)తోపాటు బాలానగర్ పోలీసు డిప్యూటీ కమిషనర్ సందీప్ నేతృత్వంలో బాలానగర్ ఎస్ఒటి, పేట్‌బషీరాబాద్ పోలీసు బృందాలు నిఘా ముమ్మరం చేయగా విశ్వసనీయ సమాచారం మేరకు ఔటర్‌రింగ్‌రోడ్డుమీదుగా గంజాయి సరఫరాను అత్యంత రహస్యంగా నగరానికి సరఫరా చేస్తున్నట్లు తెలిసిందని తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఔటర్ రింగ్‌రోడ్డుమీద నిఘా ముమ్మరం చేసిన పోలీసులకు గంజాయి సరఫరా చేసేవాహనం వెలుతుందని తెలియటంతో వాహానాన్ని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించగా పేట్‌బషీరాబాద్ పోలీసు బృందాలు గట్టి నిఘావేసి వీరిని అదుపులోకి తీసుకున్నాయి. వివరాలు ఇలా ఉన్నారు. మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాలలోని శేర్పల్లి గ్రామంలో గంజాయిని పండించే రైతులవద్దనుండి వీరు కిలోకి రూ.లు.1500 చొప్పున కొనుగోలు చేసి సోలాపూర్ వయా హైదరాబాద్ మీదుగా ఇతర ప్రాంతాలకు గంజాయిని రూ.లు. .20వేల వరకు విక్రయాలు చేస్తూ డబ్బులను సంపాదిస్తున్నారు. గతకొంతకాలంలో గంజాయి సరఫరాలపై నిఘా ముమ్మరం చేసిన తెలంగాణ రాష్ట్ర పోలీసు విభాగం గంజాయి సరఫరా ఏకంగా రెండురాష్ట్రాలను దాటి తెలంగాణకు విస్తరించిందని తెలుసుకున్నారు. మొత్తం ఆరుగురు నిందితులు రవి ధన్‌సింగ్ చౌహాన్(37), నర్సింగ్‌మాడి(32), కిరణ్‌రామ్‌పవార్(35), వికాస్ మాన సింగ్‌చౌహాన్(43), ఆదేశ్ శాంత్‌కుమాం(21), సర్జిరావ్‌కిరన్ చౌహిన్(36)లు వున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వీరు పలు రాష్ట్రాలనుండి గంజాయిని హైదరాబాద్‌కు తరలించి ఇక్కడ కిలోలరూపంలో ప్యాకెట్లుగా మార్చి విక్రయాలు కొనసాగిస్తుంటాని బాలానగర్ డిసిపి సందీప్ తెలిపారు. వీరివద్దనుండి మొత్తం 350కిలోల నిశేదిత గంజాయితో పాటు రెండు కార్లు, ఆరు మెబాయిల్‌ఫోనన్లతో కలిసి సుమారు రూ.లు. 80లక్షల విలువైన వస్తువులను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. నగరం, శివారు ప్రాంతాలనుండి గంజాయికి సంబందించిన ఎలాంటి సమాచారం ఎవరికి తెలిసిన పోలీసులకు సమాచారం అందించి సహకరించానలి బాలానగర్ పోలీసు డిప్యూటీ కమిషనర్ సందీప్ తెలిపారు. ఆడిషనల్ కమిషనర్ పి.నారాయణగౌడ్, పేట్‌బషీరాబాద్ సహయ పోలీసు కమిషనర్ ఎస్.వి.వి.రామలింగ రాజు, పేట్‌బషీరాబాద్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ జి.విజయ్‌కుమార్, స్పెషల్ ఆపరేషన్‌టీమ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.విజయ్‌కుమార్, షామీర్‌పేట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ వీరశేఖర్, ఎం.కిశోర్ లను డిసిపి సందీప్ అభినందించారు.

వార్త

ఆత్మవిశ్వాసం కలిగిన కొందరి చరిత్రే ప్రపంచ చరిత్ర.

-స్వామి వివేకానంద

# అన్నదాతలకు వానకష్టాలు!

అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది దేశంలో వ్యవసాయరంగ పరిస్థితి. రైతు పచ్చగాఉంటే చూసిఓర్వలేక పగబట్టి, పిచ్చిపట్టి పంతంపూని ప్రకృతి దెబ్బమీద దెబ్బకొడుతున్నట్లుగా ఉంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వరుణప్రతాపానికి రైతులు కుదేలవుతున్నారు. గతంలో కరవుల నుంచి కాపాడే వర్షాలు కురవాలని దేవుళ్లకు పూజలు చేసే రైతన్నలు నేడు ఎలాగైనా ఈ వర్షాలను ఆపండి అంటూ అదే దేవుళ్లకు పూజలు, పునస్కారాలు చేస్తున్నారు. జూన్ మధ్యలో ఆరంభమైన వర్షాలు జులైలో విడవకుండా కురుస్తున్నాయి. జులై నెలలో ఇరవై రోజుల పాటు వర్షాలు కురిశాయంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. ఆగస్టులో కూడా మూడు వారాలకుపైగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాలు అన్నదాతలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. మనుషులతోపాటు కాలాలు కూడా మారిపోతున్నాయేమోననిపిస్తున్నాయి. రుతువులు వాటిని బట్టి కాలాలు అందుకు అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో పెట్టుకొని విధివిధానాలను రూపొందించుకుంటారు. ప్రభుత్వాలు రూపొందిస్తున్న వ్యవసాయ ప్రణాళికలు కూడా వీటికి తగినట్టు తయారు చేసినవే. రైతులు తమతమ అనుభవాలను బట్టి ఏయే పంటలను ఎప్పుడు వేసుకోవాలో ముందే ప్రణాళికలువేసుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుజీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడిఉంటుంది. రోహిణికార్తె ఆరంభమై ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి అనుగుణంగా రైతులు ప్రణాళికలు సిద్ధం చేసుకొని సాగుకు శ్రీకారం చుడతారు. సెప్టెంబరు, అక్టోబరు, నవంబరులో భారీవర్షాలు కురిసే అవకాశాలుంటాయి. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌లు, పెనుతుఫాన్‌లు రావడం కూడా సాధారణమే. వాటివల్ల భారీవర్షాలు కురవడం, రైతులను అతలాకుతలం చేయడం, అన్నదాతలకు అనుభవమే. కానీ ఈసారి జూన్ నుంచే భారీవర్షాలు ఆరంభమయ్యాయి. జులై నాటికి తారాస్థాయికి చేరుకున్నాయి. వాతావరణ పరిస్థితి ఇలా వుంటే ఎండాకాలం ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర,రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదంతో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనికితోడు వరిసాగు తగ్గించాలని, ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గుచూపాలని తెలంగాణ ప్రభుత్వం రైతులకు సూచనలు ఇచ్చింది. ఫలితంగా వరిసాగు ఈసారి గణనీయంగా తగ్గిపోయింది. జులై నెలాఖరు వరకు సాధారణంగా ఇరవై లక్షలఎకరాలకుపైగా వరిసాగు కావాల్సి ఉంది. ఈసారి సగం కూడా పూర్తికాలేదని చెప్పన్నారు. ప్రత్యామ్నాయంగా పత్తి, మిర్చి లాంటి వాణిజ్య పంటలు సాగుకు రైతులు మొగ్గుచూపారు. పత్తిసాగు ఊహించని రీతిలో పెరిగింది. దీంతో పెట్టుబడి కూడా అదేస్థాయిలో రైతులు భరించాల్సివచ్చింది. కానీ వర్షాలు వరి కంటే ఆ మెట్టపంటలకు తీవ్రనష్టం కలిగించాయి. ఆ నష్టాలనుండి రైతులు కోలుకునే పరిస్థితుల్లో లేరు. మొక్క దశలోనే ఈ వర్షాలకు తుడిచిపెట్టుకుపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.చేసిన అప్పులు ఎలాతీర్చాలో అంతుచిక్కక ఆందోళనచెంది కన్నీరు మున్నీరు అవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే ఈ దారుణ పరిస్థితులను జీర్ణించుకోలేక రాబోయే అతివర్షాలను ఎలా తట్టుకోవాలో అంతుచిక్కక గుండె ఆగి మృతి చెందిన సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నట్లు వార్తలు అందుతున్నాయి. పశువులను కాపాడుకోవడం వారికి శక్తికి మించిన పనిగా తయారైంది. అతివర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు ప్రభుత్వపరంగా చేయాల్సిన సహాయం అందిస్తామని తెలుగురాష్ట్రాల ప్రభుత్వాల అధినేతలు ప్రకటిస్తున్నారు. కేంద్ర బృందం కూడా వచ్చి చూసిపోయింది. నష్టాలు కొండంత ఉంటే ఇచ్చేది ఘోరంత అని రైతుల ఆవేదన. ఇప్పుడు కావాల్సింది రుణాల మాఫీలు మాటల్లో కాదు చేతల్లో చూపాలి. ఈ పరిస్థితుల్లో కూడా కొందరు బ్యాంకు అధికారులు రుణాల వసూళ్లకు ఒత్తిడి చేయడం న్యాయం కాదని, వాయిదా వేయాలని అభ్యర్థిస్తున్నారు. వరదలు వచ్చినప్పుడు అధికార బృందాలు పర్యటించడం, ప్రకటనలు ఇవ్వడం, ఆ తర్వాత మరిచిపోవడం సర్వసాధారణమైంది. ఎన్ని రాయితీలు ఇస్తున్నట్లు ప్రకటించినా, మరెంతో చేస్తున్నట్లు చెప్పుకుంటున్నా తెలుగు రాష్ట్రాల్లో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. రాజకీయాలకు అతీతంగా పాలకులతోపాటు అందరూ నేతలు ఆలోచించాల్సిన విషయమిది. వరదల్లో ప్రభుత్వాలు అందిస్తున్న సహాయసహకారాల్లో అగ్రభాగాన్ని దళారులే భోంచేస్తున్నారనే ఆరోపణలు ఏనాటి నుంచో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులతో రైతులేమోకానీ దళారులు మాత్రం కుబేరులైపోతున్నారు. ఇది పాలకులకు కూడా తెలియందికాదు. కేవలం అధికారం కోసమే ఎవరూ అడగని, కోరుకోని జనాకర్షణ పథకాలను పాలకులు ప్రవేశపెడుతున్నారు. ఎన్నో పథకాలు ప్రజలు కోరనివి, ప్రభుత్వాలు తనంతటతానే ప్రకటించి అమలు చేస్తున్నాయి. ఏమి ఆశించి ఈ పథకాలు ప్రవేశపెడుతున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దానిపై చర్చించాల్సిన అవసరం కూడా లేదు. కానీ రైతుల విషయంలో పాలకులు మరింత సానుభూతితో ఆలోచించాలి. ప్రకృతి చేస్తున్న బీభత్సం, తోటిమానవుడు చేస్తున్న దగా కారణంగా రైతులకు ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయనేది నిర్వివాదం. గ్రామాల్లో ఉండి వ్యవసాయమే ఏకైక ఆధారంగా జీవనం సాగిస్తున్న రైతులు శాశ్వత ప్రాతిపదికపై చేయూతనిచ్చే చర్యలు చేపట్టాలి. వరదల్లో సర్వం కోల్పోయిన అన్నదాతలను ఆదుకోవాల్సిన తరుణమిది.

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంది.



రామకృష్ణ పరమహంస

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# ప్రజావాక్కు



## పదునైన చట్టం

ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేతిలో ఉన్న మనీ లాండరింగ్ నిరోధకచట్టం అత్యంత శక్తిమంతం.ఆచట్టంలో ఉన్న కొన్ని సెక్షన్లు, వాటి ద్వారా అధికారుల చేతిలో ఉన్న అపరిమిత అధికారాలు నిందితులహక్కులను హరించేవిగా ఉన్నాయని సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.వాటిని కొట్టివేస్తూ ధర్మాసనం చట్టం పదునుని కాపాడడం విశేషం. తద్వారా చట్టం అమలవుతున్న తీరు అత్యున్నత న్యాయస్థానం ఆమోదం పొందినట్లయింది. మనీ లాండరింగ్‌అంటే అక్రమ సంపాదనని డొల్ల కంపెనీల సహాయంతోసక్రమంగా చూపించుకోవడం. అంటే దేశద్రోహం. దాన్ని ఉపేక్షిస్తే దేశం పన్నుల రూపేణా సంపద కోల్పోవడమే కాకుండా ఆర్థిక ఉగ్రవాదానికి ఊతమివ్వడమే. ఆయా అక్రమ మార్గాల్లో చేరిన నల్లధనంతో తప్పుడు పనులు జరగడానికి ఆస్కారం ఎక్కువ. లంచాల రూపంలో, ఇతరత్రా రూపాల్లో పేరుకున్న నల్లధనం అంతిమంగా దేశంలో మరింతగా వక్ర మార్గాలను తెరిచిపెడ్తుంది. కాబట్టి

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## తస్మాత్ జాగ్రత్త

కాంగ్రెస్‌పార్టీలో పదవులు రాని నాయకులు అసమ్మతివాదులుగా మారుతున్నారు. వారు అధ్యక్షుడు ఇతర ముఖ్యనేతలను విభేదిస్తూ వారిపై తరచు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. ఇష్టానుసారం ప్రవర్తిస్తూ పార్టీకి చెడ్డపేరు తెస్తున్నారు. అంతే కాదువీరు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాకుండా అడ్డుపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడితే వాటిని పడగొట్టడానికి సిద్ధంగాఉంటున్నారు. మధ్యప్రదేశ్‌లో జ్యోతిరాధిత్యసింధియా, పంజాబ్‌లో సిద్ధూఇందుకు ఉదాహరణ. దాదాపు అన్ని రాష్ట్రాల్లోను ఇలాంటివారు ఉంటున్నారు.వీరి మూలంగా కార్యకర్తలు పడ్డకష్టం బూడిదలో పోసిన పన్నీరు అవుతోంది. ఎంతో కష్టపడి సాధించుకున్న అధికారాన్ని బంగారు పళ్లెంలో పెట్టి ప్రత్యర్థి పార్టీలకు అప్పగించవలసి వస్తోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

కాశ్మీర్‌లో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాలకు ఉగ్రవాదులు అడ్డుపడుతున్నారు. వీరికి పాకిస్థాన్, చైనా, భూటాన్ వంటి పొరుగు దేశాల సహాయసహకారాలు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు రుజువులు బయటపెట్టాయి. కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి జమ్మూకాశ్మీర్‌లో శాంతి యత్నాలకు, ఉగ్రవాదులను సమూలంగా ఏరివేసేందుకు చర్యలు చేపట్టాలి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

## అమాత్యులే అబద్ధాలు చెబితే ఎలా?

మద్యనిషేధం అమలు చేస్తామని మా ఎన్నికల వాగ్దాన పత్రంలో లేదని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పడం సరికాదు. నిజానికి ఎన్నికల వాగ్దాన పత్రంలో పెట్టడమే కాదు, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి గారేమద్యాన్నిదశలవారీగా నిషేధిస్తామని చట్టసభలోనూ, బహిరంగ వేదికలపై నుంచి కూడానొక్కి వక్కాణించారు. మద్యాన్ని స్టార్ హోటళ్లకు పరిమితం చేస్తాం, మద్యనిషేధం విధించే ప్రజలను ఓట్లు అడుగుతామని నర్మగర్భంగా చెప్పారు. అంతకంటే భయంకరమైన విషయం ఏమంటే అసలు ప్రభుత్వం సరఫరా చేస్తున్న మద్యం నాసిరకం, విషపూరితం. అది సేవించి అమాయక పేదలు ప్రాణాలుపోగొట్టుకుంటున్న వార్తలునిత్యం చూస్తున్నాం.మంత్రులు బుకాయింపులతోవాస్తవాలను కప్పిపుచ్చలేరు.

- కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## వ్యర్థాలను కాల్చడం ప్రమాదకరం

బహిరంగ ప్రదేశాల్లో,డంపింగ్‌యార్డుల్లో చెత్తనుకాల్చే దృశ్యాలు సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి. వ్యర్థాలను కాల్చడం ద్వారా ప్రమాదకరం. చెత్తను కాల్చడంతో వెలువడే పొగ వల్ల వాతావరణం కలుషితం కావడమే కాక అనేక వ్యాధులకు కారకంగా మారుతుంది. పోగవుతున్న వ్యర్థాలతో అధిక భాగం ప్లాస్టిక్ వ్యర్థాలే.ప్లాస్టిక్, రబ్బరు,కలప మండించడంతో వెలువడే పొగతో కార్బన్ డయాక్సైడ్,కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి విషవాయువులు గాలిలో కలుస్తున్నాయి. ఈ కలుషిత గాలిని పీల్చడం వల్ల ఊపిరితిత్తులు, గుండె, కాలేయం, మెదడు,నాడీ సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయి. వ్యర్థాలను కాల్చి వేయకుండా ప్రత్యామ్నాయ వనరుగా మార్చుకునే అవకాశాలను పరిశీలించాలి. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడంపై పాలక సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## కులం కంటే సమాజం ముఖ్యం!

ఇటీవల కాలంలో ప్రతి కులం వాల్లు తమకులం వాళ్లకు పదవులు కట్టబెట్టాలనో,ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇవ్వాలనో డిమాండ్ చేస్తున్నారు. నిజానికి అలా కులం కార్డుతో పదవులు పొందిన వారు ఆయా కులాల్లోని పేదలకు సహాయపడిన దాఖలాలు లేవు.కొద్దికాలం క్రితం ఒకుల గజ్జి నేతసొంత కులం వాళ్లే తాగుబోతులంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఇలా కుల సంఘాల నేతల భావోద్వేగ మాటలకు ఎవరూ మోసపోవద్దు. సమాజానికి మేలు చేస్తే సమాజమే ఆదరిస్తుంది సమాజ శ్రేయస్సు ప్రతి ఒక్కరూ కోరుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

# కుంభకోణాలతో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ!

**ప్రజాస్వామ్యపు నాలుగోవ మూలస్తంభం హోదాలో ప్రభుత్వాలకు వెరవకుండా వేల,లక్షల కోట్ల కుంభకోణాలను కూకటివేళ్లతో పెకిలించి ప్రజల ముందుంచిన తనపూర్వవైభవాన్ని స్ఫురణకు తెచ్చుకునే క్రమంలో ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ మీడియా సైతం తన నిఘా నేత్రంతో కుంభకోణాలుజరగకుండా కట్టుదిట్టమైన నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను ప్రభుత్వాలకు గుర్తు చేయాల్సిందే. లేని పక్షంలో రాజకీయాలు వ్యాపారంగా మారి, ఓటర్లు వ్యాపార సర కులుగా మారి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పాలనావ్యవస్థగా పేరుగాంచిన ప్రజాస్వామ్యవ్యవస్థకు వెన్నెముకగా కొనసాగుతున్న ఆర్థిక వ్యవస్థ కుదేలైన దేశప్రజలు ఆర్థికసమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడక తప్పదు.**



నీలం సంపత్

అధికశాతం నేర చరిత్ర కలిగిన ప్రజాప్రతినిధులతో కూడిన చట్టసభల్లో కొంత మంది శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులే కాదు మంత్రులూ, ముఖ్య మంత్రులూ సైతం కాదేదీ కుంభకోణాలకు అతీతం అన్న నానుడిని నిజం చేస్తూ పశువుల దాణానుండి దేశ రక్షణ కోసం ఉపయోగిస్తున్న యుద్ధ విమానాలు, శతఘ్నులే కాదు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల భార్యలకు ఇండ్ల స్థలాల కేటాయింపు, ఇండ్ల నిర్మాణం నుండి బొగ్గు గనుల కేటాయింపు,భారీ ప్రాజెక్టుల నిర్మాణాలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు, ఉద్యోగాల నియామకం వరకు వ్యవస్థ ఏదైనా కుంభకోణాలకు అతీతమేమీకాదనే సత్యాన్ని రుజువు చేస్తూ పీకల దాకా సదరు ఆర్థికనేరాలలో మునిగి జైలుకెళ్లక తప్పనిసరి పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రజాస్వామ్యానికి గుండెకాయ లాంటి ఆర్థికవ్యవస్థ కొనఊపిరితో కొట్టుమిట్టాడే ప్రమాదానికి చేరువవుతుందేమోననే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. నిజానికి స్వర్ణోత్సవ సంబరాలతో ఉరకలేస్తున్న ఈ దేశ ప్రజాస్వామ్య గమనంలో ఆదినుండి నేటివరకూ కొంత మంది శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు,మంత్రులూ, ముఖ్యమంత్రులూ అధికారంలో ఉన్నప్పుడు వివిధసంస్థలతో అవగాహన ఒప్పందాలలో చేరుతున్నప్పుడు అధికారాన్ని అడ్డంపెట్టుకొని మార్గదర్శకాలను యధేచ్ఛగా ఉల్లంఘిస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సదరు నేరాలపై గొంతెత్తి అరవడం మామూలుగా మారుతుందే తప్ప ఎవ్వరూ పులుకడిగిన ముత్యాలుకాదనీ, అవకాశం దొరికినప్పుడు అధికార దుర్వినియోగంతో ఆర్థిక నేరాలకు పాల్పడుతూ అక్రమ సంపాదనతో కోట్లకు పడగెత్తినఅందరూ ఆతాను ముక్కలేననే కఠోరమైన సత్యాన్ని సాక్ష్యాధారాలతో నేర న్యాయవ్యవస్థ రుజువు చేస్తున్న వైనాన్ని జీర్ణించుకోకతప్పదని ప్రజాస్వామ్య పరిశీలకుల నిశ్చితాభిప్రాయం.ఆధునిక ప్రజాస్వామ్యంలో కోట్లరూపాయలుంటే తప్పఎన్నికలలో గెలిచి అధికారాన్ని చేజిక్కించుకునే అవకాశం లేనందున అన్ని రాజకీయపార్టీలు అనివార్యంగా ఎన్నికల నిధులసమీకరణ కోసం కోట్ల రూపాయలున్న కార్పొరేట్లను ఆశ్రయిస్తున్న వైనాన్ని గమనించినప్పుడు పాలించే దెవరైనా వారిని గెలిపించేది మాత్రం కోటీశ్వరులైన కార్పొరేట్లేననే భావన సర్వత్రా వెల్లువెత్తుతోంది. ఈ నేపథ్యంలో తాము సమ కూర్చిన కోట్లాది రూపాయల ఎన్నికల నిధులతో అధికారాన్ని చేజిక్కించుకున్న ప్రభుత్వాల చలవతో 30ఏళ్ల క్రితం మూడు గదుల సొంతిల్లు లేని వ్యాపారులు నేడు ముచ్చటగా వేల కోట్లరూపాయల ప్రభుత్వ ఆస్తులనే కొనుగోలుచేస్తూ ప్రపంచ స్థాయి కుబేరులవుతుంటే సిద్ధాంత రీత్యా ఈప్రజాస్వామ్య వ్యవస్థ తమని తప్పకుండా ప్రభువులుగా మారుస్తుందనే కోటిఆశలతో ఓట్లేసి గెలిపించిన కోట్లాది ప్రజలు కాలేకడుపుతో కూటికి లేకదుర్భర దారిద్ర్యపు విషవలయంలోచిక్కి విలవిల్లాడుతూ చేష్టలుడిగి చూస్తున్న నేపథ్యంలో ఐదేళ్లకో పదేళ్లకో అధికారం పార్టీల చేతులు మారితే మారవచ్చేమోకాని ఆర్థిక నేరాలు, వేలకోట్ల రూపాయల కుంభకోణాల ఒరవడి మాత్రం ఏతావాతా ఎప్పటికైనా మారుతుందో లేదో చెప్పేస్థితి మాత్రం కనుచూపుమేరలో కనపడడం లేదని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అధికారమే ఆర్థిక నేరాలకు మూలమేమోననే భావన కలిగించే స్థాయిలో అధికార, ప్రతిపక్ష పార్టీలుశాశ్వత రాజ్యాధికారమే తమ ఎజెండాగా చేసుకొని దానిని సాకారం చేసు కోవడానికి సోషల్ మీడియా సైన్యంతో టెక్‌ఫాగ్ మాయాజాలంతో మీరే దోపిడీ దారులుంటే లేదులేదు మీరే ప్రజాధానాన్ని దోచుకుంటున్న ఆర్థిక నేరస్తులంటూ మీరంటే మీరు జైలుకెళ్లక తప్పదు. సిద్ధంగా ఉండండని చేసుకుంటున్న





ఆరోపణలూ, ప్రత్యారోపణలతో బురద జల్లుకుంటున్న వైనాన్ని గమనిస్తున్న ప్రజలు తమను పాలిస్తున్న పాలకుల నిజస్వరూపపు నిగ్గు తేల్చుకోలేక గందరగోళానికి గురవుతున్నారు.సదరు ఆరోపణల నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు ఉపయోగిస్తున్న భాష, ప్రదర్శిస్తున్న హావభావాలు సంస్కారవంతులైన సామాన్య ప్రజలు సైతం చూడడానికి, వినడానికి సిగ్గుపడుతూ ఇలాంటి వారిని ఎందుకెన్నుకున్నామా అని పశ్చాత్తాపపడుతుంటే ఆయా రాజకీయపార్టీల అధినాయకులు మాత్రం అత్యంత జుగుప్సాకరంగా వ్యవహరిస్తున్న వారి వారి పార్టీల దిగువ శ్రేణి నాయకులను నియంత్రించడం మాట అటుంచి భుజం తట్టి ప్రోత్సహిస్తుండడం సమకాలీన రాజకీయాల్లో దిగజారుతున్న విలువలస్థాయికి నిలువెత్తు నిదర్శనంగా భావించక తప్పదు.గత సంవత్సరకాలం నుండి ఓవిశిష్ట రాజ్యాంగ వ్యవస్థగా ప్రజలకు ఆశించిన స్థాయిలో న్యాయాన్ని అందించే చొరవ తీసుకుంటున్న క్రమంలో అడుగడుగున తప్పటడుగులు వేస్తున్న పాలకులకు మొట్టికాయలు వేస్తున్న ఈదేశ సర్వోన్నత న్యాయస్థానం ఈ అత్యంత దుర దృష్టకర వాతావరణాన్ని సెన్సార్ చేయడంలో భాగంగా సదరు రాజకీయ నాయకులను క్రమశిక్షణలో పెట్టడం ద్వారా ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణాన్ని సృష్టిస్తే బాగుండేదనే ప్రజల కోరిక గొంతెమ్మ కోరికగానే మిగిలిపోతున్న వైనం బాధాకరం. సమకాలీన ప్రపంచంలో దేశస్థాయిని శిఖరాగ్రాన నిలబెట్టే పౌరహక్కుల పరిరక్షణ, ఆరోగ్యకరమైన పర్యావరణ సృష్టి, విద్యా,వైద్యసదుపాయాల కల్పన, ఉద్యోగాల పరికల్పన, నిరుద్యోగ నిర్మూలన, ఆకలి చావులు రూపుమాపడం, పేదరిక నిర్మూలన, లింగవివక్ష నిర్మూలనలో భాగంగా పురుషులతోపాటు మహిళలకు సమానమైన విద్యాహక్కు,సమానపనికి సమానవేతనం,ఆర్థిక అసమానతలతగ్గింపు ప్రజల జీవించే హక్కును కాపాడడం,కుల,మత, వర్ణ,వర్గ వివక్ష లేకుండా అందరికీ సమానసామాజిక, ఆర్థికహోదా లభ్యమయ్యేటట్లు చూడడం, భారతీయ ఆత్మగా కొనసాగుతున్న భిన్నత్వంలో ఏకత్వభావన లాంటి అనేక ప్రజాసమస్యల పట్ల ప్రభుత్వాలు ఆశించిన స్థాయిలో పనిచేయకపోవడం ఫలితంగానే ఐక్యరాజ్యసమితి సూచీలన్నింటిలో మనం ఎంతో వెనుకబడి ఉండడం గమనార్హం.ఎన్నడూ లేనివిధంగా పిడికెడు మంది కోటీశ్వరుల చేతుల్లో సింహభాగం దేశసంపద కేంద్రీకృతం కావడం, ఆకాశాన్నంటుతున్న ధరల పెరుగుదల, డాలర్‌తో పోల్చినప్పుడు జీవిత కాలపతనంలో రూపాయివిలువ, అప్పుల ఊబిలో కూరుకుపోయి విలవిల్లాడుతున్న ఆర్థికవ్యవస్థ, కరోనా సంక్షోభంతో సుదీర్ఘకాలం పాటు లాక్‌డౌన్‌తో కుదేలైన ఉత్పత్తిరంగం, నిరుద్యోగ, రక్కసి విలయతాండవంతో కోట్ల సంఖ్యలో రోజుకూలీలు, వలస కూలీలు జీవనోపాధి కోసం జీవన్మరణ పోరాటం చేస్తున్న వైనంతోపాటు, మరోవైపు ఆర్థిక క్రమశిక్షణారాహిత్యంతోపాటు పాలకుల ప్రజావ్యతిరేక పాలనా విధానాల వల్ల పొరుగున ఉన్న శ్రీలంకలో ఏర్పడిన సంక్షోభం తాలూకు అనుభవాలేవీ పరిగణనలోకి తీసుకోకుండా వాటి నుండి కోట్లాది ఈ దేశ ప్రజల దృష్టిని మరలించే కుట్రలో భాగంగా కుల,మత, ప్రాంతీయ భావోద్రేకాలను ప్రజలలో రెచ్చగొడుతూ,వివిధరకాల ఎన్నికల ప్రలోభాలతో, ఆర్థికవ్యవస్థ ఉనికికే ఉరితాళ్లుగా మారుతున్న ఉచితాలతో ఓటర్లను ఆకర్షిస్తూ శాశ్వత రాజ్యాధికారమే లక్ష్యంగా రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్న వైనం ప్రజాస్వామ్యవ్యవస్థపట్ల కేన్సర్‌లా పరిణమిస్తోంది. నికార్సయిన ఓటర్ చైతన్యమేమంచి పాలకులను చట్టసభలకు తమను పాలించే ప్రతినిధులుగా పంపగలుగుతుంది. ప్రజాస్వామ్యపు నాలుగోవ మూలస్తంభం హోదాలో ప్రభుత్వాలకు వెరవకుండా వేల,లక్షల కోట్ల కుంభకోణాలను కూకటివేళ్లతో పెకిలించి ప్రజల ముందుంచిన తనపూర్వవైభవాన్ని స్ఫురణకు తెచ్చుకునే క్రమంలో ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ మీడియా సైతం తన నిఘా నేత్రంతో కుంభకోణాలుజరగకుండా కట్టుదిట్టమైన నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను ప్రభుత్వాలకు గుర్తు చేయాల్సిందే. లేని పక్షంలో రాజకీయాలు వ్యాపారంగా మారి, ఓటర్లు వ్యాపార సరకులుగా మారి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పాలనావ్యవస్థగా పేరుగాంచిన ప్రజాస్వామ్యవ్యవస్థకు వెన్నెముకగా కొనసాగుతున్న ఆర్థిక వ్యవస్థ కుదేలైన దేశప్రజలు ఆర్థికసమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడక తప్పదు. ప్రజాస్వామ్యమే ప్రజలను ఆర్థికసమస్యల సుడిగుండంనుండి కాపాడలేనప్పుడు ప్రజలు ప్రత్యామ్నాయ పాలనావిధానం కోసం ఆలోచించవలసిన అవసర మేర్పడుతుందనే రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ●

# సమస్యల వలయంలో ఆదర్శ 'బడులు'!

అంకం నరేష్

ఆంగ్లమాధ్యమం, ఆధునిక వసతులు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, సృజనాత్మక పాఠ్యాంశాలు, వసతి గృహ సదుపాయం, నాణ్యమైన విద్య మొదలైన లక్ష్యాలతో ఏర్పడిన ఆదర్శపాఠశాలలు నేడు సమస్యలతో సతమతమవుతున్నాయి. 2012లో కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు నెంబర్ 254ద్వారా ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసింది. 2013-14 విద్యాసంవత్సరంలో తరగతులు ప్రారంభమైన నాటి నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు సమస్యలతో సహవాసం చేస్తున్నారు. దశాబ్దకాలంగా బదలీలు, పదోన్నతులు లేక వందల సంఖ్యలో బోధన సిబ్బందీ ఖాళీలతో నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారింది.మరోపక్క బాలబాలికలకు సరైన వసతి గృహ సదుపాయం లేక తమ చదువుల కోసం కాలినడకన ఆటోల్లో, బస్సుల్లో రాకపోకలు కొనసాగిస్తున్నారు. పేదవారికి కార్పొరేట్ తరహా విద్య అందించాలనే సంకల్పంతో ప్రారంభించిన ఆదర్శ పాఠశాలలు సమస్యల ఝురితో అధ్వాన్నంగా మారుతున్నాయి. 2013-14 విద్యాసంవత్సరం నుండి ప్రారంభమైన ఆదర్శపాఠశాల పలు దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 355 మోడల్ పాఠశాలల్లో 355 ప్రిన్సిపాల్ 4615 పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉపాధ్యాయులు 2130 ట్రెయిన్డ్ గ్రాడ్యుయేషన్ ఉపాధ్యాయులు నియమించబడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రస్తుతం 194ఆదర్శ పాఠశాలల పరిధిలో 3880 పోస్టులు ఉండగా ప్రస్తుతం 1053 బోధన సిబ్బంది పోస్టులు ఖాళీగాఉన్నాయి. ఆదర్శ పాఠశాలల్లో పూర్తి స్థాయి పోస్టులు భర్తీ చేయకపోవడంతో కొన్నేళ్లుగా హవర్లీబెస్ట్ టీచర్లతో పని చేయిస్తున్నారు. యేటా వేసవి రాగానే వారిని తీసివేయడం పాఠశాలలు పునఃప్రారంభం అయినప్పుడు రీ ఎంగేజ్ చేయడం ఆనవాయితీగా నడుస్తుంది. కానీ వారిని తగిన సమయంలో రెన్యువల్ చేయడంలో ప్రభుత్వనిర్లక్ష్యం వల్ల తరగతుల నిర్వహణకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఉన్న బోధన సిబ్బందిపై అదనపు భారం పడుతున్నది. ఉపాధ్యాయులకు దశాబ్దకాలంగా బదలీలు, పదోన్నతులు లేవు. నూతన జోనల్‌వ్యవస్థ ప్రకారం ఇంకా క్యాడర్ విభజన జరగలేదు. ఆదర్శ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు లేక మెడికల్ రీయింబర్స్‌మెంట్ సదుపాయం లేకపోవడం వల్ల పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు ఆస్పత్రుల పాలై లక్షల్లో వైద్యం చేయించుకుని అప్పుల పాలైనారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ తెలంగాణ ఇంక్రిమెంట్ సదుపాయం ఉన్న మోడల్ స్కూలు ఉపాధ్యాయులకు మాత్రం ఇవ్వడంలేదు. అలాగే ప్రతి నెలా చెల్లించే జీతం విద్యాశాఖ కమిషనర్ చెక్ ద్వారా ప్రిన్సిపాల్ అకౌంట్లో జమ చేస్తున్నారు. ఈ పద్ధతి వల్ల సకాలంలో జీతాలు అందడంలేదు. సర్వీస్‌లో ఉండి చనిపోయిన ఉపాధ్యాయుల స్థానంలో కారుణ్య నియామకాల ద్వారా నియమకాలు చేపట్టడం లేదు. గ్రూప్ ఇన్సూరెన్స్ లేదు. సిపిఎస్ సొమ్ముకు మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయడంలేదు.ఒక్కో ఆదర్శ పాఠశాలలో 800-1000 మంది విద్యార్థులు ఉండగా ఒకే ఒక్క ఫిజికల్ డైరెక్టరేట్ విధులు నిర్వహించడం కత్తిమీద సాముల తయారైంది. ఆదర్శపాఠశాల ఉపాధ్యాయుల నాణ్యమైన కోరి కల్ని రాష్ట్రప్రభుత్వం తీర్చేవిధంగా ప్రయత్నాలు ప్రారంభించాలి. అలాగే ఆదర్శపాఠశాలలో చదువుతున్న అందరు విద్యార్థులకు కాకుండా కనీసం అందరూ బాలికలకైనా వసతి గృహ సదుపాయం కల్పించాలి. శాశ్వత ఉపాధ్యాయుల నియామకం, మౌలిక వసతుల కల్పన జరిగినప్పుడే ఆదర్శపాఠశాలల్లో విద్యా ప్రమాణాల నాణ్యత పెరుగుతుంది. ●

# మద్యనిషేధ కమిటీ ప్రయోజనం?

డా.ముచ్చుకోట సురేష్‌బాబు

రాష్ట్రమంత్రి గుడివాడ అమర్‌నాథ్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మద్యనిషేధం మా మేనిఫెస్టోలో లేదు. ఉన్నదని ఎవరైనా నిరూపిస్తే ఎలాంటి చర్చకైనా రెడీ. మద్యనిషేధం లేనప్పుడు దానికి ఒక కమిటీ ఛైర్మన్, సిబ్బందికి ప్రతినెల లక్షలు ఖర్చు చేయడం ఎందుకుదండగ. కరోనా మొదటి దశలో తాగుబోతులను లైన్‌లో పెట్టడానికి ప్రభుత్వ టీచర్ల సేవలు వినియోగించుకున్నారు. మద్యనిషేధంపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం మద్యం అమ్మకాలద్వారా ఆదాయ వనరులను సమకూర్చుకుంటున్నది. ప్రభుత్వ వైన్ షాపులలోమద్యం ధరలను అమాంతం పెంచేయడంతో పొరుగురాష్ట్రాలనుండి అక్రమ మద్యం ఏరులైపారింది. దీనిని కట్టడి చేయడానికి నానాతంటాలు పడిన ప్రభుత్వం చివరికి ధరలను కొంతమేర తగ్గించకతప్పదు. పైపెచ్చు అనేకరకాల కొత్త రకంగా బ్రాండ్లను మార్కెట్‌లోకి విడుదల చేసి అప్పటివరకు ఉన్న బ్రాండ్లో దాదాపు 90శాతం బ్రాండ్లుఎత్తేసింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యపాన నిషేధం దిశగా అడుగులు పడినట్లు కనిపించినా ఆ తర్వాతికాలంలో మాత్రం ఆ దిశగా తీసుకుంటున్నచర్యలు మాత్రంశూన్యం అనేచెప్పాలి.వీరు పంపిణీ చేస్తున్న మద్యం తయారీకి పదిరూపాయలు అయితే ప్రభుత్వం రెండు వందలకు అమ్ముతున్నది.2019లో కొత్త ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్రంలో అప్పటికే ఉన్న 4,380 వైన్‌షాపులు ఉండగా వాటిని, 3,500కు తగ్గించడంతోపాటు వీటిని ప్రభుత్వమే నడిపేలాచర్యలు తీసుకున్నారు. ప్రతియేటా 20 శాతం వైన్ షాపులను తగ్గిస్తూ ఐదేళ్లకాలంలో పూర్తిగా వైన్‌షాపులు ఎత్తేస్తామని అప్పట్లోప్రభుత్వం ప్రకటించింది. మద్యం తాగాలంటే ప్రజలు భయపడే పరిస్థితులు కల్పిస్తామని,పెద్దపెద్ద మాల్స్, ఐదునక్షత్రాల హోటల్‌లో మాత్రమే మద్యం అందుబాటులో ఉండేలా చేస్తామని అక్కడ కూడా ధరలు భారీగా ఉండేలా చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.అధికారంలోకి రాగానే మూడు దశల్లో పూర్తి మద్యపాన నిషేధం చేస్తానని తన పాదయాత్ర సమయంలోనే సంచలన ప్రకటన చేశారుజగన్. తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం మోపుతామని, రెండోదశలో మద్యపానం వలన కలిగేనష్టాలను ప్రజలకు తెలియచేసే విధంగా ప్రభుత్వం తరపున క్యాంపైన్ నిర్వహిస్తామని, చివరి దశలో మద్యంరేట్లను విపరీతంగా పెంచుతామని, పేదల జీవితాల్లోకి మద్యం రాకుండా చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి అతిపెద్ద ఆదాయవనరైనప్పటికీ రిస్క్ తీసుకుని మద్యం రేట్లను పెంచుతామని చెబుతూ, మద్యం తయారు చేసినా, అమ్మినా ఏడేళ్ల శిక్ష విధించేలా చట్టసవరణ చేస్తామని అప్పట్లో స్పష్టం చేశారు. మూడు దశల్లో మద్యాన్ని నిషేధించేందుకు రిహాబిలిటేషన్ సెంటర్లుసహా అవసరమైన అన్ని చర్యలు చేపట్టడమే కాకుండా అందుకోసం కొత్త చట్టంతో పాటు ప్రత్యేక యంత్రాంగాన్ని సైతం ఏర్పాటు చేయబోతోంది జగన్ సర్కార్. మూడు దశల్లో మద్యపాన నిషేధ ప్రక్రియ కొనసాగిస్తూ 2024 నాటికి పూర్తిగానిషేధం విధిస్తామని,సంపూర్ణ మద్యనిషేధంఅమలు చేసిన తర్వాతే2024లో ఓట్లు అడిగేందుకు మళ్లీ మీవద్దకు వస్తానని జగన్ పలుమార్లు హామీలుచేశారు. మద్యపాన నిషేధ హామీని నవరత్నాల్లో కూడా చేర్చారు. అయితే మద్యపాన నిషేధం అమలు



చేసే అంశం ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారుతోంది. మద్యంపైన ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూరుతోంది. ఇక అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 1446 మద్యం షాపులు తగ్గించారు.43వేల బెల్టుషాపులు తొలగించారు. షాపుల పనివేళలు కుదించారు. షాపుల్లో తాగడానికి అవకాశం ఉన్న పర్మిట్ రూమ్‌లు రద్దుచేశారు.కానీ మద్యంఅమ్మకాలు మాత్రం తగ్గలేదు. పైగా గతం కంటే ఆదాయం పెరిగింది.మద్యంపైన షాక్‌కొట్టేలా ధరలు పెంచామని ప్రభుత్వం ఓపెన్‌గా చెబుతోంది.తమకు అధికారమిస్తే ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుచేస్తామని,ఫైవ్‌స్టార్ హోటళ్లలో తప్ప ఎక్కడా మద్యం దొరకనివ్వమని చెప్పింది.అయితే ఇప్పుడు మద్యం ద్వారా వచ్చే ఆదాయానికి బానిసయింది జగన్ ప్రభుత్వం. 2019-20లో ఎక్సైజ్ టాక్స్ రూపంలో ప్రభుత్వానికి 6,914 కోట్ల ఆదాయం వచ్చింది. ఆ తరువాత ఇబ్బడిముబ్బడిగా పెంచిన రేట్లతో 7,931కోట్ల ఆదాయం అంచనా వేయగా, ఏకంగా 11,535 కోట్ల ఆదాయం వచ్చింది.ఎక్సైజ్ టాక్స్‌తోపాటు మద్యం మీదవచ్చే వ్యాట్ ఆదాయం కూడా కలిపితే మద్యం వల్ల ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం దాదాపుగా 18వేల కోట్లు. ఇక కరోనా కారణంగా ఆర్థిక మందగమనం,అలాగే ఆర్థిక క్రమశిక్షణ లోపించడం కారణంగా అప్పులు దొరికే పరిస్థితిలేకపోవడంతో ఈ ఆదాయం మీదే ప్రభుత్వం ఆశలన్నీ పెట్టుకుంది. 2021-22 సంవత్సరం బడ్జెట్‌లో ఎక్సైజ్‌టాక్స్‌తో మాత్రమే 15వేల కోట్ల ఆదాయం అంచనావేసింది. వ్యాట్ ద్వారా ఇంకో ఐదువేల కోట్లు ఆదాయం వస్తాదని అనుకుంటే ఇరవైవేల కోట్ల ఆదాయం మద్యం ద్వారా సమకూరుతుందని ప్రభుత్వంఅంచనా. సహజంగా మద్యం నుండి వచ్చే ఆదాయం ఎప్పుడు అంచనాలకు మించే ఉంటుంది. అంటే ఈసారి మద్యం నుండి వచ్చే ఆదాయం బంపర్‌గాఉండబోతుంది. పైగా దీనిబట్టి అధికరాబడి కోసం ప్రభుత్వం త్వరలో మద్యం రేట్లు కూడా ఇతోధికంగా పెంచబోతుందని అర్థం అవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మద్యం దుకాణాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్వహిస్తున్నందున ఆ ప్రభావం అమ్మకాలపై పడింది. అయినా చివరకు ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. బేవరేజెస్ కార్పొరేషన్ బార్లకు సరఫరా చేసే మద్యంపై అదనపు రిటైల్ టాక్స్‌వసూలు చేస్తుండడంతో ప్రభుత్వానికి మరింత ఆదాయం వస్తోంది. ఇటీవల కాలంలో మద్యం అమ్మకాలు పెరగడానికి ప్రధాన కారణం ప్రభుత్వం ధరలు తగ్గించడమేనని తెలుస్తోంది. రాష్ట్రంలో మద్యం అక్రమ రవాణా పెరిగిపోవడం, ఇతర రాష్ట్రాల నుంచి సులువుగా మద్యాన్ని తెచ్చుకునే అవకాశం ఉండటంతో ఆ ప్రభావం క్రమంగా అమ్మకాలపై పడుతోంది.రాష్ట్రంలో మద్యం అమ్మకాల సరళిలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నా, ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న మద్యపాన నిషేధంపై ఎలాంటి ప్రభావం చూపలేదు. షాపులు తగ్గించి, రేట్లు పెంచినా మద్యపాన నిషేధం దిశగా ఆశించిన ఫలితాలు కనిపించలేదని ఎక్సైజ్ విభాగం అధికారులు అభిప్రాయపడుతున్నారు. మద్యం అమ్మకాలు పూర్తిగా నిలిపేస్తే తప్ప ప్రభుత్వ లక్ష్యం నెరవేరే అవకాశం లేదు. ఇప్పటికే ఆర్థికంగా దివాలా తీసిన ప్రభుత్వం మద్యం, పెట్రోలు, డీజిల్ అమ్మకాలపై కొంత నష్టనివారణ చేసుకుంటున్నది. ప్రభుత్వ ఎలాగూ నిషేధించదు కనుక మద్యపాన విమోచన ప్రచార కమిటీని రద్దు చేస్తే ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉంటుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అల్‌కాయిదా తదుపరి చీఫ్‌గా సైఫ్ అల్ ఆదెల్?

**వాషింగ్టన్,ఆగస్టు 2:** అల్‌ఖైదా ఉగ్రవాదసంస్థ అధినేత అయ్‌మన్ అల్‌జవహిరిని డ్రోన్ల సాయంతో అమెరికా అంతంచేసిన తర్వాత ఇపుడు ఆల్‌ఖైదా తదుపరి చీఫ్ ఎవరన్నది కసరత్తులుచేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వేలాదిమంది అమాయకుల ప్రాణాలుతీసిన ఉగ్రవాదసంస్థ బాధ్యతలను అప్పగించేందుకు నలుగురు సీనియర్లపేర్లుపరిశీలనలో ఉన్నాయి. అయితే జవహిరి వారసుని ఎంపిక ఎలా జరుగుతుందనేది ఇప్పటికీ తెలియరాలేదు. బిన్‌లాడెన్‌ను 2011లో అమెరికాసైన్యం హతమార్చినతర్వాత ఆల్‌ఖైదా బాధ్యతలను జవహరి స్వీకరించాడు. తాజాగా ఆతడనిఇ కూడా సిఐఎ మట్టుబెట్టడంతో కొత్తవారసుడి ఎంపికసాగుతోంది. అల్‌ఖైదా ఇన్‌ది ఇస్లామిక్ మఘ్రెబ్‌కు చెందిన సైఫ్ అల్ అదెల్, అబ్దుల్ రహమాన్ అల్‌మఘ్రెబి, యాజిద్ మెబ్రాక్, ల్‌షబాబా ఉగ్రసంస్థకు చెందిన అహ్మద్ దిరియేలపేర్లు రేసులో ఉన్నాయి. అయితే ఆల్‌జవహరి వారసునిగా సైఫ్ అల్ అదెల్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈజిప్టు ఆర్మీ మాజీ అధికారి అయిన అదెల్ అల్‌ఖైదా వ్యవస్థాపక సభ్యులుల్లో ఒకరు. 1980వ దశకంలో మక్తబ్ అల్‌ఖిదిమత్ అనే ఉగ్రవాదసంస్థలోచేరి తర్వాత లాడెన్, జవహరిలను కలిసాడు. తర్వాత తన అనుచరులతో ఈజిప్టియన్ ఇస్లామిక్ జీహాద్‌లోచేరాడు. 80వ దశకలో అఫ్ఘనిస్థాన్‌లోనిరష్యాసైన్యాలతోపోరాటంచేసాడు. బిన్ లాడెన్‌కు సెక్యూరిటీ చీఫ్‌గా వ్యవహరించిన అదేల్‌ను 2001నుంచి ఎఫ్‌బిఐ మోస్ట్‌వాంటెడ్ జాబితాలో ఉంచింది. ఆతని ఆచూకీ చెప్పినవారికి పది మిలియన్‌డాలర్ల నజరానాకూడా ఇచ్చింది. అమెరికా పైరుల హత్యలు ఆస్తులు ధ్వంసంచేయడానికి దేశ జాతీయ రక్షణ సంస్థలనునాశనం చేయడానికి అదెల్‌కుట్రపన్నినట్లు ఎఫ్‌బిఐ వెల్లడించింది. ఇక సైఫ్ ఆదెల్‌కోసం అమెరికా దళాలు 1993నుంచి గాలిస్తున్నాయి. సోమాలియాలోని మొగదిషులోజరిగిన బ్లాక్‌హాక్‌డౌన్ సంఘటనలో 18 మంది అమెరికన్ల హత్యలో ఆదెల్ ఉన్నట్లు ఎఫ్‌బిఐ గుర్తించింది.

లాడెన్‌చనిపోయినతర్వాత అల్‌ఖైదాకు ముఖ్యవ్యూహకర్తగా అదెల్ ఎదిగాడు. మొగదిషు సంఘటన తర్వాతనుంచి ఆతడు ఇరాన్‌లో ఉన్నందున ఆల్‌ఖైదా చీఫ్‌గా నియమించడం కష్టం అవుతుందని మిడిల్ ఈస్ట్ ఇన్‌స్టిట్యూట్ చెపుతోంది. ఇటీవలే మూడు అల్‌ఖైదా అనుబంధ సంస్థలు సైఫ్ ఆదెల్ సూచనలతో పుట్టుకువచ్చాయి.



# మనీలాండరింగ్ కేసులో సోనియా, రాహుల్‌పై ప్రశ్నల వర్షం



## నేషనల్ హెరాల్డ్ కార్యాలయంపై ఇడి దాడులు

**న్యూఢిల్లీ, ఆగస్టు2:** మనీలాండరింగ్ కేసులో భాగంగా మంగళవారం నేషనల్ హెరాల్డ్ కార్యాలయంపై ఇడి దాడులు నిర్వహించింది. ఢిల్లీలోని వార్తా సంస్థ కేంద్ర కార్యాలయంతో సహా 12 ప్రదేశాల్లో ఈ సోదాలు జరుగుతున్నాయి. ఈ తనిఖీల అనంతరం ఆస్తులను అటాచ్ చేయనున్నట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీనికి ఇడి ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఆ విచారణ జరిగిన కొద్ది రోజుల తర్వాత ఈ దాడులు జరగడం గమనార్హం. ఇటీవల మూడు రోజులు 12 గంటలపాటు దర్యాప్తు సంస్థ సోనియాను ప్రశ్నించింది. ఆ సమయంలో 100 ప్రశ్నలు సంధించింది. అంతకు ముందు సోనియా తనయుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా ఇడి ప్రశ్నల వర్షం కురిపించింది. అయిదు రోజులు 150 ప్రశ్నలు వేసి, విచారించింది. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతీయుల వాణిని వినిపించేందుకు 1938లో అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రారంభించారు. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో పత్రిక నిర్వహణ కొనసాగింది. ప్రస్తుతం యంగ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో 2016లో ఈ వార్తా సంస్థ సేవలు పునః ప్రారంభమయ్యాయి. కాగా ప్రస్తుత దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి పలు సమస్యలపై ఎదురవుతున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక ప్రభుత్వం ఈ చర్యలకు పాల్పడుతోందని విమర్శించింది. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రశ్నలు అడిగేవారి నోరుమూయించే ప్రయత్నాలు చేస్తోందని మండిపడింది. ఈ వేధింపులు తమ పార్టీ నేతలకు మాత్రమే పరిమితం కాలేదని, ఈ బెదిరింపులకు తామెన్నడూ తలవంచమని కాంగ్రెస్ ప్రతినిధి సయ్యద్ నసీర్ హుసేన్ స్పష్టం చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు13,734, మృతులు 34

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,40,50,009

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 13,734 కేసులు నమోదయ్యాయి. 34 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,40,50,009కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,33,65, 890మంది కోలుకోగా 1,39,792మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,430కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.49 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.20శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,48,285కి చేరగా,78,87,372 మంది వరకు కోలుకున్నారు.1,48,105మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,22,411కి చేరింది.అందులో 66, 38,044మంది కోలుకున్నారు. 70, 481మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,08,650కి చేరింది.అందులో 39,57,643మంది కోలు కున్నారు. 40,148మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య35, 45,605కి చేరింది. అందులో 34,95, 345 మంది కోలుకున్నారు. 38,032మంది మర ణించారు.

## రేషన్ పంపిణీలో జరిగే నష్టానికి పరిహారం చెల్లించాలి



### ఢిల్లీలో ధర్నాకు దిగిన ప్రధాని సోదరుడు

**న్యూ ఢిల్లీ, ఆగస్టు 2:** రేషన్ దుకాణాలకు రవాణా అయ్యే బియ్యం, గోధుమలు, వంటనూనె, పప్పులు తదితరాలకు జరిగే నష్టానికి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు దిగారు. ఆల్ ఇండియా రేషన్ దుకాణాల డీలర్ల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడైన ప్రహ్లాద్ మోడి ఫెడరేషన్ సభ్యులతో కలసి జంతర్‌మంతర్ వద్ద బ్యానర్లు కట్టి నినాదాలు చేస్తూ నిరసనలో పాల్గొన్నారు. ఎఐఎఫ్‌పిఎస్‌డిఎఫ్ జాతీయ కార్యదర్శి బిశ్వంబర్ బసు మాట్లాడుతూ తొమ్మిది డిమాండ్లతో మెమోరాండంను ప్రధాన మంత్రికి ఇచ్చేందుకు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కూడా కలుస్తామన్నారు. బియ్యం, గోధుమలు, చక్కెరతో పాటు వంటనూనెలు, పప్పులు రేషన్ షాపులకు జరిగే పంపిణీలో అయ్యే నష్టానికి ప్రభుత్వం డీలర్లకు పరిహారం చెల్లించాలన్నారు. పశ్చిమ బెంగాల్‌లో మాదిరిగా ఉచిత పంపిణీ విధానాన్ని దేశమంతా అమలు చేయాలని కోరుతున్నట్లు విశ్వంబర్ బసు పేర్కొన్నారు. ఆహార వస్తువుల పంపిణీలో జరిగే నష్టానికి పరిహారం చెల్లించేలా సరైన విధానాన్ని తక్షణమే దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు జమ్మూకాశ్మీర్ కూడా అమలు చేయాలని ఫెడరేషన్ సభ్యులు అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా వినియోగదారులకు వంటనూనెలు, పప్పులు, ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ దుకాణదారులు బియ్యం, గోధుమలు ఏజెంట్ల నుండి సేకరించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మా డిమాండ్లను పార్లమెంటులో టిఎంసి ఎంపి సౌగత్‌రాయ్ ఇదివరకే ప్రస్తావించారని బసు స్పష్టం చేశారు.

# అల్‌జవహారిని అంతమొందించాం

## అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటన

**వాషింగ్టన్,ఆగస్టు 2:** అల్‌ఖైదా చీఫ్ అల్‌జవహారినీ హతమార్చినట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అధికారికంగా వెల్లడించారు. ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లోజరిపిన డ్రోన్ దాడిలో జవహరిని అంతమొందించినట్లు ఆయన తెలిపారు. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం బైడెన్ శ్వేతసౌధం నుంచి ప్రత్యేక ఒదేశం ఇచ్చి ఆపరేషన్ వివరాలు తెలిపారు. 9/11 మృతుల కుటుంబాలకు న్యాయంజరిగిందని బైడెనన తెలిపారు. చఅమెరికా ప్రజలకు హాని కలిగిస్తే ఎక్కడ దాక్కున్నా మట్టుబెడతామని హెచ్చరించారు. ఆతడు ఇంకెప్పటికీ ఆఫ్ఘనిస్థాన్ ఉగ్రవాదులకు సురక్షిత స్వర్గధామంగా మార్చలేడు. ఎందుకంటే ఆతడు హతమయ్యాడు. ఉగ్రవాదనేతను మట్టుబెట్టామని, ఉగ్ర వాదులెవరూ మిగలకుండా మేం తీవ్రకృషి చేస్తామని, 9/11 దాడిలోప్రాణాలు కోల్పోయిన మూడువేలమంది కుటుంబాలబాధకు ఆవేదనకు జవహరి మరణం ఒక ముగింపు అని ఆయన అన్నారు. వారికి న్యాయంజరిగిందనే బైడెన్ టెలివిజన్ ప్రసంగంలో తెలిపారు. కాగా ఈ ఆపరేషన్‌కు బైడెన్ గతనెల 25వ తేదీ ఆమోదం తెలిపారు. ఆఫ్ఘన్ కాలమానంప్రకారం ఆదివారం ఉదయం విజయవంతంగాచేపట్టారు. జవహరి కాబూల్‌లోని తన నివాసంలోని బాల్కనీలో ఉండగా రెండు హెల్‌ఫైర్ క్షిపణులు ఆతడిని లక్ష్యంగాచేసుకున్నాయి.

కేవలం జవహరీ మాత్రమే ఈ ఆపరేషన్‌లో మట్టుబెట్టేవిధంగా ప్లాన్‌చేసారు. భవనంలోని ఒక అంతస్తు మాత్రమే ధ్వంసం అయింది. మిగతా భవనం చెక్కుచెదరలేదు. జవహరి కుటుంబసభ్యులకు కూడా ఎలాంటి హాని జరగలేదని సిఐఎ అధికారులు తెలిపారు. ఆపరేషన్ సమయంలో జవహరి భార్య, కుమార్తెలు, మనవళ్లు అందరూ అదేభవనంలో ఉన్నారు.



## పాకిస్థాన్ హెలికాప్టర్ ప్రమాదంలో ఆరుగురు మిలటరీ అధికారులు మృతి

**ఇస్లామాబాద్,ఆగస్టు 2:** పాకిస్తాన్ ఆర్మీకి చెందిన ఉన్నతాధికారి ఆర్మీజనరల్‌మరో ఐదుగురు సీనియర్ మిలిటరీ అధికారులు హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. బెలూచిస్తాన ప్రావిన్స్‌లోని వరద పీడితప్రాంతాల్లో పునరావాస చర్యలను పరిశీలించేందుకు వెళ్లిన వీరి హెలికాప్టర్ కుప్పకూలడంతో అక్కడికక్కడే చనిపోయారు. కమాండర్ 12 కార్ప్స్ లెఫ్టినెంట్‌జ నరల్ సర్ఫరాజ్ ఆలీ ఈ పునరావాస చర్యలను పర్యవేక్షిస్తున్నారు. లాస్బేలావద్ద మూసాగౌత్‌ప్రాంతంలో హెలికాప్టర్ శకలాలు కనిపించాయి. హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఆరుగరు అధికారులు, సైనికులు లెఫ్టినెంట్ జనరల్ సర్ఫరాజ్ ఆలీలు చనిపోయారని మేజర్ జనరల్ బాబర్ ఇఫ్తికర్ తెలిపారు. వాతావరణం సక్రమంగా లేకపోవడంవల్లనే ఈప్రమాదం జరిగిందని పాకిస్థాన్ ఆర్మీ ఏవియేషన్ హెలికాప్టర్లను వరద పునరావాస కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. బెలూచిస్తాన్‌లోని లాస్ బేలాలో ఉన్న తరుణంలోనే హెలికాప్టర్‌కు ఎటిసితో సంబంధాలు తెగిపోయాయి. సర్ఫరాజ్ ఆలీతోపాటే మేజర్ సయ్యద్, మేజర్ తల్హా పైలట్ కోపైలట్‌లుగా ఉన్నారు. ఇక కోస్ట్‌గార్డ్‌జనరల్ బ్రిగేడియర్ అమ్జద్, ఇంజనీం బ్రిగేడియర్ ఖాలిద్ చీఫ్‌నాయక్ ముదాస్సిరలున్నారు. సాయంత్రంహెలికాప్టర్ బయలుదేరిందని, కరాచిలో లాండింగ్ కావాలిస ఉండగా ఎటిసితో సంబంధాలు తెగిపోయాయని మిలిటరీ అధికారులు తెలిపారు. బెలూచిస్థాన్ ప్రావిన్స్‌లో భారీ వర్షాలు వరదలు సంభవించి కల్లోలం సృష్టిస్తున్నాయి. మొత్తం 478 మంది చనిపోయినట్లు తేలింది. ఆర్మీ, ఇతర అధికార యంత్రాంగాలు ఇపుడు అక్కడ పునరావాస చర్యల్లో నిమగ్నం అయి ఉన్నాయి.



### టేకాఫ్‌కు ముందు.. విమానం కిందకు దూసుకొచ్చిన కారు !

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగోకు చెందిన ఓ విమానానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఇండిగో విమానం టేకాఫ్ అయ్యేందుకు సిద్ధమవుతుండగా, మరో విమానయాన సంస్థ గో ఫస్ట్‌కు చెందిన కారు ఒకటి దాని కిందకు దూసుకొచ్చింది. విమానం చక్రాన్ని ఢీకొట్టే ప్రమాదం కొద్దిలో తప్పింది. మంగళవారం ఉదయం ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని టెర్మినల్ 2 స్టాండ్ నంబర్ 201 వద్ద ఈ ఘటన చోటు చేసుకంది. ఈ స్టాండ్ వద్ద ఢిల్లీ నుంచి పాట్నా వెళ్లుందుకు ఇండిగో విమానం సిద్ధంగా ఉంది. మరికొద్ది నిమిషాల్లో టేకాఫ్ ఉండగా, గో ఫస్ట్‌కు చెందిన ఓ మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు విమానం ముందు భాగం కిందకు దూసుకొచ్చింది. అప్రమత్తమైన కారు డ్రైవర్ వెంటనే ఆపడంతో విమానం వైరల్‌గా మారాయి.

దీంతో ఎయిర్‌పోర్టు అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని కారు డ్రైవర్ మద్యం సేవించాడా లేదా అని తెలుసుకునేందుకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ పరీక్షల్లో అతడిని నెగెటివ్‌గా తేలినట్లు అధికారులు తెలిపారు. ఘటనై డిజిసిఎ దర్యాప్తునకు ఆదేశించింది. కాగా ఈ ప్రమాదంపై అటు ఇండిగో గానీ, ఇటు గో ఫస్ట్ సంస్థ గానీ స్పందించలేదు.

# ఒక్కరోజులోనే 4.30 లక్షల కేసులు నమోదు

**జెనీవా,ఆగస్టు 2:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి మళ్లీ పెరిగింది. రోజురోజుకూ లక్షల్లోనే కేసులునమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో ప్రపంచ వ్యాప్తంగా 4.30 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 74,833 మందికి కరోనాసోకుతుంటే 824 మంది చ ని పో తు న్నా రు. ప్రపంచదేశాల్లో బుధవారం నాటికి 58.33 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 64.22 లక్షలమంది చనిపోయారు. మరో 42,120 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 55.38 కోట్లకుపైగా నమోదు కాగా మరో 2.30 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.58 కోట్లమంఇకి కరోనాసోకి 18.78 లక్షలమంది చనిపోయారు. మరో 8007 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 77.33 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.06 కోట్లమందికి కరోనాసోకి 15.05 లక్షలమంది చనిపోయారు. మరో 9833 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.34 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 56.68 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.23 కోట్లమందికి కరోనాసోకింది. వారిలో 13.16 లక్షలమంది చనిపోయారు.మరో 10,554 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 5.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.36 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్ల కుపైగా కరోనా కేసులు న మో దు కాగా వా రిలో 2,56, 890 మంది చని పోయారు. రికవరీలు 1.17 కోట్లకు పైగా ఉన్నాయి. మరో 5.63 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.05 కోట్లమందిక ఇకరోనాసోకి వారిలో 14.49 లక్షలమంది చనిపోయారు. మరో 12,256 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. రికవరీలు 16.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 70.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.14 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 16,950 మంది చనిపోయారు. రికవరీలు 1. 09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5, 01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతూనే ఉన్నారు.

**ప్రపంచంలో 58.33 కోట్లమందికి వైరస్**
**64.22 లక్షల మంది మృతి**

## త్వరలో మంకీపాక్స్ వ్యాక్సిన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశవ్యాప్తంగా మంకీపాక్స్ వైరస్ కేసులు పెరుగుతున్నాయి. వాటితో పాటే భయాలూ పెరుగుతున్నాయి. కేరళలో ప్రారంభమైన ఈ మంకీపాక్స్ కేసులు ఇతర రాష్ట్రాలకూ వ్యాపిస్తున్న నేపథ్యంలో మంకీపాక్స్ వ్యాక్సిన్ కోసం జనం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే వ్యాక్సిన్ కారణంగానే కరోనా వ్యాప్తి తగ్గిందని భావిస్తున్న జనం, ఇప్పుడు మంకీపాక్స్‌కు కూడా వ్యాక్సిన్ తీసుకుందామనే భావనలో ఉన్నారు. అలాంటి వారి కోసం మంగళవారం కేంద్రం క్లారిటీ ఇచ్చింది. మంకీపాక్స్‌పై అవగాహన కల్పించేందుకు తీసుకున్న చర్యలపై రాజ్యసభలో ఎంపీలు మంగళవారం కేంద్రాన్ని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఆరోగ్యమంత్రి మన్ సుఖ్ మాండవీయ, కేంద్ర ప్రభుత్వం మంకీపాక్స్‌పై ఇప్పటికే టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందని, వాధిపై అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పని చేస్తున్నందున ప్రజలు భయాందోళనలకు గురికావద్దని ఆయన కోరారు. మంకీపాక్స్ వ్యాధికి సంబంధించిన వ్యాక్సిన్‌ల గురించి సభ్యులు అడిగిన ప్రశ్నపైనా మంత్రి మాండవీయ స్పందించారు. మంకీపాక్స్ వ్యాధికి సరైన టీకాను కనుగొనడానికి ఇంకా అధ్యయనాలు జరుగుతున్నాయని ఆరోగ్య మంత్రి చెప్పారు. వ్యాధి సోకిన వారితో సన్నిహిత సంబంధంలో ఉన్న వ్యక్తులను మాత్రమే కాంటాక్ట్ ట్రేసింగ్, టీకాలు వేయడం అవసమరని ఆయన వెల్లడించారు. అలాగే ఈ వ్యాధికి దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ అవసరం లేదన్నారు. మన శాస్త్రవేత్తలు మంకీపాక్స్ వైరస్‌ను వేరు చేశారని ఆయన వెల్లడించారు. వారు భారతదేశంలోనే వ్యాక్సిన్‌ను కూడా అభివృద్ధి చేస్తారని తాను కచ్చితంగా అనుకుంటున్నానని కేంద్ర మంత్రి మన్ సుఖ్ మాండవీయ స్పష్టం చేశారు.

# ఒప్పో, షావోమి,వివో కంపెనీలకు నోటీసులు

### పన్ను, సుంకాల ఎగవేతలపై కఠిన చర్యలు

### పార్లమెంటులో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** చైనా మొబైల్‌తయారీ సంస్థలు పన్ను ఎగవేతలకు సంబంధించి మూడు చైనా కంపెనీలకు నోటీసులు జారీచేసినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాజ్యసభలో ప్రకటించారు. అనుబంధ ప్రశ్నోతరాల సమయంలో ఆమె మాట్లాడుతూ ఒప్పొ, వివోఇండియా, షావోమి కంపెనీలకు ఈనోటీసులు జారీచేసామన్నారు. డిఆర్ఐ ఇందుకు సంబంధించి ఒప్పొ కంపెనీ 4389 కోట్ల రూపాయలు కస్టమ్స్ సుంకం చెల్లించాలని నోటీసు ఇచ్చిందన్నారు. కంపెనీ సుంకాల ఎగవేత 2981 కోట్లవరకూ ఉందని వెల్లడించారు. అలాగే ఉత్పత్తుల విలువలు తక్కువ కట్టడంద్వారా సుంకాలను మరింత తగ్గించి చెల్లించినట్లు తేలింది. ఈ విధంగా మొత్తం 1408 కోట్లను ఎగవేసినట్లు తేలింది. కంపెనీలు స్వచ్ఛందంగా 450 కోట్లు డిపాజిట్‌చేసేందుకు ముందుకువచ్చాయని, డిపాజిట్‌చేసారని నిర్మలా తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరో 18 కంపెనీలపై అయితే 4389 కోట్లు డిమాండ్ ఉందని తెలిపారు. షావోమి కూడా అసెంబ్లింగ్ ఎంఐ ఫోన్ల డీల్స్‌లో అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించామని, తద్వారా సుంకాలను ఎగవేస్తున్నారని వివరించారు. మూడు షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు తెలిపారు. వారు సుంకం బకాయి 653 కోట్లవరకూ ఉందని, మూడు షోకాజ్‌నోటీసులకుగాను వారు ఇప్పటివరకూ కేవలం 46 లక్షలు మాత్రమే డిపాజిట్‌చేసినట్లు తెలిపారు. ఇక మూడో కంపెనీ వివో ఇండియాకు 2217 కోట్లు చెల్లించాలని నోటీసు ఇచ్చామని, వారు ఇప్పఇవరకూ 60 కోట్లుమాత్రమే స్వచ్ఛందంగా దృష్టిసారించిందని, వివోగ్రూప్ అధీనంలోనే ఈకంపెనీలున్నట్లు తెలిపారు. వారుకూడా 62 కోట్లరూపాయలు డిపాజిట్‌చేసారని, అయితే మాతృకంపెనీ భారత్ బయట ఉన్నదని, మొత్తం 1.25 లక్షలకోట్ల అమ్మకాలుచేసినట్లు గుర్తించామన్నారు. మొత్తం 1.25 లక్షలకోట్ల విక్రయాల్లో వివో ఈ 18 కంపెనీల ద్వారానే భారీ మొత్తాలను తరలించిందని, వివో ఇండియాకు వచ్చిన మొత్తం రాబడులను తరలించినట్లు గుర్తించామన్నారు. అయితే కంపెనీ మాత్రం 0,62 లక్షలకోట్లు మాతృకంపెనీకి తరలించినట్లు కూడా దర్యాప్తులో తేలిందని వాటిపైనా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

## ముంబయి ప్రజలకు గవర్నర్ కోశ్యారి క్షమాపణలు

**ముంబయి, ఆగస్టు 2:** దేశ ఆర్థిక రాజధాని ముంబయి ఆర్థికస్థితిని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేసి వివాదాలకు తెరలేపిన మహారాష్ట్ర గవర్నర్ నేడు క్షమాపణలు చెప్పారు. రాష్ట్ర ప్రజలు తనను క్షమించాలని కోరుతూ ట్విటర్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. గుజరాతీలు, రాజస్థానీలు మహారాష్ట్ర నుంచి మరీ ముఖ్యంగా ముంబయి, ఠాణెను విడిచివెళ్లిపోతే ఈ రాష్ట్రంలో డబ్బేం మిగలదు. ముంబయి దేశ వాణిజ్య రాజధానిగా ఉండే అర్హత కోల్పోతుంది అని అన్నారు. కాగా, గవర్నర్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. పలు పార్టీలు ఆయన వ్యాఖ్యలను ఖండించాయి. దీనిపై ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే తీవ్రంగా స్పందించారు. గవర్నర్ హిందువుల మధ్య విభజన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆయన వ్యాఖ్యలు మరాఠీ ప్రజలను అవమానించడం కిందికే వస్తాయి. ఆయన్ను ఇంటికి వెళ్లగొట్టాలా అన్న అంశంపై ప్రభుత్వం నిర్ణయించుకునే సమయం వచ్చింది. కోశ్యారీ కూర్చొన్న స్థానాన్ని గౌరవించడం కోసం ఇంకెంత కాలం మౌనంగా ఉండాలో తెలియడం లేదు. ఈ వ్యాఖ్యలపై ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలి అంటూ ఉద్ధవ్ తీవ్రంగా స్పందించారు. కష్టపడి పనిచేసే మహారాష్ట్ర ప్రజలను గవర్నర్ అవమానించారంటూ శివసేన నేత సంజయ్‌రౌత్ విమర్శించారు. ఈ అంశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ స్పందిస్తూ అవి గవర్నర్ వ్యక్తిగత వ్యాఖ్యలు అని, వాటికి తాను మద్దతివ్వబోనని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే కోశ్యారీ దిద్దుబాటు చర్యలు చేపట్టారు. మహారాష్ట్ర ప్రజలు పెద్దమనసు చేసుకుని నన్ను క్షమిస్తారని ఆశిస్తున్నా అంటూ ప్రకటన విడుదల చేశారు. కొంతమందిని ఉద్దేశించి మాట్లాడుతున్న క్రమంలో తాను తప్పుగా మాట్లాడి ఉండవచ్చని పేర్కొన్నారు. మరాఠా ప్రజలను కించపరిచే ఉద్దేశం తనకు లేదని, తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని గతంలోనే గవర్నర్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

## తమిళ చిత్ర పరిశ్రమలో ఐటి దాడుల కలకలం

**చెన్నై, ఆగస్టు 2:** తమిళ సినిమా పరిశ్రమలో మంగళవారం ఐటి దాడులు కలకలం సృష్టిం చాయి. పలువురు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు పన్ను ఎగవేతలకు పాల్పడ్డారనే ఆరోపణల నేప థ్యంలో ఆదాయ పన్ను శాఖ సోదాలు చేపట్టింది. చెన్నై మధురైలోని 40కి పైగా ప్రదేశాల్లో ఈ తనిఖీలు కొనసాగుతున్నట్లు సంబంధిత అధి కారులు వెల్లడించారు. మంగళవారం ఉదయం ఆరు గంటల నుంచి ఈ సోదాలు ప్రారంభ మయ్యాయి. కలైపులి థాను, ఎస్ఆర్ ప్రభు, అన్బు చెళియాన్, జ్ఞానవేల్ రాజా సహా పలు పది నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్ల ఆస్తులపై దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. చెళియాన్ నివాసం, ఆయనకు చెందిన గోపురం సినిమా కార్యాలయంపై కూడా దాడులు సాగుతున్నాయి. ఆయనపై ఈ దాడులు జరగడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇదివరకు 2020 ఫిబ్రవరిలో చెన్నైలోని అన్బు చెగియాన్‌కు చెందిన నివాసంలో ఐటిదాడులు జరిగాయి.

## భారత్ వాయుసేన కార్యకలాపాలపై చైనా అభ్యంతరం

**చైనా, ఆగస్టు 2:** భారత వాయుసేన వాస్తవాధీన రేఖ వద్ద నిర్వహిస్తోన్న కార్యకలాపాలపై చైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ముఖ్యంగా తూర్పు సెక్టార్ విషయంలో చైనా అభ్యంతరం చెబుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వాస్తవాధీన రేఖ వద్ద దళాలు, నిర్మాత సామగ్రిని తరలించడానికి భారత్ హెలికాప్టర్లను వినియోగిస్తోంది. గత కొద్ది వారాలుగా భారత్ వైపు భూభాగంలో డ్రోన్ ఆపరేషన్లు కూడా నిర్వహిస్తోంది. వీటిపై స్థానిక కమాండర్లతో చైనా అధికారులు మాట్లాడినట్లు సమాచారం. ఇటీవల జూన్‌లో చైనాకు చెందిన ఓ యుద్ధ విమానం వాస్తవాధీన రేఖ సమీపంలో ఎగిరింది. ఈ నేపథ్యంలో దీనిపై 16వ విడత చర్చల్లో మాట్లాడుకొన్నారు. ఇటువంటి కార్యకలాపాలు నిర్వహించే సమయంలో ఇరు పక్షాలు పరస్పరం సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలని నిర్ణయించారు. గతంలో చైనా చొరబాట్లను పరిశీలిస్తే అత్యధికంగా ఈ సీజన్‌లో చేసినవే ఉంటాయి. గతేడాది చూస్తే సెప్టెంబర్-అక్టోబర్ మధ్య భారత దళాలు ఒక సారి చైనా చొరబాట్లను అడ్డుకొన్నాయి. ఈ ఘటన అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో చోటు చేసుకొంది.



# యాదాద్రీశుడి సేవలో కేంద్రమంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, ఆగస్టు 2, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ్మాస్వామి వారిని మంగళవారం కేంద్రమంత్రులు గజేంద్రసింగ్‌షెకావత్, కిషన్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, ఇతర బిజెపి ఎంపిలు, ఎమ్మెల్యేలు నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహ్మాచార్యులు, ఇతర అర్చకస్వాములు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రధానాలయంలో విశేష పూజలు, అష్టోత్తర, సువర్ణపుష్పార్చన పూజలు చేసి స్వయంభువుల దర్శనాలు చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అద్దాల మండపం వద్ద ప్రధానార్చకులు వేద ఆశీర్వచనం చేసి శేషవస్త్రాలు, అభిషేక లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపిలు ధర్మపురి అరవింద్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, రాజాసింగ్, వివేక్ వెంకటస్వామి, జితేందర్‌రెడ్డి, సుధాకర్, వంగాల స్వామిగౌడ్, పివి శ్యాంసుందర్, దాసరి మల్లేశం, రాఘవుల నరేందర్, జిట్ట బాలకృష్ణారెడ్డి, కాచం వేంకటేశ్వర్లు, గూడూరు నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పాశం భాస్కర్, బెలిదె అశోక్, సత్యం, రచ్చ శ్రీనివాసులు, శ్యాం, లెంకలపల్లి శ్రీనివాసుగుప్త, జాన్సీ నంగునూరి బాలరాజు, మాజీ మంత్రులు, ప్రతినిధులు ఉన్నారు.

**గోల్కొండ ఖకిల్లాపై జండా ఎగరేసి తీరుతాం:**

**కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్**

**అట్టహాసంగా మూడో విడత ప్రజా సంగ్రామయాత్ర ప్రారంభం**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ పాదయాత్రలు చేస్తుంటే సిఎం కెసిఆర్‌కు వెన్నులో వణుకు పుడుతుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అర్థం చేసుకున్న కెసిఆర్ మోదీపై, కేంద్ర ప్రభుత్వంపై నోరు పారేసుకుంటున్నాడని, గోల్కొండ కోటపై బిజెపి ప్రభుత్వం జండా ఎగురవేయడం ఖాయమని కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్టలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మూడో విడత పాదయాత్ర ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు పాల్గొని మాట్లాడారు.

కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి జంగ్ సైరన్ మొదలు పెట్టిందని, జాతీయ హోదా కల్పించాలంటున్న కాళేశ్వరం నీట మునిగిందని, కల్వకుంట్ల కుటుంబానికి కాళేశ్వరం ఎటిఎంగా మారిందని ఆరోపించారు. ప్రజాస్వామ్య తెలంగాణ కోసం పోరాటం చేయగా కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందని తెలంగాణను దోచుకుంటున్నారన్నారు. మరోమారు తెలంగాణ ఉద్యమం తరహాలో ప్రజా ఉద్యమం తప్పదని నియంత కెసిఆర్ పాలన అంతమొందించాలని పిలుపునిచ్చారు. దళితుల నుండి రామ్‌నాథ్‌కోవిద్, గిరిజనుల నుండి ద్రౌపదిముర్ములను రాష్ట్రపతిగా నియమించిన ఘనత మోడీకే చెల్లించదన్నారు. సబ్‌కా వికాస్ మాటల్లోనే కాకుండా చేతల్లో బిజెపి చూపిస్తూ ముందుకెళుతుందన్నారు. ప్రస్తుత కెసిఆర్ గద్దె దిగిపోతేనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు వచ్చే బిజెపి ప్రభుత్వం తీర్చి అందరి సంతోషం కోరుకోనుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామయాత్రలు చేయడం అభినందనీయమన్నారు.

ఉపన్యాసం హిందీలో చేయగా మొదట తెలుగులో మాట్లాడి అందరికీ సంతోషాన్ని కలిగించారు. సభకు విచ్చేసిన అందరికీ నమస్కారమని యాదద్రి స్వామి వారి సన్నిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందని షెకావత్ తెలుగులో మాట్లాడారు. అంతకుముందు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబ పాలనను పాతరేసేందుకు ప్రజలు చరమ గీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని ఫాంహౌజ్, ప్రగతి భవన్‌కే పరిమితమైన ముఖ్యమంత్రికి ప్రజల ముందుకు వచ్చే ముఖం లేదన్నారు. రైతులపాలిట శాపంగా మారిన కెసిఆర్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులోరాజకీయం చేసి, గ్రామపంచాయితీల నిధులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు.

ఎంపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అశాంతి, అన్యాయాలు, దోపిడీలకు ఎంఐఎం, టిఆర్‌ఎస్‌పార్టీలు కలసి చేస్తున్నాయని విమర్శించారు. మహాసంగ్రామయాత్రలతో కెసిఆర్ వెన్నులో వణుకు పుడుతోందన్నారు. సంవత్సరం పాటు యువత, ప్రజలు కలసి రావాలని దోపిడీ కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించుకోవాల్సిన అవసరముందన్నారు. బాసరలో విద్యార్థులు పురుగుల అన్నం తింటుంటే స్పందించకపోవడం సిగ్గుచేటని టిఆర్‌ఎస్ మంత్రులు, ముఖ్యమంత్రి ఆ అన్నం కూరలు తింటే తెలుస్తుందన్నారు. రైతుల కష్టాలు ప్రజల సమస్యలు పట్టని ముఖ్యమంత్రి ఢిల్లీకి వెందుకు వెళ్ళాడో చెప్పాలని, నయీం డైరీని బయటపెట్టాలని ఆయన ఆస్తులు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశాడు. వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని డబుల్ ఇంజన్ సర్కారులతో తెలంగాణలోని సమస్యలు పరిష్కారమవుతాయని కెసిఆర్‌కు తెలిసిపోయిందన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమాల ఖిల్లా అని శ్రీకాంతాచారిని కన్న గడ్డ, ఖమ్మంలో కూడా బిజెపి పాగా వేస్తుందని చెప్పారు.. కోట్ల రూపాయలు ఖర్చుచేసి హుజూరాబాద్‌లో పరాభవం పొందిన కెసిఆర్‌కు వచ్చే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో అదేగతి పడుతోందని జోస్యంచెప్పాడు. అనంతరం బండి సంజయ్ పాదయాత్రను మంత్రి షెకావత్ జండా ఊపి ప్రారంబించారు. ఈసందర్భంగా బిజెపి నేతలకు స్వాగత కటౌట్లు, బైక్‌ర్యాలీతో భారీ సంఖ్యలో తరలి వచ్చిన బిజెపి కార్యకర్తలు స్వాగతం పలికారు. కార్యక్రమం సందర్భంగా యాదగిరిగుట్ట పూర్తిగా కాషాయమయమైంది.



కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, చిత్రంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్

## ఎంపి నామా కుమారుడిని కత్తితో బెదిరించి 75 వేలు చోరీ

### పంజాగుట్ట పిఎస్‌లో బాధితుడు పృథ్వీ ఫిర్యాదు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ఎంపి నామా నాగేశ్వర్‌రావు కుమారుడు పృథ్వీ దారి దోపిడికి గురయ్యారు. ఈవిషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దండుగులు దాడి చేసి బెదిరించి పృథ్వీ అకౌంట్ నుంచి రూ.75వేలు ఆన్‌లైన్‌లో ట్రాన్స్ ఫర్ చేయించుకున్నారు. అతికష్టంపై అతడు తప్పించుకుని ఫిర్యాదు చేయడంతో పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ..ఎంపి నామా నాగేశ్వర్‌రావు కుమారుడు పృథ్వీ వ్యాపారి. జూబ్లీహిల్స్‌లో ఆయన నివాసం ఉంటున్నాడు. శనివారం స్నేహితుడు వద్దకు పృథ్వీకారులో వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు తమబైక్‌ను అడ్డుపెట్టి బలవంతంగా కారులో ఎక్కారు. డ్రైవింగ్ సీటులో ఉన్న పృథ్వీ మెడపై కత్తిపెట్టి కొండాపూర్ వైపు తీసుకెళ్ళాలని బెదిరించారు. ఈక్రమంలో మార్గ మధ్యలో దుండగులు వైన్‌షాపు వద్ద కారు ఆపి మద్యం కొన్నారు. అనంతరం అక్కడి నుంచి కొండాపూర్ వైపు వెళ్తుండగా దారిలో మరో వ్యక్తి కారులో ఎక్కాడు. ఈముగ్గురు కలిసి కారులోనే పృథ్వీపై పిడిగుద్దులతో దాడి చేస్తూ గచ్చిబౌలి,టోలి చౌకి, మెహదీపట్నం మీదుగా ఎస్ఆర్‌నగర్ వైపు వచ్చారు. ఎస్ఆర్‌నగర్‌లో ఆగిఉన్న బైక్‌ను ఢీకొట్టి తిరిగి పంజాగుట్ట వైపు వెళ్తుండగా నిమ్స్ వద్ద పృథ్వీ కారు నుంచి దూకేశారు. అక్కడికి కొద్దిదూరం వెళ్ళాక దుండగులు కారును వదిలేసి పారిపోయారు. అనంతరం పృథ్వీ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కారును పోలీసులు స్వాధీనం చేసుకునిఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఉమామహేశ్వరి భౌతికకాయానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివాళులు

### నేడు ఫిలింనగర్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిన్న కుమార్తె కంఠమనేని ఉమామహేశ్వరి భౌతికకాయానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివాళులు అర్పించారు. తెలంగాణ మంత్రి ఎర్రబెల్లి దయాకర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మురళీమోహన్, దేవినేని ఉమా, ఉమామహేశ్వరి కుటుంబసభ్యులు గారపాటి లోకేశ్వరి, నారా భువనేశ్వరి, దగ్గుబాటి పురందేశ్వరి, దగ్గుబాటి వెంకటేశ్వర రావు, నందమూరి బాలకృష్ణ, రామకృష్ణ, బాలకృష్ణ సతీమణి వసుంధర, నందమూరి కల్యాణ్‌రామ్ తదితరులు ఆమెకు నివాళులు అర్పించారు. టిఆర్ఎస్ నేత, మాజీ ఎంపి వేణుగోపాలచారి తదితరులు ఉమామహేశ్వరి భౌతికకాయం వద్ద నివాళులు అర్పించి ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎర్రబెల్లి దయాకర్ మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెప్పారు. ఎన్టీఆర్ అంటే తమకు అభిమానమని.. ఆయన కుమార్తె మరణం బాధాకరమన్నారు. ఉమామహేశ్వరి మృతిపై సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారని ఎర్రబెల్లి చెప్పారు. కాగా బుధవారం ఉదయం 11గంటలకు ఫిలింనగర్‌లోని మహాప్రస్థానంలో ఉమామహేశ్వరి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## రాజగోపాల్ గుడ్‌బై

>> కోరుకుంటున్నారనన్నారు. త్వరలో స్పీకర్‌ను కలిసి రాజీనామా లేఖ ఇస్తానన్నారు. మునుగోడు ప్రజల కోసమే ఈనిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తాను కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నారనని, అయితే ఏ పార్టీలో చేరే అంశంపై నిర్ణయం తీసుకోలేదన్నారు. అయితే తనకు కాంగ్రెస్ పార్టీ అన్నా, సోనియాగాంధీ అంటే గౌరవం ఉందని అందుకే పార్టీని విమర్శించనన్నారు. పార్టీలో పలు కారణాల వల్ల ఇమడలేకపోతున్నానని పేర్కొన్నారు. తాను బాధతోనే పార్టీ వీడుతున్నారనన్నారు. తెలంగాణాలో టిఆర్ఎస్ అచారకపాలనను అంతం చేయాలంటే మోడి, అమిత్ షాతోనే సాధ్యమన్నారు. ఉప ఎన్నిక వస్తేనే అభివృద్ధి అనే మాట చెబుతున్నారన్నారు. నేను రాజీనామా చేస్తే అక్కడి ప్రజలకు లబ్ది జరుగుతుందంటే చేద్దామనుకున్నా, కానీ చర్చ రోజురోజుకు పక్కదారి పడుతుందన్నారు. గిట్టని వ్యక్తులు సామాజిక మాధ్యమాలలో తనపై తప్పుడు ప్రచారం జరుగుతుందన్నారు. అందుకు ఎక్కువ సమయం వేచి చూసినదానికంటే, మీ మనసులో ఏమనుకుంటే అలా చేయాలంటూ మునుగోడు ప్రజలు చెప్పారని అందుకే తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఉప ఎన్నికలు వస్తే కెసిఆర్ ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని భావిస్తున్నానన్నారు.

రాష్ట్రంలో ఎంపిలు, ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వడం లేదన్నారు. ఒక ఎస్సీ నేత అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉంటే కెసిఆర్ సహించలేకపోయారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టిఆర్ఎస్‌లో కలుపుకున్నారన్నారు. ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణా రాష్ట్రాన్ని శ్రీలంక మాదిరిగా అయినా ఆశ్చర్యపడాలిన్సన అవసరం లేదన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు దళితబంధు పథకం తీసుకుని వచ్చారన్నారు. నయా నిజాం మాదిరిగా కెసిఆర్ తెలంగాణాను పరిపాలిస్తున్నారన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో చాలా మంది అసంతృప్తి ఉంది. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్‌లపై ప్రజలందరిని నిలదీస్తున్నారన్నారు. డబ్బుకోసం, కాంట్రాక్టుల కోసం పార్టీ మారే వ్యక్తిని అయితే 2014 నుంచి టిఆర్ఎస్ నుంచి ఎన్నో సార్లు ఆహ్వానం వచ్చినా తిరస్కరించారన్నారు. నా పోరాటం కుటుంబ పాలనపైన అన్నారు. తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజల కోసం అన్నారు.

పోడు భూముల రైతులకు పట్టాలని ఇవ్వాలని అడుగున్నానని అదీ జరగడం లేదన్నారు. గడిచిన మూడు సంవత్సరాలుగా మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం లేదన్నారు. మునుగోడుకు ప్రభుత్వం నిధులు ఇవ్వడ్డం లేదన్నారు. కొత్తగా ఇస్తామన్న ఫెన్షన్లు, రేషన్‌కార్డులు, పోడు భూములకు పట్టాలు, నిరుద్యోగ భృతి, సొంత స్థలాల్లో ఇల్లు కుట్టకునే వారికి ఆర్థిక సహాయం ఇలా ఏ ఒక్క హామీ కూడా నెరవేరడం లేదన్నారు. రైతు బంధు ఇస్తూ మిగిలిన పథకాలను రద్దుచేశారన్నారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేకి అపాయింట్‌మెంట్ ఇవ్వని ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలోనే ఉన్నారన్నారు. దిండి ఎత్తిపోతల పథకం పనులు రెండు సంవత్సరాలలో పూర్తిచేస్తామని చెప్పారు. కానీ ఏడు సంవత్సరాలు గడిచిన 50శాతం పనులు కూడా పూర్తిచేయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం రీ డిజైన్ చేసి ఆఘమేఘాల మీద నిర్మించారన్నారు. నల్గొండ జిల్లా ప్రాజెక్టులను సిఎం కెసిఆర్ పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్నా, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ అంటే చాలా గౌరవం అని, కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వల్లే కాంగ్రెస్ నష్టపోయింది. దేశంలో మోడి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తుందన్నారు. తెలంగాణాలో అరాచక పాలన పోవాలంటే బిజెపితో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నా నిర్ణయాన్ని స్వాగతించి మునుగోడు ప్రజలు నాతో కలిసి రావాలని కోరుతున్నానన్నారు.

ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకుడి కింద పనిచేయడం తన వల్ల కాదని రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణాలో కోసం ఎవరు కష్టపడితే కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎవరి వశమైందో చెప్పాలన్నారు. తమకు ఆత్మగౌరవం లేకుంటే ప్రజల కోసం ఎట్లా పనిచేస్తామన్నారు. పదవులు త్యాగం చేసింది తామైతే, ఇప్పుడు తామే స్వరాష్ట్రం తీసుకుని వచ్చినట్లు కొందరు మాట్లాడుతున్నారన్నారు. 20 ఏండ్లు సోనియాను తిటినోళ్ల కింద పనిచేయాలా, అలాంటి వారికి సిఎం పదవి ఇస్తారా అటూ ప్రశ్నించారు. రేవంతరెడ్డి పిసిసి అయ్యాక ఏర్పాటు చేసిన కమిటీల్లో తమ నిర్ణయాలు తీసుకోలేదన్నారు.

## నెలాఖరులో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

### 13 నుంచి మూల్యాంకనం ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 1 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను నెలాఖరులో విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నెల 25 వరకు మూల్యాంకనాన్ని ముగించి నెలాఖరులో ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఒకవేళ నెలాఖరులో ఫలితాలు విడుదలకు అవకాశం లేకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో ఫలితాలను విడుదల చేయనున్నారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం ఈ నెల 13 నుంచి ప్రారంభించనున్నారు. మూడు విడతల్లో మూల్యాం కనం కొనసాగించనున్నారు. రెండో విడతను ఆగస్టు 16 నుంచి.. మూడో విడత మూ ల్యాంకనాన్ని ఈ నెల 18 నుంచి ప్రారంభించనున్నారు. ఆగస్టు 25 వరకు మూల్యాం కనాన్ని ముగించాలని ఇంటర్ బోర్డు ప్రణాళికలను రూపొందించింది. నెలాఖరులోగానీ లేదా సెప్టెంబర్ మొదటి వారంలో గానీ ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేయనున్నారు. ఆగస్టు 13న ప్రారంభమయ్యే మూల్యాంకనంలో సంస్కృతం, ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ ప్రారంభం కానున్నాయి. 16 నుంచి ప్రారంభమయ్యే మూల్యాంకనంలో ఫిజిక్స్, ఎకనామిక్స్, బోటనీ, జువాలజీ ప్రారంభమవుతాయి. ఇక మూడో విడతలో ఆగస్టు 18 నుంచి ప్రారంభమయ్యే మూల్యాంకనంలో కెమిస్ట్రీ, కామర్స్, హిస్టరీ సబ్జెక్టులున్నాయి.

## బాలికపై అత్యాచార యత్నం.. నిందితుడు అరెస్ట్

**హైదరాబాద్ (అంబర్‌పేట్), ఆగస్టు 2, ప్రభాతవార్త :** నగరంలోని అంబర్‌పేట్ పోలీసుస్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై ఓ కీచకుడు అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. తాజాగా మొగల్‌పురలో మైనర్ బాలికను క్యాబ్ డ్రైవర్ కిడ్నాప్ చేసిన ఘటన మరువకముందే చోటుచేసుకున్న ఈ ఘటన అందరినీ కలవరపెడుతోంది. అంబర్‌పేట్‌లోని ప్రేమ్‌నగర్‌లో 8వ తరగతి చదువుతున్న బాలిక(12)పై పక్కింట్లోనే ఉంటున్న జయంతిచారి అనే యువకుడు ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఉస్మానియా యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జయంతిచారి నోట్ పుస్తకాలు ఇస్తానని ఆ బాలిక ఇంట్లోకి పిలిచి అసభ్యంగా ప్రవర్తించి అత్యాచారానికి యత్నించాడు. దీంతో ఆ బాలిక భయపడి ఇంట్లో నుంచి బయటకు పరిగెత్తుకొచ్చింది. విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో తల్లి దండ్రులు అంబర్‌పేట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విషయం గమనించిన స్థానికులు నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. నిందితుడు జయంతిచారిని అరెస్టుచేసి పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసును, అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తెలిపారు.

## దోస్త్ మొదటి విడతలో 1.44 లక్షల మంది రిజిస్ట్రేషన్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2022 మొదటి విడత దరఖాస్తు ప్రక్రియ ముగిసే నాటికి 1,44,300 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో 1,24,495 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేశారని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. దరఖాస్తులను అప్‌లోడ్ చేసిన వారిలో 1,15,845 మంది తమకు ఏ కాలేజీలో సీటు కావాలో తెలుపుతూ వెబ్ ఆప్షన్లు ఇచ్చినట్టు తెలిపారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఆగస్టు 6న సీట్లన కేటాయింపు చేయనున్నారు. ఆగస్టు 7 నుంచి రెండో విడత రిజిస్ట్రేషన్లను రూ. 400తో కొనసాగించనున్నారు. మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు ఆగస్టు 7 నుంచి 18 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్ మొదటి విడత దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో 10 రోజులపాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. 7 నుంచి ప్రారంభించే రెండో విడత దరఖాస్తు ప్రక్రియలో కూడా ఫీజును రూ. 200గా కొనసాగించాలని విద్యార్థి సంఘాలు, ప్రజలు కోరుతున్నారు.

## పర్యాటక రంగం ప్రోత్సాహకానికి అవార్డులు

### ‘రీథింకింగ్ టూరిజం థీమ్’తో వివిధ విభాగాల్లో ప్రదానం

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు రీ థింకింగ్ టూరిజం అనే థీమ్‌తో వివిధ విభాగాలలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అవార్డులను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ అవార్డులను ఇవ్వనున్నారు. ఈమేరకు రాష్ట్ర పర్యాటక శాఖ కమిషనర్ మంగళవారం ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, క్లాసిఫైడ్ హోటళ్లు, రెస్టారెంట్లు, ఇండిపెండెంట్ హోటళ్లు రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధికి, వైభవానికి అత్యుత్తమ సహకారం అందించిన సంస్థలకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అవార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రచన, ప్రచురణ, తెలంగాణ టూరిజం, హెరిటేజ్‌పై ఉత్తమ చిత్రం, ట్రావెల్ ఏజెంట్లు, టూర్ ఆపరేటర్లు, క్లాసిఫైడ్ హోటళ్లు, ఉత్తమ వేసైడ్ ఎమినిటీస్, ఉత్తమ హరిత హోటళ్లు, ఉత్తమ థీమ్ ఆధారిత రిసార్ట్‌లు, ఉత్తమ రెస్టారెంట్లు, ఉత్తమ పర్యాటక గైడ్, టూరిస్ట్ డెస్టినేషన్ యొక్క ఉత్తమ పౌర నిర్వహణ విభాగాలలో అవార్డులు ఇస్తారు. అలాగే, ఉత్తమ గ్రామీణ పర్యాటక వ్యవస్థ, ఉత్తమ స్టాండలోన్ కన్వెన్షన్ సెంటర్, బెస్ట్ హోంస్టే ఎస్టాబ్లిష్‌మెంట్, పర్యాటక రంగంలో ఉత్తమ విద్యా సంస్థ విభాగాలలో అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు, మార్గదర్శకాలు హైదరాబాద్‌లోని పర్యాటక కమిషనర్ కార్యాలయంలో లేదా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తెలంగాణటూరిజం.జివోవి.ఇన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చనీ, అలాగే, ప్రాంతీయ పర్యాటక సమాచార కేంద్రం, కలెక్టరేట్ ఆఫీస్ హన్మకొండ, జిల్లా పర్యాటక కార్యాలయం, జిల్లా పరిషత్, నల్లగొండ కార్యాలయాలలో కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతిపాదనలతో పాటు దరఖాస్తులను కమీషనర్, పర్యాటక శాఖ, తెలంగాణ ప్రభుత్వం, టూరిజం హౌస్,హిమాయత్‌నగర్, హైదరాబాద్ 500029 చిరునామాకు ఈనెల 30లోగా అందేలా పంపించాలని పర్యాటక శాఖ కమిషనర్ వెల్లడించారు.

# అక్రమ బదలీలను రద్దు చేయాలి

### ప్రభుత్వానికి తెలంగాణ ఉపాధ్యాయ సంఘం డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** జిఒ 317 నిబంధనలను తుంగలోతొక్కి అక్రమంగా చేపడుతున్న ఉపాధ్యాయుల బదీలను రద్దు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) డిమాండ్ చేసింది. జీవో 317 ప్రకారం మహబూబ్‌నగర్ నుంచి నారాయణ్‌పేట్ జిల్లాకు సీనియారిటీ ప్రకారం బదలీ అయి నూతన జిల్లాలో చేరిన ఒక సంఘానికి చెందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను తిరిగి వారు కోరుకున్న మహబూబ్ నగర్‌కు బదీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంత్‌రావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ డిమాండ్ చేశారు. జీవో 317 ద్వారా నిర్బంధంగా బదలీ అయిన అనేక మంది ఉపాధ్యా యులు సీనియారిటీ జాబితాలో తప్పుల వలన, అంగవైకల్యం ఉన్నవారు, వితంతు వులు, సొంత జిల్లాలను వదలిన ఉపాధ్యాయులు, అనారోగ్య కారణాలతో బాధపడుతున్నవారు, వయోభారం ఉన్న ఉపాధ్యాయులు, పెళ్లికాని ఉపాధ్యాయినులు, ఒంటరి మహిళా ఉపాధ్యాయినులు, 13 జిల్లాల్లో స్పౌజ్ కేటగిరీలు, గతంలో ఇచ్చిన 19 జిల్లాల స్పౌజ్ కేటగిరీలలో కూడా ఇంకా న్యాయంగా బదలీ కావల్సిన ఉపాధ్యాయుల అప్పీల్స్ మరియు కోర్టుకు వెళ్లిన వారి సమస్యలు పరిష్కరించకుండా ఎలాంటి సమస్యలు లేని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల బదలీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బాధ్యత వహించి అక్రమ బదలీలను రద్దు చేయించాలని, లేదంటే వారి పదవులకు రాజీనామా చేయాలని హన్మంత్‌రావు, నవాతు సురేష్ డిమాండ్ చేశారు.

**పైరవీ బదలీలను ఆపి నిజమైన బాధితులకు న్యాయం చేయాలి**

రాష్ట్రంలో ఉపాధ్యాయుల పైరవీ బదలీలను ఆపి.. నిజమైన బాధితులకు న్యాయం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జీవో 317ను ఏకపక్షంగా అమలు చేసిన ప్రభుత్వం .. నష్టపోయిన సాధారణ ఉపాధ్యాయుల అప్పీల్‌సను పరిష్కరించకుండా తాత్సారం చేస్తూ పలుకుబడి కలిగిన వారికి పైరవీ బదలీలను నిర్వహించడం అధికార దుర్వినియోగమేనని యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ విమర్శించింది. మహబూబ్‌నగర్ నుంచి నారాయణపేటకు కేటాయించబడిన పీఆర్‌టీయూ మహబూబ్‌నగర్ జిల్లా నాయకులు రఘురామరెడ్డి, నారాయణ గౌడ్‌ల పైరవీ బదలీలను నిలిపివేయాలని యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ డిమాండ్ చేసింది.

## మాదాపూర్ కాల్పుల ఘటనలో ముగ్గురు నిందితుల అరెస్టు

- హత్యకు భూవివాదమే కారణం
- నిందితుల నుంచి ఆయుధాలు, వాహనాలు స్వాధీనం



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిసిపి సందీప్‌రావు (ఇన్‌సెట్) పోలీసులు అరెస్టు చేసిన నిందితులు ముజాహిద్, జిలానీ పాషా, ఫిరోజ్‌ఖాన్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 2, ప్రభాతవార్త:** హైటెక్‌సిటీ నడిబొడ్డున జరిగిన కాల్పుల హత్య కేసులో పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. భూవివాదంలో ఏర్పడిన మనస్పర్థల కారణంగా చెలరేగిన వివాదంలో కాల్పులు చోటుచేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కాల్పుల్లో ఓ వ్యక్తి మృతిచెందగా, మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా కాల్పుల అనంతరం సంఘటనా స్థలం నుంచి పారిపోయిన నిందితుల కోసం ఐదు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన తుపాకులతో పాటు వాహనాలు, కత్తి స్వాధీనం చేసుకున్నారు. ఈకేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ జోన్ ఇంచార్జ్ డిసిపి సందీప్‌రావు మంగళవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నగరంలోని కాలాపత్తర్ నవాబ్‌సాబ్‌కుంటకు చెందిన మహ్మద్ ఇస్మాయిల్(38), మేడ్చల్ జిల్లా దుండిగల్ పరిధిలోని దొమ్మర పొచంపల్లికి చెందిన మహ్మద్ ముజాహిద్(50)లు స్నేహితులు. గతంలో వీరు ఇద్దరు నేరాలు చేసి జైలుకు వెళ్లగా జైలులోనే వీరికి పరిచయం ఏర్పడింది. జైలునుంచి బయటకు వచ్చిన తర్వాత సన్నిహితంగా ఉంటున్న ఇద్దరూ కలిసి రియలెస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో వ్యాపార లావాదేవీల్లో భాగంగా గండిమైసమ్మ ప్రాంతంలోని 250 గజాల ప్లాటుతోపాటు జహీరాబాద్‌లో మూడెకరాల స్థలం విషయమై వీరిద్దరి మధ్య వివాదం ఏర్పడింది. జహీరాబాద్‌లో ఉన్న స్థలాన్ని ముజాహిద్ అనుచరుడైన యూసఫ్‌గూడ ప్రభాత్‌నగర్‌కు చెందిన మహ్మద్ జిలానీ పాషా(25) పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు. కాగా అనంతర కాలంలో జిలానీ తన మాట వినడం లేదని ఇస్మాయిల్ ఆగ్రహంగా ఉన్నాడు. దీంతో పాటు జిలానీకి ముజాహిద్ అండగా నిలుస్తుండడంతో ఇద్దరు భాగస్వాములు ఇస్మాయిల్, ముజాహిద్ మధ్య వివాదం ముదిరింది. ఈవిషయమై గతంలో పలుమార్లు ఇద్దరూ తమ అనుచరులతో కలిసి చర్చించుకున్నా వివాదం సమసిపోలేదు. ఈ నేపథ్యంలోనే మరోమారు ఈవిషయమై చర్చించుకొని పరిష్కరించుకోవాలనుకున్న ఇరువురూ తమ అనుచరులతో ఆదివారం సాయంత్రం పది గంటలకు మాసబ్‌ట్యాంక్‌లో కలిశారు. అక్కడి నుంచి బంజారాహిల్స్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో తిరుగుతూ రాత్రి ఒంటిగంట ప్రాంతంలో మాదాపూర్ జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ల సరిహద్దులోవున్న నీరూస్ జంక్షన్‌కు చేరుకున్నారు. ఇస్మాయిల్, ముజాహిద్‌లు మారుతి ఎర్టిగా కారు(టిఎస్08 హెచ్‌ఎక్స్0371)లో అక్కడికి చేరుకోగా, జిలానీ, రాజేంద్రనగర్ పరిధిలోని కాళీమందిర్ వద్ద నివాసం ఉండే మహ్మద్ ఫిరోజ్‌ఖాన్(31)లు మరో కారులో అక్కడికి వచ్చారు. ఇస్మాయిల్ అనుచరుడు జహంగీర్‌తో పాటు మరికొందరు ద్విచక్రవాహనాల మీద అక్కడికి వచ్చారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య గొడవ జరుగగా, కొద్దిసేపు కొట్టుకున్నారు. ఈక్రమంలో జిలానీ తన వద్ద ఉన్న తుపాకీతో పాయింట్ బ్లాంక్‌లో ఇస్మాయిల్ మీద కాల్పులు జరుపగా, తలపై బుల్లెట్ దిగడంతో ఇస్మాయిల్ కుప్పకూలాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఇస్మాయిల్ అనుచరుడు జహంగీర్ మీద తుపాకీతో దాడి చేయడంతో అతని తలకు తీవ్ర గాయమైంది. కాల్పులు జరిపిన వెంటనే ముజాహిద్, జిలానీ పాషా, ఫిరోజ్‌ఖాన్‌లు అక్కడి నుంచి పారిపోయారు. రక్తపు మడుగులో ఉన్న ఇస్మాయిల్‌ను, గాయపడిన ఫిరోజ్‌ఖాన్‌ను అతని అనుచరులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఉస్మాయిల్ మృతిచెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. కాగా కాల్పుల విషయం తెలుసుకున్న మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని ఐదు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. ఈక్రమంలో సోమవారం సాయంత్రం జిలానీ పాషా, ఫిరోజ్‌ఖాన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి దేశీ తయారీ తుపాకీ, కత్తి, నాలుగు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీరు ఇచ్చిన సమాచారంతో మంగళవారం ఉదయం జహీరాబాద్‌లో ప్రధాన నిందితుడు ముజాహిద్‌ను సైతం పోలీసులు అరెస్టు చేశారు. చేవెళ్ల వద్ద పార్కు చేసి ఉంచిన ఎర్టిగా కారు, ఓ తుపాకీ, మూడు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

### తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 112.75 | 18,000 | 18,000 |
| నారాయణపూర్ | 37.64 | 36.80 | 50,000 | 40,620 |
| ఉజ్జయిని | 117.24 | 106.36 | 4,100 | 605 |
| జూరాల | 9.66 | 7.22 | 28,900 | 34,863 |
| తుంగభద్ర | 105.86 | 102.78 | 45,272 | 82,463 |
| శ్రీశైలం | 215.81 | 197.91 | 96,384 | 63,988 |
| నాగార్జునసాగర్ | 312.05 | 228.90 | 10,488 | 10,488 |
| మూసి | 4.46 | 2.80 | 4,877 | 4,877 |
| పులిచింతల | 45.77 | 38.98 | 4,840 | 8,150 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 95.16 | 6,380 | 6,381 |
| సింగూరు | 29.91 | 28.61 | 6,133 | 13,726 |
| నిజాంసాగర్ | 17.80 | 16.12 | 10,200 | 7,100 |
| శ్రీరాంసాగర్ | 90.31 | 76.10 | 24,514 | 13,150 |
| మధ్యమానేరు | 27.50 | 20.20 | 6,050 | 4,199 |
| దిగువ మానేరు | 24.07 | 20.78 | 4,645 | 2,793 |
| కడెం | 7.60 | 3.12 | 2,588 | 3,055 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.78 | 45,725 | 39,531 |

## ఆపరేషన్ ముస్కాన్ 8లో 3,406 బాలలను కాపాడిన పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** గత జూలై నెల ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల పోలీసులు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్‌లో 3,406 మంది బాలలను రక్షించారు. ఇందులో 2965 మంది బాలురు 441 మంది బాలిక లు వున్నారు. వీరిలో వారి తల్లిదండ్రులకు 2824 మంది బాలలను అప్పగించారు. ఇందులో 2465 మం ది బాలురు, 359 మంది బాలికలు వున్నారు. 582 మంది బాలలను రెస్క్యూ హోంకు తరలించారు. పోలీసులు రక్షించిన బాలల్లో 1025 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారున్నారు. వీరిలో 912 మంది బాలలు, 113 మంది బాలికలు వున్నారు. పోలీసులు రక్షించిన వారిలో 454 మంది వీధి బాలలు, 1623 మంది బాల కార్మికులు కూడా వున్నారు. ఇటుక బట్టీలలో కార్మికులుగా పనిచేస్తున్న 23 మంది బాలలు, భిక్షాటన చేస్తున్న బాలలు 193, ఇతర ప్రాంతాలలో కార్మికులుగా వున్న వారు 1113 వున్నారు.


# క్యాసినో వ్యవహారంపై కొనసాగుతున్న ఇడి విచారణ

- రెండోరోజు విచారణకు హాజరైన ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్
- పది గంటలకుపైగా ఇడి బృందం దర్యాప్తు
- నకిలీ ట్విట్టర్ ఖాతాలపై సిసిఎస్‌లో చీకోటి ఫిర్యాదు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన క్యాసినో వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) విచారణ మరింత వేగం పుంజుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హైదరాబాద్ వాసులు వ్యాపారులైన చీకోటి ప్రవీణ్, దాసరి మాధవరెడ్డి, ట్రావెల్ ఏజెంట్ సంపత్‌ల ను ఈడీ అధికారులు వరుసగా రెండవ రోజు కూడా విచారించారు. సోమవారం నాడు ఈ ముగ్గురితో పాటు మరో ఇద్దరిని ఈడీ విచారించడం తెలిసిందే. అయితే మం గళవారం నాటి విచారణలో ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్‌లను మాత్రమే హాజరు కావాలని ఈడీ అధికారులు ఆదేశించగా ముగ్గురు మధ్యాహ్నం 12 గంటల సమయం లో హాజరయ్యారు. కాగా ఈ విచారణకు ఈడీ జాయింట్ డైరక్టర్ అభిషేక్ గోయల్ నేతృత్వం వహించగా ఆయన బృందంలో మరో పదిమంది అధికారులు కూడా వు న్నారు. కాగా మంగళవారం నాటి విచారణ రాత్రి పది గంటల దాటిన వరకు సాగింది. మొదటి రోజు విచారణకు భిన్నంగా రెండవ రోజు విచారణ సాగిందని తెలిసిం ది. రెండవ రోజు విచారణలో విదేశాల్లో క్యాసినోల నిర్వహణ తీరుతెన్నులు, ఇందులో పాల్గొన్న తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు ఎవరనే దానిపైనే ప్రధానంగా సాగిందని సమాచారం. దీంతో పాటు క్యాసినోలలో పాల్గొన్న వారు నగదు చెల్లింపులకు వాడిన పద్దతులు ఏమిటీ...? వీటిని తరలించిన విధానం ఏమిటీ...? అనే అం శంపైనా ఈడీ విచారించినట్లు సమాచారం. అయతే ఈ విషయంలో ప్రవీణ్ అతని సహచరులు సంకోచం లేకుండా సమాధానాలు ఇచ్చినట్లు తెలిసింది. తాము క్యాసినో లకు ఏజెంట్లుగా వున్నామని, తెలుగు రాష్ట్రాలతో పాటు చాలాచోట్ల క్యాసినోలపై నిషేధం వున్నా గోవాతో పాటు అనేక దేశాల్లో ఇవి చట్టబద్ధమైనవేనని, అక్కడికి వెళ్లి క్యా సినోలలో పాల్గొనడం నేరం ఏమీ కాదని వారు ఈడీ అధికారులకు వివరించినట్లు సమాచారం. క్యాసినోలకు వచ్చిన వారంతా చట్టబద్దంగానే హాజరయ్యారని, వారు చె ల్లించిన డబ్బులంతా చట్టబద్దంగానే జరిగిందని ప్రవీణ్, మాధవరెడ్డిలు వివరించారని సమాచారం. అయితే నగదు చెల్లింపు అంతా నేరుగా కాకుండా వేరే వేరే పద్దతు ల్లో జరిగేవని వారు వెల్లడించారని సమాచారం. ఈ పద్దతులేమిటనేది తమకు కూడా స్పష్టంగా తెలియవని, తాము కేవలం క్యాసినోలకు హాజరయ్యే వారిని తీసుకువెళ్ల డం వరకే పరిమితయ్యే వారిమని, ఇందుకోసం తమకు కొంత కమీషన్ అందేదని, ఇందులో నేరం ఏమీ లేదని, ఇది తమ వృత్తి అని వారు వివరించారని తెలిసింది. అయితే ప్రవీణ్, మాధవ రెడ్డిలు వెల్లడించినట్లుగా క్యాసినోలకు హాజరైన వారి నగదు చెల్లింపుల పద్దతులు కాయిన్స్ లేదా టోకెన్లు అయివుండవచ్చని ఈడీ అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా ఒక దేశానికి చెందిన వారు మరో దేశంలో వున్న క్యాసినోలకు వెళ్లిన సమయంలో నగదు చెల్లింపుల కోసం టోకెన్లు లేదా కాయిన్లను వాడ డం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. కోట్ల రూపాయలు ఉన్న పళంగా ఒక దేశం నుంచి మరో దేశానికి తరలించడం అంత సులభం కానందున, దీని నుంచి తప్పించుకునేందుకు తాముండే ప్రాంతంలోని క్యాసినో ఏజెంట్ల తరపున ఫారిన్ ఎక్స్ఛేంజి నిర్వాహకులకు డబ్బులు ముట్టచెప్పి క్యాసినోల తరపున వారిచ్చే టోకెన్లు తీసు కుంటుంటారనేది విదితమే. ఒక రకంగా చెప్పాలంటే అండర్ వరల్డ్ మాఫియాలో స్మగ్లింగ్ వ్యవహారంలో ఒక ముఠా ఇచ్చే చినిగిపోయిన నోటును మరో ముఠా వద్ద వు ండే చినిగిపోయిన నోటుతో సరిపోవాల్సి వుంటుంది. అప్పుడే లావాదేవీలు ఒకే అవుతాయి. క్యాసినోల నిర్వాహకులు కూడా ఇదే పద్దతిని పాటిస్తుండడం ఇటీవల కాలం లో చాలాసార్లు జరిగాయని ఈడీ అధికారులకు కూడా సమాచారం అందింది. తమ తరపున ఆయా దేశాలలోని నగరాలలో ఏజెంట్లుగా వున్న వారికి నమ్మకంగా వున్న ఫారిన్ ఎక్స్ఛేంజ్ నిర్వాహకులకు ముందుగానే నగదు చెల్లింపుల కోసం టోకెన్లు ఇస్తారు. ఒక కోటి రూపాయలకు ఒక్కో టోకెన్ ఇస్తుండడం రివాజుగా వుంటుంది. ఈ టోకెన్లను క్యాసినోలకు వెళ్లేవారు తమ వెంట తీసుకుని వెళ్లి జూదం ఆడే సమయంలో అక్కడి నిర్వాహకులకు అందజేస్తే నగదు జమా అవుతుంది. ఇదే సమయంలో ఇం దులో గెలిచిన వారికి నేరుగా నగదు ఇవ్వరు. దీనికి బదులుగా టోకెన్లు ఇస్తారు. ఈ టోకెన్లను ఆయా నగరాలలోని క్యాసినోల తరపు ఏజెంట్లకు ఇస్తే వారు తమ అజ మాయిలో వుండే ఫారిన్ ఎక్స్ఛేంజి నిర్వాహకులకు ఇచ్చి ఇక్కడి కరెన్సీ అందేలా చూస్తారు. క్యాసినోల నిర్వహణలో వున్న ఈ గోల్‌మాల్ బాపతు వ్యవహారాలపై ము ందుగానే సమాచారం అందుకున్న ఈడీ అధికారులు ఈ కోణంలోనే ప్రవీణ్, మాధవ రెడ్డి, సంపత్‌లను విచారించగా వారు కూడా కాస్త అటు ఇటుగా ఇవే సమాధానా లు చెప్పారని తెలిసింది. కాగా ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్‌లను మరో రెండు రోజుల పాటు విచారించే వీలుంది.

**సిసిఎస్‌లో ప్రవీణ్ ఫిర్యాదు**

ఇదిలావుండగా తన పేరిట నకిలీ ట్విటర్, ఫేస్‌బుక్ ఖాతాలు తెరిచి ఇతరులను బెదిరించినట్లుగా వున్న మెసేజ్‌లపై చీకోటి ప్రవీణ్ మంగళవారం సిసిఎస్‌లో ఫిర్యా దు చేశాడు. దీనిపై అతను మీడియాతో మాట్లాడుతూ తన పేరిట వున్న ట్విటర్, ఫేస్ బుక్ ఖాతాలన్నీ నకిలీవని, తాను ఎవరినీ బెదిరించలేదని, ముఖ్యంగా రాజకీ య నాయకులను ఎవరినీ కలవలేదని తెలిపాడు. ఈడీ అధికారులు క్యాసినోల విషయంలో విచారిస్తున్నారని, వారు అడిగిన ప్రశ్నలకు తాను ఓపికగా సమాధానాలు ఇ వ్వడం జరిగిందని, తనదంతా లీగల్ వ్యాపారమేనని, ఎక్కడ అవకతవకలు, గోల్‌మాల్ కార్యకలాపాలు లేవని ప్రవీణ్ తెలిపాడు.



## గాంధీభవన్‌లో పింగళి వెంకయ్యకు నివాళులు అర్పించిన నేతలు

**హైదరాబాద్, అగస్టు 2, ప్రభాతవార్త:** జాతీయ పతాకం సృష్టికర్త, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో నివాళులు అర్పించారు. గాంధీభవన్‌లో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్‌రావులు పాల్గొన్నారు.

# అల్‌జవహరి హతం

≫ సురక్షితప్రాంతానికివెళ్లినట్లు సిఐఎ గుర్తించింది. కచ్చితంగా ప్రదేశం తెలియకపోవడంతో అప్పటినుంచి వేచిచూస్తోంది. 2020లోనే జవహిరి అనారోగ్యంతో మరణించినట్లు ప్రచారంజరిగింది. అయితే తర్వాత 9/11 దాడులకు 20 ఏళ్లుపూర్తయిన సందర్భంగా జవహరి మాట్లాడే విడియోబయటకు రావడంతో నిఘా సంస్థలు మళ్లీ తమ దర్యాప్తు వేగంచేసాయి. జెరూసలెంను ఎట్టిపరిస్థితుల్లో యూదులకు దక్కనీయమని విడియోలో చెప్పాడు. అదే సమయంలో ట్విన్‌టవర్స్ దాడులను విడియోలోప్రశంసించాడు. అయితే ఆ విడియో ఎక్కడినుంచి వచ్చిందో తెలుసుకోవడం చాలా కష్టం అయింది. ఆ తర్వాత ఏడునెలలకు అమెరికా నిఘా సంస్థలకు జవహరి ఆధారాలు లభించాయి. ఆతడు ఆతనిభార్య కుమార్తెలు కాబూల్‌లోని ఓభవనంలో ఉంటున్నట్లు కీలక సమాచారం లభించింది. ఆ ఇంట్లో ఉంటున్నది జవహరీ అని నిర్ధాఇరించిన తర్వాత ఆలాంటి ఇంటిమోడల్‌ను అమెరికాలోతయారుచేసారు. తర్వాత శ్వేతసౌధంలోని సిచ్యువేషన్‌రూమ్‌కు తీసుకొచ్చారు. ఆ ఇంటివద్దే దాడిచేయాలని అప్పుడప్పుడు బాల్కనీలో కూర్చుంటాడని గుర్తించారు. ఆతడిపై దాడికి సంబంధించిన ప్రణాళిక మొత్తం అత్యున్నత అధికారుల్లో అతితక్కువ మందికి మాత్రమే తెలుసు. గతనెల 31వ తేదీ కాబూల్‌లోని భవనంలో జవహరి ఒంటరిగా బాల్కనీలో నిలబడి ఉన్నాడు. బాల్కనీలో ఉన్నది ఆతడేనని ప్రత్యేక అధికారి నిర్ధారించారు. వెంటనే అమెరికా సిఐఎకు చెందిన డ్రోన్, రెండు హెల్‌ఫైర్ క్షిపణులను ప్రయోగించింది. ఆదాడిలోనే అల్‌జవహరి హతుడయ్యాడు.

**జవహిరి ఒక్కటే లక్ష్యం...!**

దాడికి కొద్దివారాలముందు బైడెన్ నిఘా సంస్థలు కేబినెట్ అధికారులు సెక్యూరిటీ ఏజెన్సీలతో కీలక సమావేశాలునిర్వహించారు. కేవలం జవహరిని మాత్రమే టార్గెట్‌చేయాలని అమెరికా నిర్ణయించింది. మరెవ్వరికీ దాడిలో హాని జరక్కూడదని హెచ్చరించింది. జులై ఒకటవ తేదీ సిచ్యువేషన్‌రూమ్‌లో బైడెన్ ఈ ప్లాన్‌మొత్తం విన్నారు. ఆ తర్వాత గురువారం ఆపరేషన్‌కు తుదివిడత అనుమతులు మంజూరుచేసారు. జవహరీపై మొత్తం 25 మిలియన్‌డాలర్ల రివార్డుకూడా ఉంది. అలాగే జవహరిని అంతంచేసేందుకు అవసరమైన ఆయుధం ఎంపికలోనూ జాగ్రత్తలుతీసుకున్నారు. భారీ పేలుళ్లు జరక్కుండా ప్రత్యేక హెల్‌ఫైర్ ఆర్9ఎక్స్ మోడల్ క్షిపణిని ఎంపికచేసింది. వందపౌండ్ల బరువుండే క్షిపణిలో వార్‌హెడ్‌ప్రత్యేకించి ఉండదు. అత్యంతశక్తివంతమైన ఆరుబ్లేడులు ఉంటాయి. ప్రత్యేకించి పేలుడులేకుండా లక్ష్యాన్ని ఈ బ్లేళ్లు తునాతునకలుచేస్తాయి. ప్రస్తుతం జవహరిని ఈ బ్లేళ్లే ముక్కలుచేసాయని అంచనా. 2017లో తొలిసారిఈ ఆయుధం సీనియర్‌నాయకుడు అబూబాకర్ అల్‌ఖయర్ త్‌మస్రిపై వినియోగించారు. మస్రి సిరియాలోని ఒకనగరంలో కారులో వెళుతున్న సమయంలో కారుమధ్యభాగంలోమాత్రమే రంధ్రం ఉండి తద్వారా మస్రిని మట్టుబెట్టారు. 2019లో జమాల్ అల్ బద్వి అనే ఉగ్రవాదినికూడా ఇదే ఆయుధంతో చంపేసారు. 2000వ సంవత్సరంలో అమెరికా నౌక యుఎస్ఎస్ కోలేపై బాంబింగ్‌వేసాడు. వీటిని నింజా బాంబులులేదా ఫ్లయింగ్ జిన్సూ అని పిలుస్తారు. ఒబామా హయాంలో సాధారణ పౌరులు మృతిచెందకుండా ఆపరేషన్లు నిర్వహించేందుకు వీటిని వృద్ధిచేసారు.

**అల్‌జవహరి నివాసం హక్కాని నేతదే..!**

అల్‌ఖైదా అధినేత నివసిస్తున్న ప్రస్తుత కాబూల్‌నివాసం హక్కాని నెట్‌వర్క్ కీలకనేత సిరాజుద్దీన్ హక్కానీదని తేలింది. ఆఫ్ఘనిస్తాన్‌లో భారత్, అమెఇరకన్లపై దాడుల్లో హక్కాని నెట్‌వర్క్‌దే కీలకపాత్ర. ప్రస్తుతం సిరాజుద్దీన్ హక్కాని తాలిబన్ ఇంటీరియర్ మంత్రిగాపనిచేస్తున్నారు. దాడిజరిగిన వెంటనే హక్కాఇ నెట్‌వర్క్‌క సభ్యులు ఆ ప్రాంతాన్ని సీల్‌చేసారు. జవహరి కుటుంబసభ్యులను మరోప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం ఆ ఇంటిపైదాడిజరిగినప్రదేశాన్ని కవర్లతో కప్పేసారు. ఈ దాడిజరిగిన ఇల్లు ఆఫ్ఘనిస్తాన్‌లో అత్యంత భద్రతా పూర్వకమైన షేర్పూర్‌ప్రాంతంలో ఉంది. ఇక్కడే తాలిబన్ కీలకనేతలందరూ నివసిస్తున్నారు.

# షూటింగ్‌ల బంద్ వివాదాస్పదం

- కొన్ని చిత్రీకరణలు జరగడంపై అభ్యంతరం
- చర్చనీయాంశంగా మారిన నిర్మాతల వైఖరి
- స్టార్ హీరోల్లో కొరవడిన స్పందన
- మిన్నకుండిన మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్

**హైదరాబాద్, అగస్టు 2, ప్రభాతవార్త:** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో షూటింగ్‌ల బంద్ నిర్ణయం వివాదాస్పదమవుతోంది. షూటింగ్‌ల బంద్ పట్ల కొందరు నిర్మాతలు తీసుకున్న నిర్ణయం పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కొన్ని సినిమాలు జరగడం, మరికొన్నింటిని నిలిపివేయమనడం ఏమిటనేది చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశమవుతోంది. బంద్ చేయిస్తే అన్ని షూటింగ్‌లను నిలిపివేయించాలనే డిమాండ్ తెరముందుకు వచ్చింది. చిత్ర నిర్మాణ వ్యయాన్ని నియంత్రించాలని ప్రొడ్యూసర్స్ గిల్డ్ అగస్టు 1వ తేదీ నుండి సినిమా షూటింగ్‌లు నిలిపివేయాలని నిర్ణయించింది. దీనికి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ పూర్తి మద్దతు ఇచ్చింది. అయితే వీటిని కాదని వివిధ సినిమాలకు సంబంధించి షూటింగ్‌లు జరుగుతున్నాయి. ఇందులో వంశీ పైడిపల్లి దర్శకత్వంలో విజయ్ 'వారసుడు', సితార ఎంటర్‌ట్రైన్మెంట్‌లో ధనుష్ 'సార్' చిత్రీకరణలు జరుగుతున్నాయి. వీటితోపాటు మరో 15 షూటింగ్‌లు జరుగుతున్నట్లు చిత్ర పరిశ్రమలో చర్చ జరుగుతోంది. అయితే సినిమా షూటింగ్‌లు బంద్ చేయాలనే నిర్ణయంలో కీలకంగా వ్యవహరించిన ఒక ప్రముఖ నిర్మాత ఇప్పుడు తన సినిమాల చిత్రీకరణలు కొనసాగించడంపై టాలీవుడ్‌లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అందరినీ షూటింగ్‌లు బంద్ చేయాలని పిలుపునిచ్చిన ఆ నిర్మాత తన సినిమాకు సంబంధించిన షూటింగ్ మాత్రం విశాఖపట్నం పోర్టు ఏరియాలో నిర్వహించడం చిత్ర పరిశ్రమలో తీవ్ర వ్యతిరేక వ్యక్తమవుతోంది. దీనిపై ఆ నిర్మాత లాజిక్‌గా వివరణ ఇచ్చినా అది సరికాదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తన నిర్మాణంలో విజయ్, వంశీ కలిసి చేస్తున్న 'వారసుడు' సినిమా తమిళ సినిమా కిందకు లెక్క వస్తుందని, అందుకే షూటింగ్ ఆపలేదని ఆ నిర్మాత వివరణ ఇచ్చారు. అది బైలింగ్యువల్ సినిమా కదా అని పలువురు ప్రశ్నిస్తుండగా, షూటింగ్ తమిళంలో జరుగుతోందని, తెలుగులోకి డబ్ మాత్రమే చేస్తారని చెప్పారు. అంతేకాకుండా తాను బంద్‌ను పాటిస్తున్నానని అందుకే తెలుగు సినిమా షూటింగ్‌లు ఏవీ చేయడం లేదని తెలియచేయడానిన పలువురు నిర్మాతలు తప్పుపడుతున్నారు. ఏ షూటింగ్‌లు అయినా అందులో పనిచేసేది తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన వారే అని, తమిళం పేరుతో నిర్మాతలను వంచించడం తగదని అంటున్నారు. మిగిలిన నిర్మాతలను షూటింగ్ బంద్ చేయమని చెప్పి తమళం పేరుతో తన సినిమా షూటింగ్‌లను నిర్వహించడం ఏ మాత్రం సరికాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న అన్ని సినిమాల షూటింగ్‌లను నిలిపివేయాలని, తమిళ, కన్నడ, మళయాలం సినిమాల చిత్రీకరణలు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇది తప్పుడు విధానమని, డబ్బింగ్ సినిమాలైనా పని చేస్తుంది తెలుగు టెక్నీషియన్లే కదా అని అంటున్నారు. ఇప్పుడు 16 సినిమాలకు సంబంధించి షూటింగ్‌లు జరుగుతున్నాయని అపితే అన్ని సినిమాల చిత్రీకరణలు నిలపదల చేయాలని డిమాండ్ పెరుగుతోంది.

మరోపక్క సినిమా షూటింగ్‌ల బంద్ విషయమై స్టార్ హీరోలు, ముఖ్యంగా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌లో (మా) ఏ మాత్రం స్పందన కనిపించడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చిత్ర పరిశ్రమపై ఆధారపడిన దాదాపు 900 మంది ప్రతినిధులుగా ఉన్న మా స్పందించకపోవడం ఆసక్తికరంగా మారింది. అయితే మా అధ్యక్షుడు స్వయంగా నిర్మాత కావడంతో ఈ విషయంపై స్పందించడం లేదని తెలిసింది. అలాగే స్టార్ హీరోలు కూడా స్పందించకపోవడం కూడా ఇదే కారణం అంటున్నారు. మెగాస్టార్ చిరంజీవి కుటుంబ సభ్యులకు కొణిదెల ప్రొడక్షన్స్ నిర్మాణ సంస్థ ఉంది. అలాగే అల్లు అర్జున్, వారి కుటుంబ సభ్యులకు గీతా ఆర్ట్స్ ఉంది. ఇక మహేష్‌బాబుకు సొంతంగా ఘట్టమనేని మహేష్‌బాబు ఎంటర్టైన్మెంట్ బ్యానర్, ఎన్టీఆర్ ఫ్యామిలీకి ఎన్టీఆర్ ఆర్ట్స్, బాలకృష్ణకు ఎన్బికె ఫిల్మ్స్, నాగార్జునకు అన్నపూర్ణ బ్యానర్, వెంకటేష్, రాణా తదితరులకు సురేష్ ప్రొడక్షన్స్ ఉన్నాయి. ఇవి కాకుండా రవితేజ, సందీప్ కిషన్ లాంటి హీరోలకు కూడా ఎవరికి వారు తమ తమ ప్రొడక్షన్ హౌసులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రొడ్యూసర్స్ గిల్డ్, ఫిల్మ్ చాంబర్ తీసుకున్న షూటింగ్‌ల బంద్ నిర్ణయంపై ఎవరూ మాట్లాడడం లేదని తెలుగు చిత్ర పరిశ్రమలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

# ఈటల! దమ్ముంటే చర్చకు రా : పాడి కౌశిక్‌రెడ్డి సవాల్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 2:** హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై టిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలి? అని కౌశిక్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈటల తాను చేసిన అభివృద్ధిపై చర్చించేందుకు హుజురాబాద్ చౌరస్తాను 5వ తేదీన బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఆ రోజే హుజురాబాద్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం టిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాజేందర్ సొంత గ్రామ కమలాపూర్‌లో బస్టాండ్ నిర్మించలేని దౌర్భాగ్య పరిస్థితి ఆయనదని పేర్కొన్నారు. ఈటల హుజురాబాద్‌లో యాక్టర్... హైదరాబాద్‌లో ఒక జోకర్... ఢిల్లీలో బ్రోకర్ అని విమర్శించారు. బండి సంజయ్ ఈటలను ఒక జోకర్‌లాగా చూస్తున్నారని తెలిపారు. ఈటల ఒక బ్రోకర్ అని స్వయంగా సొంత పార్టీ నాయకులే అంటున్నారని పేర్కొన్నారు. హుజురాబాద్‌కు ఎస్‌డీఎఫ్ నిధుల కింద కెసిఆర్ రూ.100 కోట్లు ఇచ్చారని, ఈటల మళ్లీ హుజురాబాద్‌లో గెలిచి 10 నెలలు కావస్తోన్నా ఆయన కేంద్రం నుంచి ఒక్క లక్షనైనా తెచ్చి ఖర్చు చేశారా? అని అడిగారు. ఈటలకు దమ్ముంటే కేంద్రం నుంచి రూ.100 కోట్లు తెస్తే... తాను టిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి రూ.120 కోట్లు తెస్తామని తేల్చి చెప్పారు.

## ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రం

### కార్పొరేట్ సంస్థలకు అమ్ముడుపోయిన కేంద్ర సర్కారు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

**షాద్‌నగర్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే రాష్ట్రం మరో శ్రీలంకగా మారే పరిస్థితి నెలకొందని, తెలంగాణ పూర్తిగా ఆర్థిక సంక్షో భంలో కొట్టుమిట్టాడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ఆరోపించారు. షాద్‌నగర్‌లో పార్టీ 16వ జిల్లా మహాసభలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. మొదటగా ఇటీవల మరణించిన పార్టీ నాయకులకు రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి జోహార్లు తెలిపారు. అనంతరం చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుతం అత్యంత క్లిష్టపరిస్థితులు నెలకొన్నాయని, పూర్తిగా ఆర్థికసంక్షోభం నెలకొనడంతో ప్రజాస్వామ్యంలో ప్రజల మనుగడ కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ అధికార మదంతో విర్రవీగుతు న్నారని అన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సిట్టింగ్ జడ్జితో విచారించాలి

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అరెస్ట్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణ లోపాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. మంగళవారం కాళేశ్వరం పంపుహౌజ్ సందర్శనకు వెళుతుండగా పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి పెద్దపల్లి జిల్లా మహదేవపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ముంపు ప్రాంతాల్లో పర్యటించి, కాళేశ్వరం పంపు హౌజ్ పరిశీలనకు వెళుతున్నందుకు పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

## పోడు భూములకు హక్కు పత్రాలను ఇవ్వండి

### అటవీ ముఖ్య సంరక్షణ అధికారికి

### కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి వినతిపత్రం



**హైదరాబాద్, అగస్టు 2, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా అటవీ భూములలో ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ఆదివా సులు, ఇతర బలహీన వర్గాల రైతులకు భూమి హక్కులు కల్పించాలని అటవీ ముఖ్య సంరక్షణ అధికారిని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట కోరారు. ఈమేరకు మంగళవారం ఆయనను కలిసి వినతి పత్రం అందించారు. గతంలో ఈ భూమి హక్కుల కోసం లక్షలాది మంది రైతులు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటి వరకు హక్కు పత్రాలు ఇవ్వలేదన్నారు. అడిగితే స్పందించకుండా కాలయాపన చేస్తూ రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.

రెవెన్యూ పుస్తకాలు ఉన్న వారిని, కొత్త పుస్తకాలు ఉన్న వారిని కొలం జాతికి సంబంధించిన వారి వద్ద పాత రెవెన్యూ పుస్తకాలు ఉండి ధరణిలో ఉన్న వారిని కూడా సాగు భూముల్లో నుంచి వెల్లగొడుతున్నారన్నారు. 2021 డిసెంబరులో అటవీ భూములలో సాగు చేసుకుంటున్న రైతులు భూమి హక్కుల కోసం దరఖాస్తులు పెట్టుకోవాలని ప్రకటిస్తే మళ్లీ రైతులు దరఖాస్తులు పెట్టుకున్నారన్నారు.

## కామన్వెల్త్ క్రీడల పరిశీలనకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ బృందం

### రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి చర్యలపై అధ్యయనం

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక కామన్వెల్త్ క్రీడలను పరిశీలించడానికి రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా, పర్యాటక శాఖ మంత్రి వి.శ్రీనివాస గౌడ్ నేతృత్వంలో జాతీయ హ్యాండ్ బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వరరెడ్డితో కూడిన బృందం మంగళవారం ఇంగ్లండ్‌లోని బర్మింగ్ హామ్‌కు వెళ్లింది. ఈ బృందం కామన్వెల్త్ మెగా టోర్నీ నిర్వహణ, క్రీడా మౌలిక సదు పాయాల కల్పనపై అధ్యయనం చేయనుంది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుంది. కామన్వెల్త్ క్రీడలను పరిశీలించడానికి ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్‌కు వెళుతున్న శ్రీనివాసగౌడ్ బృందానికి శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర క్రీడా పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుజాత, స్పోర్ట్స్ స్కూల్ ఓఎస్డీ డా.హరికృష్ణ, క్రీడా శాఖ అధికారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌ను ముట్టడించిన వేలాది మంది బిసిలు

### చట్ట సభలలో బిసిలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి: ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 2, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, జనాభా గణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది బిసిలు మంగళవారం పార్లమెంట్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. కొంత మంది కార్యకర్తలు పార్లమెంట్ వైపు దూసుకువెళ్ళడానికి ప్రయత్నించగా జంతర్ మంతర్ వద్ద పోలీసులు భారీకేడ్లు పెట్టి అడ్డుకున్నారు. అంతకు ముందు బిసిలు జంతర్ మంతర్ వద్ద భారీగా ప్రదర్శన నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, ఓరిస్సా నుంచి బిసిలు తరలివచ్చారు. వీరికి మద్దతుగా పార్లమెంట్ సభ్యులు ఆర్.కృష్ణయ్య, వెంకటరమణ, బీద మస్తానరావు, బడుగు లింగయ్య తదితరులు నిలిచారు. ఈ కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు లాకా వెంగళరావు, జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు జబ్బల శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నాగేశ్వర్‌రావుయాదవ్, మహిళా సంఘం అధ్యక్షురాలు ఎనగాల నూకాలమ్మ, తెలంగాణ చెందిన నేత శ్రీనివాస్ తదితరులు నాయకత్వం వహించారు.

ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించేంతవరకు బిసి ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేస్తామని హెచ్చరించారు. రిజర్వేషన్‌లు కల్పించేందుకు కేంద్రం చర్యలు తీసుకోకపోతే దేశంలో ఉన్న బిసిలు తిరుబాటు చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బిసిల కోసం పార్లమెంట్‌లో చిన ్న చిన్న బిల్లులను కేంద్రం పెడుతున్నదే తప్పా 50 రిజర్వేషన్‌లు కల్పించేందుకు బిల్లు పెట్టడం లేదని ఆరోపించారు.

## ఎస్సీ గురుకులాల పనివేళల్లో మార్పు

**హైదరాబాద్, అగస్టు 2, ప్రభాతవార్త:** తెలంగాణలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల పని వేళలను మారుస్తూ ఆ శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకూ ఉదయం 8 గంటల నుండి ప్రారంభం అవుతుండగా, దాన్ని 9 గంటలకు మార్చారు. ఈ మేరకు దీనికి సంబంధించి ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యాదర్శి రోనాల్డ్ రాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం 9 గంటలకు విద్యాలయాలు ప్రారంభం కాగానే ముందుగా 15 నిముషాల పాటు అసెంబ్లీ నిర్వహిస్తారు. తదుపరి 9.15 గంటలకు ప్రారంభం కానున్న తరగతులు సాయంత్రం 4.30 గంటల వరకూ కొనససాగనున్నాయి. అలాగే హాస్టల్ బాధ్యతలు, రాత్రి పర్యవేక్షణ కోసం రొటేషన్ పద్దతిలో కేటాయించబడిన ఉపాధ్యాయులు ఆయా రోజుల్లో అదనంగా పని చేయాల్సి ఉంటుంది.

## వరద బాధితులను ఆదుకోవాలి

### సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు లేఖ

**హైదరాబాద్, అగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల కురుసిన భారీ వర్షాల వల్ల మంథని నియోజకవర్గం పరిధిలోని పెద్దపల్లి జిల్లా, భూపాల్‌పల్లి జిల్లాల్లోని అన్ని మండలాలలో భారీ వర్షాలు, వరదలు, కాళేశ్వరం ప్రాజెక్టు, గోదావరి బ్యాక్ వాటర్ వల్ల మంథని మున్సిపాలిటీ అన్ని వార్డులు, మంథని, కాటారం, మహదేవపూర్, పలిమెల, మహాముత్తారం, మల్హార్‌రావు మండలాలలోని చాలా గ్రామాలలో నీరు చేరి మా సొంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు ఒక లేఖ రాసారు.

రాష్ట్ర ప్రభుత్వం మా నియోజకవర్గానికి గుర్తించి వెంటనే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. వరదలు వల్ల తినడానికి తిండిలేక అన్ని కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం చేయాలన్నారు. డబుల్‌బెడ్ రూంతో పాటు రూ.25000, పాక్షికంగా కోల్పోయిన వారికి రూ.50000, ఇంట్లోకి నీరు చేరిని ప్రతి కుటుంబానికి రూ.25000పాటు నిత్యావసరాలను ఇవ్వాలని కోరారు.

# దేవిశ్రీ మ్యూజికల్ మెలోడీ

మెగా మేనల్లుడు వైష్ణవ్‌తేజ్ పంజా తాజాగా 'రంగ రంగ వైభవంగా' చిత్రంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. న్యూ ఏజ్ యూత్‌ఫుల్ లవ్, రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తోంది.. ఈచిత్రంలో కేతిక శర్మ హీరో యిన్‌గా నటిస్తోంది.. అన్ని కార్యక్రమా లను పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయిన ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగు తున్నాయి.. టీజర్, తెలుసా..



తెలుసా.. , కొత్తగా లేదేంటి ..వంటి రెండు పాటలు మంచి స్పందనను రాబట్టుకున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి 'సిరి సిరి మువ్వల్లోనా' అనే పాటను విడుదల చేశారు..దేవిశ్రీ ప్రసాద్ ఈ మ్యూజికల్ మెలోడీకి సోల్‌ఫుల్ ట్యూన్‌న అందిం చారు.. శ్రీమణి సాహిత్యం అందించారు. జావేద్ ఆలీ , శ్రేయా ఘోషల్ ఆలపిం చారు..విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.. వర్షంలో హీరోహీరోయిన్ల రొమాన్స్ ఆకట్టుకుంది. గిరీశయ్య దర్శకత్వంలో తెరకెక్కుతున్నఈచిత్రాన్ని బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రం బ్యానర్‌పై బివిఎస్‌ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 2న ఈచిత్రం థియేటర్లలో విడుదల కాబోతోంది.

# కూతురు ఫొటో పోస్ట్

అందాల భామ ప్రణీత సుభాష్ 'అత్తారింటికి దారేది' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.. తమిళ, కన్నడ పరిశ్రమల్లో కూడ నటిగా తన ప్రతిభను నిరూపించుకుంది..కాగా గత ఏడాది బిజినెస్‌మెన్‌ను వివాహం చేసుకుని ఈఏడాది జూన్‌లో పండండి ఆడపిల్లకు జన్మనిచ్చింది.. ఇదిలా





ఉండగా ఈ భామ సోషల్‌మీడియాలో అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంటుంది..కాగా తనకు పాప పుట్టింది అనే విషయాన్ని వెల్లడించింది కానీ, ఆ పాపఫొటోను మాత్రం షేర్ చేయలేదు.. కాగా తొలిసారి తన సోషల్ మీడియాలో తన గారాల కూతురి ఫొటోను అభిమానులతో పంచుకుంది..పాప పేరు ఆర్నా అంటూ పేర్కొంది.. ఈ ఫొటోను పోస్ట్‌చేసిన కొద్ది క్షణాల్లోనే వైరల్‌గా మారింది.. ఆమె అభిమానులైతే మీ కంటే మీ పాప చాలా అందంగా ఉందంటూ కామెంట్ల వర్షం కురిపించారు.. కెరీర్ పరంగా చూస్తే పెళ్లి తర్వాత నటనకు గ్యాప్ ఇవ్వటం లేదని ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పిన సంగతి విదితమే..సినిమాల్లో నటించటానికి తన భర్త ఎలాంటి షరతులు పెట్టలేదని ఎప్పటిలాగే సినీకెరీర్ కొనసాగిస్తానంటూ పేర్కొన్నట్టే ఇపుడు రమణ అనే కన్నడ మూవీలో హీరోయిన్‌గా నటించటానికి రెడీ అయినట్టు తెలిసింది.

# భూతద్దం భాస్కర్ నారాయణ

ప్రేక్షకులకు నచ్చేలా అన్ని జాగ్రత్తలు తీసుకుని వారి అభి రుచిని భూతద్దంలోంచి చూస్తు న్నాడు మా భాస్కర్ నారా యణ.. పురుషోత్తం రాజ్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తూ స్నేహల్ జంగాల శశిధర్ కాశీ, కార్తీక్ ముడుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్ , విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఈచిత్రం రూపొందు తోంది.. ఈచిత్రానికి సంబం ధించిన ఫస్ట్ గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేశారు.. ఈచిత్రం లో శివ కందుకూరి హీరోగా, రాశీ సింగ్ హీరోయిన్‌గా నటిస్తు న్నారు. గ్రామీణ వాతావరణంలో జరిగే ఒక డిటెక్టివ్ కథే ఇది.. విలేజ్‌లో డిటెక్టివ్ ఏంటి అన్పి స్తోంది కదా.. అదే డైరెక్టర్ వినూ త్నంగా ప్రజెంట్ చేశారు.. ఆద్యంతం థ్రిల్ కల్గించే ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొం దుతోంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. మరిన్ని వివరాలు తెలియ జేస్తామని మేకర్స్ తెలిపారు.






న్యూ ఫొటో షూట్: జాన్వీకపూర్

దుల్కర్‌సల్మాన్, మృణాల్ ఠాకూర్ జంటగా వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై స్టార్ ప్రొడ్యూసర్ అశ్వినీదత్ నిర్మించిన ప్రతిష్టాత్మక చిత్రం సీతారామం.. రష్మిక మందన్న కీలకపాత్రలో నటిస్తోంది. హనురాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు.ఈనెల 5న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా దుల్కర్ సల్మాన్ మీడియాతో మాట్లాడారు.



## సీతారామం లాంటి గొప్ప కథ ఇప్పటి వరకు రాలేదు:

**సీతారామం ప్రమోషన్స్‌తో చాలా బిజీగా ఉన్నట్టున్నారు?**
అవును.. అసలు ప్రేక్షకు లనుంచి వస్తున్న ఈ స్పందనను ఊహించలేదు.. వారి ప్రేమకు కృతజ్ఞతలు
**మీ గత చిత్రాలకు సీతారామం ఉన్న మేజర్ ఎంట్రాక్షన్ ఏంటి?**
సీతారామం చాలా ఒరిజినల్ కత, రియల్లీ క్లాసిక్ మూవీ. చాలా అరుదైన కథ. ఇలాంటి సినిమా ఇప్పటి వరకు ఎక్కడా రాలేదు.. స్క్రీన్‌ప్లే నాకు చాలా నచ్చింది. ఊహాతీతంగా ఉంటుంది. ట్రైలర్‌లో చూసింది కేవలం గ్లింప్స్ మాత్రమే.. సీతారామం అద్భుతాన్ని వెండితెరపై చూడాల్సిందే.
**ప్రేమకథలు ఇకపై చేయనని చెప్పారు కదా?**
వాటికి కొంత విరామం ఇవ్వాలని భావిస్తున్నాను. రోజురోజుకీ నా వయసు కూడ పెరుగుతుంది కదా.. ఇంకా పరిణితి గల విభిన్నమైన పాత్రలు చేయాలని ఉంది. ఫ్రెష్, ఒరిజినల్‌గా ఉండే పాయింట్లను చేయటానికి ఎక్కువగా ఇష్టపడతాను..
**సీతారామం మ్యూజిక్ సూపర్‌హిట్ అయ్యింది కదా.. మీ ఫేవరేట్ సాంగ్?**
విశాల్ చంద్రశేఖర్ అద్భుతమైన ఆల్బమ్ ఇచ్చారు. కథ విన్నపుడు సినిమాలో సంగీతం బాగుంటుందని తెలుసు.. కానున్న కల్యాణం పాట కాశ్మీర్‌లో షూట్ చేస్తున్నపుడే మ్యూజికల్‌గా ఉంటుందని అర్థమైంది.. పాటలన్నీ విజువల్ వండర్‌గా ఉంటాయి. ఒక పాటకు మించి మరో పాట ఆకట్టుకున్నాయి.. నేపథ్య సంగీతం కూడ అద్భుతంగా ఉంటుంది.. కానున్న కల్యాణం పాట నా ఫేవరేట్ సాంగ్.,. తెలుగు అద్భుతమైన భాష... పాటల్లో ప్రతి వాక్యం భావం తెలుసుకున్నాను.
**సీతారామం లో మీ పాత్ర గురించి చెప్పండి?**
రామ్ అనే ఆర్మీ అధికారి పాత్రలో కన్పిస్తా.. రామ్ ఒక అనాథ, రామ్‌కి దేనిపైనా ద్వేషం ఉండదు.. వెరీ హ్యాపీ పాజిటివ్... అతనికి దేశ భక్తి ఎక్కువ..
**వైజయంతి మూవీస్‌తో రెండో సినిమా కథా అన్పిస్తోంది?**
అశ్వనీదత్ స్వప్న గార్ల వైజయంతీ మూవీస్ అంటే నాకు ఫ్యామిలీ లాంటింది.. ఒక మంచి మనిషిగా అశ్వనీదత్ గారంటే నాకు ఎంతో ఇష్టం.. ఆయన నా ఫేవరేట్ పర్సన్.. చాలా పాజిటివ్‌గా ఉంటారు.. ఆయన చూపించే ప్రేమ, వాత్సల్యం చాలా గొప్పగా ఉంటుంది.నా కోసం దిబెస్ట్‌ని ఎంపిక చేస్తారు.. దర్శకుడ హను ఈ కథను అద్భుతంగా ప్రజెంట్ చేశారు.
**రష్మిక పాత్ర గురించి?**
కొత్త రష్మికను చూస్తారు. ఇదివరకు ఎపుడూ ఇలాంటి పాత్ర చేయలేదు.. సీతారామంలో రష్మిక గ్రేట్ ఎనర్జీ
**పదేళ్లలో వివిధ భాషల్లో దాదాపు 35 చిత్రాలు చేశారు.. అలాగే వివిధ వ్యాపారాలు కూడచేస్తున్నారు.. ఎలా సాధ్యపడింది?**
నిజానికి నేను తక్కువే చేశాను.. మలయాళంలో నా సమకాలికులు ఏడాదికి 12 సినిమాలు చేస్తున్నారు. మా నాన్నగారే ఏడాది 30కిపైఆ సినిమాలు చేస్తున్న సందర్భాలు ఉన్నాయి.. వాళ్లతో పోల్చుకుంటే నేను తక్కువ చేసేనట్టే.
**పాన్‌ఇండియా మూవీ అనే మాట మీకు నచ్చదు కదా. మరి దానికి ప్రత్యామ్నాయంగా ఏమని పిలుస్తారు?**
పాన్ ఇండియా అనే ట్యాగ్ విని విని విసుగొచ్చింది.. ఆ పదం వాడకుండా ఒక ఆర్టికల్ కూడ ఉండటం లేదు. నిజానికి పాన్ ఇండియా కొత్త కాన్సెప్ట్ ఏమీ కాదు.. అమితాబ్‌బచ్చన్, రజనీకాంత్, షారూక్‌ఖాన్, ఇలా ఎంతోమంది సినిమాలు దేశ, విదేశాలు దాటి ఆడాయి.. ఇపుడు ప్రత్యేకంగా పాన్ ఇండియా ఫిల్మ్ అని ఎత్తిచెప్పటం అవసరం లేదని నాఫీలింగ్ ఫిల్మ్‌ని ఫిల్మ్ అంటే చాలు..
**సీతారామంలో భారీ తారాగణం ఉంది కదా?**
అవునండి, తెలుగు, తమిళ బెంగాలీ ఇలా వివిధ పరిశ్రమల ప్రముఖ నటీనటులు ఇందులో భాగమయ్యారు.. షూటింగ్ అద్భుతంగా జరిగింది.. అలాగే గౌతమ్‌వాసుదేవ్ మీనన్‌గారితో రెండోసారి నటించటం ఆనందంగా ఉంది..
**యాక్టర్ కాకపోయింటే ఏమయ్యేవారు?**
ఇది నాకు కూడ ఆందోళనకరమైన ఆలోచనే (నవ్వుతూ) బిజినెస్ స్కూల్‌లో చదువుకున్నాను. ఎంబిఏ చేశాను.బహుశా ఇన్వెస్టర్‌ని అయ్యేవాడినేమో..నాన్నగారు నాకు ఆదర్శం.. ఆయన గర్వపడేలా చేయటమే నా కర్తవ్యం. సినిమాలు కథలు గురించి ఇంట్లో మాట్లాడుతుంటా..నేను నా కథలన సింగిల్ లైన్‌లో చెబుతుంటాను.. నాన్నగారికి నేను పెద్ద ఫ్యాన్‌ను ఆయనే నా హీరో..
**దర్శకత్వం చేసే ఆలోచన ఉందా?**
చేయాలని ఉంది. కానీ ఇపుడంత సమయం లేదు.. నా దర్శకత్వంలో సినిమా వస్తే మాత్రం అది ప్రేక్షకుల ఊహకు భిన్నంగా ఉంటుంది..

# సంచలన పాత్రలు...

'బాలీవుడ్ క్వీన్' కంగనా రనౌత్..ఇపుడు బాలీవుడ్‌పై సమరశంఖం పూరించినట్టు తెలుస్తోంది. తనను తాను ప్రూవ్ చేసుకునే కథలను ఎంచుకుంటూ అందివచ్చిన అవకాశాన్ని ఏమాత్రం విడిచి పెట్టటం లేదు.. తనే ఒక లేడీ డిక్టేటర్‌గా ఇండస్ట్రీలో ఆవరిస్తోందని అన్పిస్తోంది..స్టార్‌హీరోలకు ధీటుగా సినిమాలు చేస్తూ ఎనలేని స్టార్‌డమ్‌ను దక్కించుకుంది..హీరోయిన్‌గా రొమాంటిక్ క్యారెక్టర్లు చేస్తూనే మరోవైపు లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తూ సత్తా చాటుకుంటోంది.. అంతేకాదు



సంచలనాత్మక బయోపిక్‌లతో బాలీవుడ్‌ను ఒకింత షేక్ చేస్తోంది.. ఇప్పటికే జయలలిత బయోపిక్ తలైవితోమెప్పించింది.. ఏజెంట్ అగ్ని పాత్రలో థాకడ్‌లో నటించి నటిగా చెలరేగిపో యింది.. ఏజెంట్ అగ్ని బాండ్ గాళ్ అని నిరూపించింది.. అంతేకాదు గతంలో ఝాన్సీ లక్ష్మీభాయ్ గెటప్‌లో బాక్సాఫీసు కలెక్షన్లను బద్దలుకొట్టింది.. ఇపుడు సిమ్రన్, రంగూన్ వంటి మూవీస్‌తో కంగన తనదైన శైలిలో ముద్ర వేసుకుంది.. తాజాగా ఆమె ఎమర్జెన్సీ చిత్రంలో నటిస్తోంది. ఇందులో ఆమె ఇందిరాగాంధీ పాత్రలో నటిస్తోంది..ఈచిత్రం ఇందిరాగాంధీ గురించి తెలియని మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించబోతున్నారు మేకర్స్.. ఇది సెట్స్‌లోనే ఉండగానే మరో సంచలన పాత్రకు కంగన రెడీ అయ్యింది.. కశ్మీరీ గాయకురాలు పాత్రలో ఆమె నటించబోతోంది.. ఉగ్రవాదుల చేతుల్లో ఛిద్రమై హతమైన పాత్రిది..ఇలాంటి పాత్ర చేయటానికి ధైర్యం, ఎన్నో సవాళ్లను ఎదుర్కొవాలి అయితే అవన్నీ నాలో ఉన్నాయంటూ కంగనా రెడీ అయ్యింది.. ఈచిత్రాన్ని మధుర భండార్కర్ తెరకెక్కిస్తున్నారు..ఫిరోజ్ నడియాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు..

# టైగర్ నాగేశ్వరరావు కోసం అనుపమ్‌ఖేర్...

రవితేజ తొలి పాన్‌ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావుపై లాంచింగ్ రోజు నుంచే భారీ హైప్ నెలకొంది. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం ఓపెనింగ్ ఈవెంట్ ఘనంగా జరిగింది.. ఆ తర్వాత సినిమా కోసం వేసి భారీసెట్ టాక్ ఆఫ్‌ది టాలీవుడ్‌గా నిలిచింది.. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. భారీతారాగణం



అత్యున్నత సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేస్తున్నారు. తాజాగా ఈచిత్రంలో కీలకపాత్ర కోసం జాతీయ అవార్డు గ్రహీత, లెజండరీ నటుడు అనుపమ్‌ఖేర్‌ను ఎంపిక చేశారు. టైగర్ నాగేశ్వరరావు నిర్మాత అభిషేక్ అగర్వాల్ నిర్మించిన బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ ది కాశ్మీర్ ఫైల్స్‌లో అనుపమ్ ఖేర్ కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇపుడు అతని చేరిక సినిమా కాస్టింగ్ డిపార్ట్‌మెంట్ స్థాయిని పెంచటమే కాకుండా హిందీ మార్కెట్‌కు కూడ సహాయపడుతుంది.. ఈచిత్రం టైగర్ నాగేశ్వరరావు పేరుమోసిన స్టువర్ట్‌పురం దొంగ.. బయోపిక్‌గా 70 నేపథ్యంలో రూపుదిద్దుకుంటోంది.. ఈసినిమా కోసం రవితేజ ప్రత్యేకంగా మేకోవర్ అయ్యారు. రవితేజ సరసన నూపూర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం రూపొందుతోంది..

# భారీ ప్రాజెక్టులపై బోలెడు ఆశలు

దుబాయ్ బ్యూటీ కేథరిన్‌థ్రెస్సా.. తెలుగు, మలయాళ, కన్నడ,,తమిళ మూవీస్‌లో నటిస్తూ అభిమానులకు చేరువైంది.. కన్నడ మూవీ 'శంకర్ ఐపిఎస్' మూవీతో కెరీర్‌ను స్టార్ చేసిన ఈ భామ అనతికాలంలో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది.ముఖ్యంగా అల్లు అర్జున్ మూవీ 'సరైనోడు'లో ఎమ్మెల్యే పాత్రతో ఎనలేని పాపులారిటీ సంపాదించుకుంది..ఆ తర్వాత శ్రీవిష్ణుతో భళా తందనానాలో నటించింది. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తతం మూడు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది.. నందమూరి కళ్యాణ్‌రామ్ 'బింబిసార'లో హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రంతో తన కెరీర్ మారుతుందనే నమ్మకంతో ఉందని తెలుస్తోంది.. నితిన్‌తో మాచర్ల నియోజకవర్గంలో నటిస్తోంది.. ఈచిత్రం ఈనెల 12న విడుదల కాబోతోంది.. ఇదిలా ఉండగా తాజాగా ఆమె మరో భారీ ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది.. మెగాస్టార్ చిరంజీవి హీరోగా బాబీ దర్శకత్వంలో 'వాల్తేరు వీరయ్య' చిత్రంలో రవితేజ పవర్‌ఫుల్‌గా సాగే అతిథి పాత్రలో నటిస్తున్నారు. ఇందులో రవితేజకు జోడీగా కన్పించబోతోందని తెలిసింది.. ఏదెలా ఉన్నా ఈ మూడు భారీ ప్రాజెక్టులపై అమ్మడు బోలెడు ఆశలు పెట్టుకుందని తెలిసింది..



# 70ల్లో.. 80 పతకాలు



కొంతమందిని చూస్తే వీళ్ల వయసుకి ఎదురీదుతున్నారేమో అనిపిస్తుంది. అలాంటి వారే 76 ఏళ్ల ఈ బామ్మ. కారణం.. 66 ఏళ్లకి క్రీడల్లో అడుగుపెట్టి 80 పతకాలు సాధించాచామె. విజయవాడకు చెందిన అమలాపురపు వెంకట సుబ్బలక్ష్మి నుంచి మనం నేర్చుకోవాల్సిన విషయాలు చాలానే ఉన్నాయి. ఆమేం చెబుతున్నారో తెలుసుకుందాం..

మాది పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం. అమ్మ కప్పగంతు మంగమ్మ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు. నాన్న సూర్యనారాయణ రైల్వేలో టిటిఇ. చిన్నప్పటి నుంచి ఖోఖో బాగా ఆడేదాన్ని. ఏయులో ఎమ్మెస్సీ (బోటనీ) చేశా. ఆ వెంటనే విజయవాడ మేరిస్ స్టెల్లా కళాశాలలో బోటనీ అధ్యాపకురాలిగా చేరాను. అక్కడే బోటనీ అధ్యాపకులు అమ్మన్న శాస్త్రితో వివాహమైంది. అదే ఏడాదిలో అప్పటి నల్గొండ జిల్లా సర్వేల్‌లోని ఎపిఆర్ఎస్ (గురుకుల పాఠశాల)లో నాకు పిజిటిగా ఉద్యోగం వచ్చింది. నేను సర్వేల్‌లో.. మా వారు విజయవాడలో ఉండే వాళ్లం. తర్వాత మచిలీపట్నం లోని ఎస్‌పిఎంహెచ్ కళాశాలలో 1976లో బోటనీ హెచ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా చేరాను. మాకు ఒక అబ్బాయి, అమ్మాయి ఇద్దరూ బిట్స్ పిలానీలో డిగ్రీ చేసి, అమెరికాలో ఎంఎస్ చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా అబ్బాయి యుఎస్ఎలో.. అమ్మాయి బెంగళూరులో స్థిరపడ్డారు. 2004లో పదవీవిరమణ పొందాను.

**పౌరుషంతో క్రీడల్లోకి...** వేసవి సెలవుల్లో మా మనవళ్లని విజయవాడ గాంధీనగర్‌లో ఈత నేర్పించడానికి తీసుకెళ్లా. అప్పటికి నా వయసు 66, మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వంటి సమస్యలున్నాయి. మోకాలు మార్పిడి జరిగింది. స్విమ్మింగ్ పూల్‌లో సాధన చేస్తున్న నా మనవళ్లను ప్రోత్సహిస్తుంటే.. వాళ్లలో ఒకడు 'బయట ఉండి ప్రోత్సహించడం కాదు. పూల్‌లోకి దిగండి. తెలుస్తుంది' అన్నాడో రోజు. ఆ మాటలకి పౌరుషం వచ్చింది. మరుసటి రోజు నుంచి స్విమ్ సూట్ వేసుకొని పూల్‌లో సాధనకు దిగాను. నెల రోజుల్లోనే నాలుగు స్టైల్స్ నేర్చుకున్నా. అదే సంవత్సరం (2016)లో రాష్ట్ర స్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో 70–74 కేటగిరీలో తలపడి 50మీ. 100మీ., 100మీ. ఫ్రీ స్టైల్ 50మీ. ఫ్రీ స్టైల్, 50మీ. 100మీ. బ్రెస్ట్ స్ట్రోక్‌ల్లో పసిడి పతకాలు కైవసం చేసుకున్నా. సికింద్రాబాద్‌లో జాతీయ స్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో అయిదు పసిడి పతకాలు గెలిచా. అప్పటి నుంచి ఏటా రాష్ట్ర జాతీయ స్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌ల్లో పతకాలు గెలుస్తూ వచ్చా. ఏటా జనవరిలో నిర్వహించే కృష్ణా రివర్ క్రాసింగ్ పోటీల్లో తలపడుతున్నా. ఈతకే ఎందుకు పరిమితం కావాలనిపించి పరుగు, జావెలిన్ త్రోల్లో కూడా శిక్షణ తీసుకున్నా. 2017 నుంచీ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో జావెలిన్‌త్రో, పరుగులో మూడు రజత పతకాలు సొంతం చేసుకున్నాను. కొవిడ్ తర్వాత 2021 నవంబరులో నాసిక్‌లో జరిగిన జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు పసిడి, అదే నెల వారణాసిలో జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రెండు పసిడి, రజత,కాంస్య పతకాలూ సొంతం చేసుకున్నా. ఈ వయసులో సాధన, డైట్ వంటివి కష్టమే అయినా పట్టుదలతో అడుగులు వేస్తున్నారు సుబ్బలక్ష్మి. ఇటీవల కాలంలో భర్తని కోల్పోయిన ఆమె కొన్ని రోజులుగా కుమార్తె దగ్గర ఉంటున్నారు. అక్కడున్నప్పుడు సాధన కోసం.. ఈత కొలనుకు వెళ్తుంటారు. విజయవాడలో ఉంటే కృష్ణానదిలో సాధన చేస్తారు. రోజూ జాగింగ్, వాకింగ్ తప్పనిసరి. శాకాహారి కావడంతో తనే ఆహారాన్ని వండుకుంటారు. 'స్విమ్‌సూట్‌లో అడుగుపెట్టడానికి నేనేమీ బిడియపడలేదు. మావారు, పిల్లలు ఇచ్చిన ప్రోత్సాహంతోనే క్రీడల్లో అడుగుపెట్టాను. విజయాలు ఇచ్చిన ఆత్మవిశ్వాసంతో 76 ఏళ్ల వయసులోనూ క్రీడల్లో కొనసాగుతున్నా' అంటున్నారు సుబ్బలక్ష్మి. ❑

# వర్షాలలో ఇల్లు శుభ్రంగా..




వర్షాకాలంలో ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇందుకు కొన్ని చిట్కాలు ఉన్నాయి. అవేమిటంటే..

- ఇంట్లోని కార్పెట్లపై దుమ్ము, ధూళి, బ్యాక్టీరియా ఎక్కువగా చేరుతుంటుంది. అందుకే వర్షాకాలంలో కార్పెట్లను వినియోగించవద్దు.
- లేత రంగుల కార్టన్లకు తొందరగా మురికిపడుతుంది. ఈ సీజన్‌లో ముదురు రంగుల కర్టెన్లు వాడితే మంచిది. వీటి వల్ల ఇల్లు కూడా అందంగా కనపడుతుంది.
- రెయిన్‌కోట్లు, గొడుగులను వర్షాకాలంలో ఇంట్లోకి తీసుకురావొద్దు. అలాగే తడిగా ఉన్న బట్టలను విడిగా పెట్టాలి.
- ఇంట్లో ఫర్నిచర్ పొడిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాకాలంలో గాలి ద్వారా ఫర్నిచర్‌లో తేమచేరి క్రిములు, బ్యాక్టీరియా వృద్ధి చెందే అవకాశం ఉంది. అందుకే ఎక్కువగా ఉపయోగించే ఫర్నిచర్‌ను పొడిబట్టతో రోజూ శుభ్రం చేయాలి.
- ఇంట్లో దుస్తులు ఆరబెట్టేందుకు ప్రత్యేక స్థలం కేటాయించాలి. ఉతికిన బట్టల నుండి వచ్చే తేమ వాసన తగ్గడానికి ఆ గదిలో నాఫ్తలీన్ బాల్స్ వేయాలి. ❑

# ఆలూ పెసర పప్పు

**కావలసిన పదార్థాలు :** పెసరపప్పు (ఉడికించిన) – ఒక కప్పు, బంగాళాదుంపలు (ఉడికించిన)– రెండు, టిమోటో (తరిగి)– మూడు, పచ్చిమిర్చి (తరిగి)– ఐదు, సన్నగా తరిగిన అల్లం – ఒకటీస్పూను, కరివేపాకు–రెండు రెమ్మలు, కొత్తిమీర తరుగు– ఒక టేబుల్‌స్పూను, నీళ్లు– ఒక కప్పు, ఆవాలు, జీలకర్ర–ఒక్కో టీస్పూను చొప్పున, మెంతులు, పసుపు, నూనె లేదా నెయ్యి–అర టీస్పూను చొప్పొన, ఉప్పు–తగినంత.



**తయారీ విధానం :** ఒక పాన్‌లో నూనె వేడయ్యాక ఆవాలు, జీలకర్ర, మెంతులు, పసుపు వేసి వేగించాలి. రెండు నిమిషాల తరువాత దానిలో టొమాటో, పచ్చి మిర్చి, అల్లం ముక్కలు, కరివేపాకు, కొత్తిమీర, ఉప్పువేసి నూనె పాన్ అంచుకు అంటే వరకు మగ్గనివ్వాలి. అవి వేగాక ఉడికించిన బంగాళాదుంప ముక్కలు, పెసరపప్పు వేసి పది నిమిషాలు ఉడికించాలి. ఒక వేళ పప్పులో నీళ్లు సరిపోకపోతే అప్పుడప్పుడు పోస్తుండాలి. అంతే ఆలూ పెసర పప్పు రెడీ.. దీన్ని పూరీల్లో తింటే చాలా టేస్టీగా ఉంటుంది. ❑

# మేకప్ లేకుండానే అందంగా..

ప్రతిసారీ బయటకు వెళ్లేటప్పుడు మేకప్ వేసుకోవడం కుదరకపోవచ్చు. లిప్‌స్టిక్ పెట్టుకోవడం, మచ్చలు కనబడకుండా కన్సీలర్ రాసుకోవడానికి సమయం లేకపోవచ్చు. ఫలితంగా అందంగా కనబడమని భావిస్తున్నారా? మరేం ఫర్వాలేదు. మేకప్ లేకుండా కూడా అందంగా కనబడటానికి కొన్ని చిట్కాలు ఇస్తున్నాం. తెలుసుకోండి.



**సన్‌స్క్రీన్ రాయండి..** మేకప్ డీటాక్స్‌లో ప్రాథమిక చర్మ సౌందర్య జాగ్రత్తలు మరవకండి. మీరు బయటకు వెళ్తారనగా 15 నమిషాల ముందు సన్‌స్క్రీన్ లోషన్‌ను రాసుకోండి.

**మాయిశ్చరైజర్ వాడండి..** మీ ముఖం చూడడానికి డల్‌గా ఉందని మీరు భావిస్తే సాధారణ సమయాల్లో లేత రంగు మాయిశ్చరైజనర్‌ను వాడొచ్చు. ప్రత్యేక సందర్భాల్లో మాత్రం హై కవరేజ్ ఫౌండేషన్స్‌ను వాడితే సరిపోతుంది.

**నిమ్మరసం తాగండి..** ఉదయమే గోరు వెచ్చని నీటిలో నిమ్మ రసం కలుపుకొని తాగండి. దీనివల్ల శరీరంలోని విషపదార్థాలు తొలగిపోతాయి. ఫలితంగా మీ చర్మానికి నిగారింపు వస్తుంది.

**ఎక్స్‌ఫోలియేషన్ చేస్తున్నారా ?** చర్మంపై మృత కణాలు, పొలుసులుగా ఉండటం వల్ల మీ ముఖం డల్‌గా కనబడుతుంది. దీనికి ఎక్స్ ఫోలియేషన్ మంచి పరిష్కారం. మీ చర్మం స్వభావాన్ని బట్టి వారానికి రెండు మూడు సార్లు స్క్రబ్‌తో ఎక్స్ ఫోలియేషన్ చేసుకోండి.

**టోనర్ వాడాల్సిందే..** మనం సాధారణంగా టోనర్ వంటివి నిర్లక్ష్యం చేస్తాం. ముఖం కడుక్కున్న తర్వా టోనర్‌ను వాడాలి. ఇలా చేస్తే ముఖంపై పిహెచ్ స్థాయులు బ్యాలన్స్ అయి చర్మం తాజాగా ఉంటుంది.

**8 గంట నిద్ర తప్పనిసరి....** చర్మం నిగారింపుకి నిద్ర ఎంతగానో తోడ్పడుతుంది. కనీసం ఎనిమిది గంటలు నిద్ర పోవాలి. ఆ సమయంలో మెలటోనిన్ అనే బ్యూటీ హార్మోన్ విడుదల అవుతుంది. వెల్లకిలా పడుకోవడం వల్ల చర్మంపై ముడతలను నివారించొచ్చు.



**నీళ్లు తాగుతున్నారా?** ఓ చర్మం ఆరోగ్యంతో పాటు కోమలంగా, మృదువుగా ఉండాలంటే శరీరంలో కావలసినంత తేమ ఉండాలి. కాబట్టి రోజూ తగినంత మొత్తంలో నీరు తాగండి. ఇలా చేయడం వల్ల చర్మం మృదువుగా ఉండటమే గాక వయసు పైబడిన ఛాయలు దరిచేరవు.

**దంతాలు శుభ్రంగా ఉండాల్సిందే..** ముఖ్యంపై చెరగని చిరునవ్వు మీ అందాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి మీ దంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం మరవద్దు.



**లిప్‌బామ్ వాడుతున్నారా? ..** పెదవులకు కూడా మాయిశ్చరైజింగ్, ఎక్స్ ఫోలియేషన్ అవసరమే. లిప్బామ్ వాడుతూ ఉండండి. ఆలివ్ ఆయిల్ వంటి సహజ నూనెలను కూడా పెదాలపై వాడొచ్చు. వారానికి ఒకసారైనా మీ పెదాలను చేతి వేళ్లతో మసాజ్ చేయండి. మసాజ్‌కు ముందు మీ పెదాలను తడి చేయడం మరవద్దు. ❑

# పిల్లలు ఎత్తు పెరగడం లేదా?



**పిల్లలు తగినంత ఎత్తు** పెరగకపోతే తల్లి దండ్రులు పడే ఆందోళన అంతా ఇంతా కాదు. పిల్లలు సాధారణంగా యుక్తవయస్సు వచ్చే వరకు ఎత్తు పెరుగుతారు. కాబట్టి బాల్యం నుంచే తగినంత ఎత్తు పెరిగేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు పాలు, పాల ఉత్పత్తులతో పాటు తాజా పండ్లు ఇవ్వాలి. పాలలో కాల్షియం ఉంటుంది. ఎసెన్షియల్ మినరల్స్ ఉంటాయి. ఇవి ఎముకల ఎదుగుదలకు బాగా ఉపకరిస్తాయి. పెరుగు, పనీర్, ఛీజ్ వంటివి కూడా రోజూ మెనూలో ఉండేలా చూడాలి. పిల్లలు కార్బోనేటెడ్ డ్రింక్స్, కేఫెన్ ఉన్న డ్రింక్స్ ఎక్కువగా తాగకుండా చూడాలి. వాటికి బుదులుగ ఆరోజూ నీళ్లు ఎక్కువగా తాగేలా చూడాలి. నీళ్లు ఎక్కువగా తాగడం వల్ల బాడీ మెటబాలిజం పెరుగుతుంది. టాక్సిన్స్ పోయి జీర్ణశక్తి పెరుగుతుంది. ఎముకల పెరుగుదల బాగుంటుంది. పిల్లలు రోజూ తగినంత సమయం నిద్రపోయేలా చూడాలి. శరీరానికి సరిపడా నిద్ర లభించినప్పుడు పెరుగుదల ఉంటుంది. కణజాలానికి తగినంత రెస్ట్ లభించినపుడు శరీరంలో పెరుగుదల చోటు చేసుకుంటుంది. పిల్లలు ఎక్కువ ఆటలు ఆడేలా చూడాలి. వ్యాయామం చేసేలా ప్రోత్సహించాలి. క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్, స్విమ్మింగ్ వంటి ఆటలు ఆడటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఆట ఏదైనా ఫిజికల్ యాక్టివిటీ ఉండేలా చూసుకుంటే గ్రోత్ బాగుంటుంది. యోగాసనాలు కూడా పిల్లలు ఎత్తు పెరగడానికి ఉపయోగపడతాయి. ❑

## చెలి చిట్కా

అవసరాన్ని బట్టి బాదం పలుకులు ఎక్కువసేపు నానబెట్టాల్సి వస్తే దానికి బదులుగా పదినిమిషాలు ఉడికిస్తే సరిపోతుంది. ❑



# చర్మానికి మంచి దోస్తీ

చర్మానికి సి- విటమిన్ అవసరం చాలా ఉంటుంది. చర్మ ఆరోగ్యమే కాకుండా సౌందర్యానికి ఇది చాలా అవసరం. ఇంతకీ సి-విటమిన్ ఎందులో ఎక్కువ దొరుకుతుంది? సి విటమిన్ ఉండే ఆహారపదార్థాలను సరైన మోతాదులో తీసుకుంటే సరి, నారింజ, నిమ్మ, బెర్రీస్, బ్రోకోలీ తింటే చర్మానికి మంచిది. సి-విటమిన్‌ను శరీరం ఉత్పత్తి చేయలేదు. ఖచితంగా ఆహారం నుంచే తీసుకోవాలి. సి విటమిన్ వల్ల ఇమ్యూనిటీ వస్తుంది. రక్తపోటు రాకుండా అదుపులో ఉంచుతుంది. గుండె వ్యాధుల సమస్య ఉండదు. సూర్యుని నుంచి వచ్చే అతి నీలిలోహిత కిరణాల వల్ల కణాలు పాడైపోకుండా ఉండటానికి విటమిన్–సి అవసరం ఉంటుంది. అలాగని సన్‌స్క్రీన్‌లా పనిచేయదు. చర్మం మీద ఉండే నల్లమచ్చలు, పొడల్లాంటి హైపర్‌పిగ్మెంటేషన్ సమస్య రాకుండా సి విటమిన్ పనిచేస్తుంది. అంతేకాకుండా చర్మం మెత్తగా, మెరుపువచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంది. సాధా రణంగా యాంటీ ఏజింగ్ క్రీమ్స్‌లో సి విటమిన్ ఓ పవర్‌ఫుల్ ఇంగ్రిడియంట్. ఊరికే క్రీములు ముఖానికి రుద్దుకోవటం వల్ల ఉపయోగం లేదు. ఖచ్చితంగా నాణ్యమైన డైట్ పాటించాలి. అప్పుడే మంచి ఫలితాలొస్తాయి. సి విటమిన్ వల్ల కొల్లాజిన్ ఉత్పత్తి అయి చర్మానికి తగిలిన గాయాలు త్వరగా మానిపోతాయి. ఇక స్కిన్‌టోన్‌కు తిరుగి ఉండదు. సిట్రస్ ఉండే పండ్లు నిమ్మ, నారింజ, బెర్రీలోనే సి విటమిన్ ఉంటుంది. వీటితోపాటు కొత్తిమీర, రెడ్ పెప్పర్, బ్రోకోలీ లాంటి వాటిలో సి విటమిన్ అధికశాతం ఉంటుంది. ❑



# తోటపని దివ్యౌషధం..

తోటపని మానసికా రోగ్యాన్ని పెంపొందిస్తుందని ఓ అధ్యయనం తేల్చింది. మొక్కల పెంపకమే అలవాటు లేని వారిని ఎంపిక చేసిమరీ చేపట్టారీ పరిశోధన. దీని వల్ల వీరంతా ఒత్తిడికి దూరమైనట్లు గుర్తించారు. ఫ్లోరిడా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ అధ్యయనంలో ఏం తేలిందంటే..



తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్నవారు. పలు రకాల సవాళ్లను ఎదుర్కొన్న వారిపై చేసిన ఈ అధ్యయనంలో తోటపనితో వారిలో ఆందోళన, ఒత్తిడి దూరమయ్యాయని గుర్తించారు. ఈ సారి తోటపనివైపు అసలు కన్నెత్తని 26–49 వయోవర్గం నుంచి కొందరిని ఎంపిక చేశారు. వీరంతా పొగాకు. మత్తుపదార్థాల వినియోగం, ఆందోళన, ఒత్తిడి వంటి వాటికి చికిత్సలు పొందుతున్నారు. మానసికపరమైన చికిత్సలు అందుకుంటున్న వీరిని రెండు గ్రూపులుగా విభజించారు. ఒక గ్రూపును తోటపని నేర్చుకోవడానికి, మిగతా వారిని ఆర్ట్‌లో శిక్షణకు కేటాయించారు. ఈ శిక్షణా తరగతుల్లో వీరందరినీ కొత్త ఆలోచనలను చెప్పడం, సృజనాత్మకతను ప్రదర్శించడం నుంచి ప్రణాళికాబద్ధంగా పని చేసేలా ప్రోత్సహించారు. వారానికి రెండుసార్లుగా, నాలుగు వారాల పాటు ఈ మహిళలందరూ తరగతులకు హాజరయ్యారు వీరి ప్రవర్తనను కూలంకషంగా పరిశీలించడమే కాకుండా వైద్య పరీక్షల ఆధారంగా కూడా వీరి మానసికస్థితిని అంచనా వేశారు.

**తగ్గింది..** తోటపనిలో ఉన్నవారు ఆయా మొక్క బట్టి పెంచే విధానం, విత్తనాలు నాటడం, రెండు రకాల మొక్కలను అంటుకట్టడం, తినదగ్గ మొక్కలను రుచి చూడటం వంటివాటిలో ఉత్సాహంగా కనిపించారు. ఆసక్తి ఉన్న మహిళలు పేపర్, ప్రింట్ మేకింగ్, చిత్రలేఖనం వంటి కళల్లో నైపుణ్యాలను నేర్చుకున్నారు. శిక్షణ ముగిసిన తర్వాత వీరందరిలో ఆందోళన, కుంగుబాటు, ఒత్తిడి, మానసిక స్థితిని పరిశీలించగా, ఇందులో కళలను సాధన చేసిన వారి కన్నా తోట పని చేసిన వారిలో ఒత్తిడి, ఆందోళన వంటివి బాగా తగ్గినట్టు గుర్తించారు. తోటపనిలో మానసికారోగ్యం పెంపొందుతుందని, దీన్నే 'థెరప్యూటిక్ హార్టికల్చర్'గా 19వ శతాబ్దం నుంచి పిలుస్తున్నారని అధ్యయనవేత్తలు చెబుతున్నారు. అంతేకాదు. ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్నవారంతా ఇకపై తాము తోట పెంపకాన్ని ప్రారంభించనున్నామని, దీన్నే తమ మనసుకు చికిత్సగా భావిస్తామని చెప్పడం విశేషం. ❑

## ఆధ్యాత్మికం

# సిరులిచ్చే తల్లి లక్ష్మీదేవి

శ్రావణ మాసంలో వచ్చే వరలక్ష్మీ వ్రతం ఎంతో వైశిష్ట్యంమైనది. ప్రాముఖ్యమైనది శ్రామణ మాసంలో వచ్చే తొలి శుక్రవారం ఈ పండుగ రావడం విశేషం. వరలక్ష్మి వ్రతం కుల, మతాలకు అతీతంగా జరిగే పండుగ స్త్రీలు సంతోషంతో, ఆనందంగా జరుపుకునే పండుగ ఆ రోజు తలంటు పోసుకొని శుచిగా ఉండాలి. పూజ భక్తి శ్రద్దలతో చేయాలి లక్ష్మీదేవి పటంకరు కాని, ప్రతిమకు కాని అలంకరణ చేయాలి రక రకాల పూలతో అలంకరించాలి మంచి సువాసన వెదజల్లే అగరుబత్తులు వెలిగించడం వల్ల ఆ ఇంటికి రకాల పూలతో అలంకరించాలి మంచి సువాసన వెదజల్లే ఆగరుబత్తులు వెలిగించడం వల్ల ఆ ఇంటికి శుభం జరుగుతుంది. సువాసనల మాదిరే ఆ గృహం కొత్త శోభను సంతరించుకుంటుంది. నైవేద్యం ఏదయినా పెట్టవచ్చు. కొంతమంది బ్రాహ్మణులతో పూజ చేయించుకుంటే కొంత మంది స్త్రీలు స్వయంగా చేసుకుంటారు. ఎవరు ఏలా చేసినా విశేష ఫలితం ఉంటుంది. సాయంత్రం స్త్రీలను పేరంటానికి పిలిచి వాయునాలు సమర్పించుకుంటారు. కొందరు స్త్రీలు తెలిసిన వారి గృహాలకే వెళ్లి వస్తుంటారు. ఇలా చేయడంలో బాంధవ్యాలు మెరుగుపడతాయి. మనం ఉంటున్న వీధిలో ఏ కులం, మతం వారున్న వారి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి ఫలం, పత్రం ఇవ్వాలి. శ్రీమంతులైతే చీర, జాకెట్టు ఇచ్చే సంప్రదాయం కూడ ఉంది. వెళ్లిన ప్రతి గృహానికి బొట్టు పెడితే ఆ గృహంలో ఉన్న వారికి సర్వ విధాలా మేలు జరుగుతుంది. వ్యాధులు నయమవుతాయి. ఇక్కడ మతాలు పరిగణనలోకి తీసుకోకుండా స్త్రీలను అందరూ గౌరవించాలి. ఒక స్త్రీ ఒక గృహంలో అడుగు పెట్టింది అంటే ఆ గృహ మొత్తానికి శుభం కలుగుతుంది. గృహంలో అడుగు పెట్టిన స్త్రీల ఆత్మలోనే ఆ గృహస్తుల కోసం, వారి ఆరోగ్యం కోసం, వారి ఆర్థిక అవసరం కోసం మనసులోనే లక్ష్మీదేవిని ప్రార్థిస్తుంది. ఇది ప్రతి స్త్రీల చేయవలసిన విధి. వరలక్ష్మి వ్రతం చేసిన స్త్రీ ఏ గృహానికి వెళ్లినా సాదరంగా ఆహ్వానించాలి. అలా చేస్తే ఆయా గృహాలకు మేలు. వరలక్ష్మి అంటేనే కోరిన వారాలిచ్చి, సిరులిచ్చే తల్లి. అందుకే ప్రతి శుక్రవారం లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించాలి. సేవించాలి. సిరులిచ్చే లక్ష్మి ప్రతి గృహంలో సిరులు వెదజల్లును గాక ప్రతి గృహం ఆనందంతో విలసిల్లునుగాక.

- కనుమ ఎల్లారెడ్డి.

## 27నుంచి దుబాయ్‌లో ఆసియా కప్‌టోర్నీ

**దుబాయ్:** నాలుగేళ్లుగా ఎప్పుడువస్తుందా అని ఎదురుచూస్తున్న ఆసియాకప్ 2022 షెడ్యూల్ విడుదలయింది. టి20 ఫార్మాట్‌లో జరగనున్న ఈటోర్నీ మ్యాచ్ వివరాలను ఆసియా క్రికెట్‌కౌన్సిల్ మంగళవారం ప్రకటించింది. ఈనెల27 నుంచి సెప్టెంబరు 11వరకూ ఈ టోర్నీ జరుగుతుంది. దుబాయ్‌వేదికగానే జరుగుతుంది. మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం రాత్రి7.30 గంటలకు ప్రారంభం అవుతాయి. భారత్ తమ తొలి మ్యాచ్‌ను చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఈనెల28 ఆదివారం ఆడుతుంది. రెండోమ్యాచ్‌ను క్వాలిఫయర్ జట్టుతో 31న ఆడుతుంది. సెప్టెంబరు3న సూపర్4 మ్యాచ్‌లు ప్రారంభం అవుతాయి. ఫైనల్ సెప్టెంబరు 11న దుబాయ్ వేదికగా జరుగుతుంది. మొత్తం ఆరుజట్లు పాల్గొనే ఈ టోర్నీలోభారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌జట్లు అర్హతసాధించాయి. ఆరోబెర్త్‌కోసం హాంకాంగ్, సింగపూర్, కువైట్, యుఎఇలు క్వాలిఫికేషన్‌రౌండ్‌లో పోటీపడతాయి. ఈ షెడ్యూలును ముందు శ్రీలంకలో నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అక్కడిపరిస్థితుల దృష్ట్యా యుఎఇకి మార్చేసారు. టి20 ప్రపంచకప్‌కు ముందు మినీ వరల్డ్‌కప్‌గా సాగనున్న ఈ టోర్నీపై భారీ అంచనా లున్నాయి. 2016తోపాటు 2018లో కూడా భారత జట్టే ఆసియా కప్ విజేతగా నిలిచింది.

## కామన్వెల్త్‌లో ఆసీస్ స్విమ్మర్‌కు 12 పసిడిపతకాలు



**బర్మింగ్‌హామ్:** టోక్యో ఒలింపిక్స్‌లో ఏడుపతకాలు సాధించిన ఆసీస్ స్విమర్ ఎమ్మా మెక్‌కీన్ 2022 కామన్వెల్త్‌గేమ్స్‌లో సత్తా చూపిస్తోంది. గేమ్స్ ఎనిమిది ఈవెంట్లలో ఆమె పతకాలుజోరు కొనసాగిస్తోంది. కామన్‌వెల్త్‌గేమ్స్ 2024లో పారిస్‌లో జరగబోయే ఒలింపిక్స్‌కు ఉపయోగపడతాయని చెపుతోంది. ఆల్‌టైమ్‌లో అత్యంత విజయంతవమైన కామన్వెల్త్ అథ్లెట్‌గా మెక్‌కీన్ నిలిచింది. మహిళల 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో ఆసీస్ స్వీప్‌కు నాయకత్వం వహించి రికార్డుస్థాయిలో 12వ బంగారుపతకం సాధించింది. అంతకుముందు ఆసీస్‌కు చెందిన ఇయాన్‌థోర్ప్,సూసీ ఓనీల్, లీసెల్‌జోన్స్, పదిగోల్డ్‌మెడల్స్‌కంటే మరో రెండు బంగారుపతకాలుసాధించి మెక్‌కీన్ రికార్డుసాధించింది. తొలుత మిక్స్‌డ్4 వందమీటర్ల ఫ్రీస్టైల్‌లో గోల్డ్‌సాధించి తర్వాత ఫ్రీస్టైల్ రిలేలోను గోల్డ్‌మెడల్స్‌సాధించింది. తర్వాత 50 మీటర్ల గోల్డ్ రాబట్టింది. తాజాగా 50 మీటర్ల బట్టర్‌ఫ్లైలోకూడా విజయం సాధించింది., కామన్‌వెల్త్‌క్రీడల కెరీర్‌లో తన 17వ పతకం ఆమె ముద్దాడింది. కామన్వెల్త్‌లో అత్యధిక పతకాలు సాధించిన నాలుగో అథ్లెట్‌గా కొనసాగింది. ఆసీస్ షూటర్ ఫిలిప్ ఆడమ్స్, ఇంగ్లీష్ షూటర్‌మిక్‌గాల్ట్, దక్షిణాఫ్రికా స్విమ్మర్ చాడ్‌లే క్లోస్ 18 పతకాలతో అత్యధిక పతకాల లిస్టులో తొలిస్థానంలో ఉన్నారు.



### భారత్ ఖాతాలో నాలుగో పసిడి

## లాన్‌బౌల్స్‌లో భారత్‌కు స్వర్ణం

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌కు నాలుగో పసిడిపతకం దక్కింది. మహిళల లాన్‌బౌల్స్ ఈవెంట్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా జట్టుతో తలపడిన భారత మహిళల టీమ్ 17:10 తేడాతో విజయం సాధించింది. కామన్వెల్త్‌గేమ్స్ చరిత్రలో భారత్‌కి లాన్‌బౌల్స్‌లో పసిడిపతకం రావడం ఇదే తొలిసారి.మహిళల ఫోర్ టీమ్‌లోని పింకీ, రూపారాణి, నయన్ మోని, లవ్లీచోబీ ఈరోజు ఫైనల్‌లో మంచిఆటతీరుచూపించారు. ఎండ్7 టైమ్‌కే భారత్ 8:2 తో ఆధిక్యంలోకి వచ్చింది. తర్వాత అనూహ్యంగా తడబడింది.

దాంతో ఎండ్ 12కి వచ్చేసరికి 10:10తో స్కోర్లను రెండుజట్లు సమం చేసాయి. ఆజట్టుపుంజుకున్న తీరుతో కాసేపుభారత శిబిరంలోనూ కంగారు కనిపించింది. అయితే చివరిలో భారత్‌టీమ్ పుంజుకుంది. దక్షిణాఫ్రికా తేరుకునేలోపే 17:10తో పసిడిని చేతపట్టేసింది. ఏమాత్రం అంచనాలు లేకుండా పెద్దగా ఎవ్వరికీ పరిచయంలేని ఈ ఈవెంట్‌లో అంచనాలకుమించి భారత్ లాన్‌బౌల్స్‌టీమ్ మూడుసార్లు ఛాంపియన్ అయిన దక్షిణాఫ్రికాను మట్టికరిపించింది. చివరి మూడు రౌండ్లలో భారత జట్టు ఊహించని విధంగా కమ్‌బ్యాక్ అయింది. 13 ఎండ్స్‌ముగిసే సమయానికి 15:10తో చివరి ఎండ్‌ని 17:10 తేడాతోముగించి లాన్‌బౌల్స్‌లో చరిత్ర సృష్టించింది. ఈవిజయంతో భారత్ కాతాలో పది పతకాలు చేరాయి.

వీటిలో నాలుగు స్వర్ణాలు మూడు రజతాలు, మూడు కాంస్యపతకాలున్నాయి. ఇతర ఈవెంట్లలో భారత్‌కు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. స్విమ్మింగ్‌లో భారత స్విమ్మర్లు అద్వైత్‌పాగే, కుసాగ్రరావత్‌లకు 1500 మీటర్ల ఈవెంట్‌లో ఫైనల్‌కి అర్హతసాధించారు. అద్వైత్‌ఏడోస్థానంలో నిలిస్తే కుషాగ్ర 8వ స్థానంలోనిలిచాడు. మహిళల షార్ట్‌పుట్‌లో మన్‌ప్రీత్‌కౌర్ 16.78 మీటర్లు దూరం విసిరి ఏడోస్థానంలో నిలిచి ఫైనల్‌కు వెళ్లింది. పురుషుల లాంగ్‌జంప్‌లో పోటీపడిన మహ్మద్ యాహియా, మురళీ శ్రీశంకర్ 7.68 మీటర్లు జంప్‌చేసి ఫైనల్‌కి అర్హతసాధించారు. టేబుల్‌టెన్నిస్‌లో డిఫెండింగ్ చాంపియన్ హోదాలో కామన్‌వెల్త్‌గేమ్స్‌లో అడుగుపెట్టిన భారత పురుషులజట్టు నైజీరియాపై 3:0 తేడాతో విజయం అందుకుని ఫైనల్‌కు చేరింది.



## భారత్ మహిళా సైక్లిస్ట్‌కు తీవ్రగాయాలు

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌లో భారత మహిళా సైక్లిస్ట్‌కు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. పోటీల్లో పాల్గొన్న భారత వమిళా సైక్లిస్టు మీనాక్షి తీవ్రంగా గాయపడింది. విషయాల్లోకి వెళితేగేమ్స్‌లోభాగంగా సోమవారం సైక్లింగ్‌లో పది కిలోమీటర్లు స్క్రాచ్ రేసు జరిగింది. ఈ పోటీల్లో భారత్‌నుంచి మహిళా సైక్లిస్ట్ మీనాక్షి పాల్గొంది. పోటీప్రారంభం అయిన కాసేపటికే ఈ మీనాక్షి సైకిల్‌పైనుంచి జారిపడి ట్రాక్ అంచుకుచేరుకుంది. అదేసమయంలో న్యూజిలాండ్‌కు చెందిన బ్రయోనీ బోథా సైకిల్ వేగంగా మీనాక్షిపైకి దూసుకువెళ్లింది. దీనితో బోథాకూడా సైకిల్‌పైనుంచి కిందపడిపోయింది ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని రైడర్‌లిద్దరినీ పోటీనుంచి తప్పించారు. మీనాక్షిని అక్కడినుంచి చస్ట్రెచర్‌పై తీసుకెళ్లారు. ఈవెంట్‌లో ఇంగ్లండ్‌కు చెందిన లారా కెన్నీ స్వర్ణపతకం గెలుచుకుంది. మీనాక్షి ప్రమాదానికి గురైన దృశ్యాలు ఇపుడు సోషల్ మీడియాలో హాల్‌చల్‌చేసాయి.

## 3వ వన్డేకూడా ఆలస్యమే!

### రెండో వన్డేలో భారత్ ఐదు వికెట్ల తేడాతో ఓటమి




**న్యూఢిల్లీ:** క్రికెట్ వెస్టిండీస్ బోర్డు వ్యవహారం భారత్ ఫాన్స్‌కు తీవ్ర ఆగ్రహం రప్పిస్తోంది. అంతర్జాతీయ సిరీస్ నిర్వహించడంలో వెస్టిండీస్‌క్రికెట్‌బోర్డు అలసత్వంచూపిస్తోందని అసహనం వ్యక్తంచేస్తున్నారు. వర్షం, వాతావరణ సక్రమంగా లేకపోవడం వెలుతురులేకపోవడంతో మ్యాచ్‌లు ఆలశ్యం అవుతున్నాయి. కానీ క్రికెట్‌చరిత్రలోనే మొదటిసారిగా లగేజీ రాలేదన్న కారణంతో మ్యాచ్‌మూడు గంటలు ఆలశ్యంచేసారు. రెండో టి20 ఇలాగే జాప్యం జరిగింది.నిర్ణీత సమయం ఎనిమిది గంటలకు జరగాల్సిన మ్యాచ్ 11 గంటలకు ప్రారంభం అయింది. ఈ రెండో టి20 మ్యాచ్ ఆలశ్యం మూడో టి20పై చూపించింది.

మూడో టి20కి ముందు ఆటగాళ్లకు తగినంత విశ్రాంతిదొరికే అవకాశం లేదు. ఈనేపథ్యంలో ఇరుజట్ల అంగీకారంతో మబూడో టి20 మ్యాచ్‌ను గంటన్నర ఆలశ్యంగా ప్రారంభిస్తున్నారు. ఈ మ్యాచ్ రాత్రి 9.30 గంటలకు ప్రారంభం అవుతుందని విండీస్‌క్రికెట్‌బోర్డు వెల్లడించింది. బిసిసిఐకూడా ఈ అంశాన్ని ధృవీకరించింది. ఇక ఆలశ్యంగా ప్రారంభించిన రెండో టి20లో భారత్‌పై విండీస్ ఐదు వికెట్ల తేడాతో విజయంసాధించింది. దీనితో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ప్రస్తుతం 1:1తో సమంగా ఉంది. పేలవమైన బ్యాటింగ్ భారత్ విజయావకాశాలను దెబ్బతీసింది.

## భారత్‌లో పెట్టుబడులకు విదేశీ కంపెనీల ఆసక్తి

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** చైనా స్థిరాస్తి సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. మరోవైపు అగ్రరాజ్యం అమెరికా ద్రవ్యోల్బణంతో సతమతమవుతోంది. ఐరోపా దేశాలు ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. వీటన్నింటితో పోలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరంగా ముందుకు సాగుతోంది. అధిక ధరలు ఇక్కడా ఇబ్బందిపెడుతున్నప్పటికీ, ఇతర దేశాలతో పోలిస్తే కొంత అదుపులోనే ఉన్నాయని చెప్పాలి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 8 శాతం వృద్ధి రేటుతో ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలువనున్నట్లు ఇప్పటికే పలు కీలక సంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు భారత్‌లో తమ పెట్టుబడులను మరింత విస్తరించేందుకు సిద్ధమయ్యాయి. గూగుల్ ప్రముఖ టెలికం సంస్థ భారతీ ఎయిర్‌టెల్‌లో టెక్ దిగ్గజం గూగుల్ ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. దాదాపు 130 కోట్ల జనాభా ఉన్న భారత్‌లో తమ పెట్టుబడులను మరింత విస్తరించేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడుల సంస్థ బ్లాక్‌స్టోన్ భారత అంకుర సంస్థల్లో పెట్టిన పెట్టుబడులపై భారీ ఎత్తున లాభాలు ఆర్జించింది. దీంతో ఈ కంపెనీ మన దేశంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని యోచిస్తోంది. భారత దేశంలో గతంలో పెట్టిన 25 బిలియన్ డాలర్ల పెట్టుబడి విలువ ప్రస్తుతం 50 బిలియన్ డాలర్లకు చేరింది. గత దశాబ్ద కాలంలో ఈ కంపెనీ దేశంలోకి 22 బిలియన్ డాలర్ల పెట్టుబడులను మళ్లించింది. భారత విమానయాన రంగం ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వృద్ధిని నమోదు చేస్తోంది. దీంతో దీన్ని అవకాశంగా మార్చుకునేందుకు అంతర్జాతీయ దిగ్గజ విమాన తయారీ కంపెనీలైన ఎయిర్‌బస్, బోయింగ్ పోటీ పడుతున్నాయి. మైక్రోసాఫ్ట్ కూడా భారత్‌లో పెట్టుబడులకు ఆసక్తి కనబరుస్తోంది. హైదరాబాద్‌లో అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు కంపెనీ 15 వేల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేయడానికి సిద్ధమైంది. ఐటి రంగంలో అమెరికా వెబ్ సర్వీసెస్ తర్వాత భారత్‌లోకి వచ్చిన అతిపెద్ద ఎఫ్‌డిఐ ఇదే కావడం విశేషం. వరుసగా మూడేళ్ల నుంచి గణనీయ వృద్ధిని నమోదు చేస్తున్న క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఒరాకిల్ భారత్‌లో మరింత విస్తరించేందుకు పావులు కదుపుతోంది.



## 5జి విస్తరణకు మరింత జాప్యం



**ముంబై, ఆగస్టు 2:** దేశవ్యాప్తంగా 5జి సేవలు అక్టోబర్ నుంచి మొదలు కానున్నాయి. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, పుణె, జామ్ నగర్, హైదరాబాద్ తదితర పట్టణాల్లో తొలుత 5జి సేవలు ప్రారంభమవుతాయి. కానీ 4జి మాదిరిగా దేశవ్యాప్తంగా 5జి కవరేజీ రావాలంటే మరో రెండేళ్లు ఓపిక పట్టాల్సిందే. టెలికం కంపెనీలు 5జి కోసం తాజాగా స్పెక్ట్రమ్ వేలంలో పాల్గొన్నాయి. వీటికి ఈ నెలలోనే స్పెక్ట్రమ్ కేటాయిస్తారు. దీంతో కంపెనీలు తగిన ఏర్పాట్లు, సన్నాహాలు చేసుకోవాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా ప్రస్తుత టవర్లలో 5జి పరికరాలు అమర్చుకోవాలి. కనుక ఇదంతా జరిగేందుకు ఎంత లేదన్నా రెండేళ్లు పడుతుంది. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఇప్పటికే ముంబై, ఢిల్లీ, జామ్ నగర్, చెన్నై, బెంగళూరు నగరాల్లో 5జి సేవలను పరీక్షించి చూసింది. కనుక ముందుగా ఈ నగరాల్లో సేవలు మొదలు పెట్టనుంది. భారతీఎయిర్‌టెల్ తొలిదశలో అన్ని ముఖ్య నగరాల్లో 5జి సేవలు ప్రారంభించనుంది. తాజా వేలంలో వొడాఫోన్ ఐడియా నుంచి 5జి స్పెక్ట్రమ్ కొనుగోళ్లు తక్కువగానే ఉన్నాయి. 4జి మాదిరే 5జి సేవలను దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకొస్తామని జియో ప్రకటించింది. 5జి స్పెక్ట్రమ్ కోసం జియో 88 వేల కోట్ల రూపాయలు, ఎయిర్ టెల్ 43 వేల కోట్ల రూపాయలు, వొడాఫోన్ 18,800 కోట్ల రూపాయలు చెల్లించనున్నాయి.

## కస్టమర్లకు టెల్కోలు రీఛార్జ్ షాక్ !

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశీయంగా అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సేవల కోసం జరిగిన 5జి స్పెక్ట్రమ్ వేలం ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో టెలికం కంపెనీలు మరోసారి ప్రస్తుత టారిఫ్ ధరలను పెంచవచ్చని పరిశ్రమ విశ్లేషకులు భావిస్తున్నారు. స్పెక్ట్రమ్ కోసం గణనీయమైన పెట్టుబడులు పెట్టిన కంపెనీలు, 5జి సేవల విషయంలో ధరల వ్యత్యాసాన్ని కొనసాగించవచ్చు. సాధారణంగా 5జి సేవల వినియోగం 4జి టారిఫ్‌ల ప్రీమియంపై ఆధారపడి ఉంటాయి. 2019 డిసెంబర్, 2021 నవంబర్‌లలో రెండు సార్లు భారీగా టారిఫ్ పెంపు నిర్ణయం తీసుకున్న కంపెనీలు 5జి సేవల ధరలను నిర్ణయించే ముందు మరోసారి పెంపు నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో 4జి సేవలపై మరో రౌండ్ ఛార్జీల పెంపు ఉంటుందనే అంచనాలున్నాయని క్రిసిల్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ మనీష్ గుప్తా అన్నారు. స్పెక్ట్రమ్ ప్రక్రియ అనంతరం టెలికం కంపెనీలు తమ మొత్తం సబ్‌స్క్రైబర్ బేస్‌పై 4 శాతం పెంపు లేదా, రోజుకు 1.5 జిబి 4జి ప్లాన్‌ల పై 30 శాతం ప్రీమియం అవసరమని భావిస్తున్నట్లు నోమురా అంచనా వేసింది. నిజానికి దేశీయ టెలికం కంపెనీలు 4జి ప్లాన్‌లపై ఎక్కువ ప్రీమియం వసూలు చేయలేదు. దీంతో అధిక వేగవంతమైన ఇంటర్నెట్ ఆఫర్ చేస్తుండడం, దీనికి తోడు 5జి కోసం ప్రీమియం వినియోగదారుల నుంచి డిమాండ్ ఉంటుంది కాబట్టి 5జి సేవలపై ఎక్కువ ప్రీమియం వసూలు చేసే అవకాశం ఉంది. 5జి ధరలను బట్టే కంపెనీల సగటు వినియోగదారు ఆదాయం మెరుగుపడుతుంది. ఈ కారణంగానే ప్రస్తుతం మరో పెంపు నిర్ణయానికి కంపెనీలు సిద్ధమవొచ్చని నోమురా తన నివేదికలో వెల్లడించింది.



## ప్యాసింజర్ వాహనాల సేల్స్ రయ్..రయ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** గడచిన యేడాదిన్నర కాలంలో భారత వాహన పరిశ్రమకు అతిపెద్ద సవాలుగా ఉన్న విడి పరికరాల సరఫరా మెరుగుపడడంతో ఈ యేడాది జులైలో ప్యాసింజర్ వాహనాలు రికార్డు స్థాయిలో అమ్ముడయ్యాయి. జులైలో 3,42,300 ప్యాసింజర్ వాహనాల హోల్‌సేల్ అమ్మకాలు నమోదయ్యాయి. ఇది గత యేడాది కంటే 16 శాతం పెరిగింది. ఇందులో అత్యధికంగా అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి 1,42,850 యూనిట్లను విక్రయించింది. ఇది గత యేడాది కంటే 7 శాతం అధికం. కొన్ని విడిభాగాల కొరత వల్ల ఉత్పత్తిని ఒత్తిడి కనబడిందని, దానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని కంపెనీ తెలిపింది.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
| --- | --- | --- |
| ఫామ్‌గేట్ | (Farmgate) | 80 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 102 |
| విత్ స్కిన్ | (with skin) | 148 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 168 |

## వాణిజ్యం

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం నుంచి నష్టాల్లో చలించిన సూచీలు చివరి గంటన్నర ముందు లాభాల్లోకి మళ్లినా, మళ్లీ కొనుగోళ్లతో వాటిని నిలబెట్టుకున్నారు. దీంతో చివరకు సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఇటీవల భారీ లాభాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు మంగళవారం లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఇదే తీరు కనిపించింది. వీటితో పాటు తైవాన్‌పై అమెరికా, చైనా మాటల యుద్ధం కొత్త భౌగోళిక రాజకీయ వివాదానికి తెరతీసే అవకాశం ఉందన్న విశ్లేషకులు వెలువడుతున్నాయి. సెన్సెక్స్ ఉదయం 58,049.02 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 20.86 పాయింట్లు లాభపడి 58,136.36పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 17,310.15 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 5.40 పాయింట్లు పుంజుకొని 17,345.45పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎస్ బ్యాంకు షేర్లు వరుసగా రెండోరోజూ కొనసాగింది. అంతర్జాతీయ ప్రముఖసంస్థల నుంచిఈకంపెనీ పెద్దఎత్తున నిధులు సేకరించనుండడమే దీనికి కారణంగా చెప్పవచ్చు.



## తగ్గనున్న విమాన ఛార్జీలు

**ముంబై, ఆగస్టు 2:** విమానంలో ప్రయాణించే ప్రయాణికులకు ప్రభుత్వం నుంచి త్వరలో గుడ్‌న్యూస్ అందనుంది. దేశంలో విమాన ఇంధనం ధరను 12 శాతం తగ్గించినట్లు సమాచారం. ఫలితంగా రానున్న రోజుల్లో తక్కువ ధరకే విమాన సర్వీసులకు అవకాశం ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. విమానయాన సంస్థలు ఎప్పుడైనా ఛార్జీల తగ్గింపును ప్రకటించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధర పతనం కావడంతో ఈ ధర తగ్గింది. దేశీయ విమానయాన సంస్థలకు ప్రభుత్వం 11 శాతం ప్రాథమిక ఎక్సైజ్ సుంకం నుంచి ఉపశమనం కల్పించింది. ఢిల్లీలో ఎటిఎఫ్ ధర కిలోకు 16,232.36 రూపాయలు లేదా 11.75 శాతం తగ్గి 121,915.57 రూపాయలకు చేరుకుంది. ఎటిఎఫ్ రేట్ల తగ్గింపు

అంతకుముందు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడంతో ఎటిఎఫ్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఆ తర్వాత చమురు మార్కెటింగ్ కంపెనీల నుంచి విమాన ఇంధనం అంటే ఎటిఎఫ్ కొనుగోలు చేయడానికి అంతర్జాతీయ విమానాలను నడుపుతున్న తర్వాత విమాన ఛార్జీలు తగ్గుతాయన్న అంచనాలు పెరిగాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.